'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 12
సంచిక: 76

శుక్రవారం 7-6-2019

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

KHAZANA JEWELLERY

ఖజానా జ్యూవలరీ

KHAZANA JEWELLERY

ALWAYS MAKING YOU SHINE

Every piece of gold jewellery is BIS Hallmarked. INTERNATIONAL GEMOLOGICAL INSTITUTE Diamonds are IGI Certified.

రంగంపేట, (హోటల్ సిటీ గ్రాండ్ దగ్గర), వరంగల్ ✆ 2444900 | వైరా రోడ్ (RTC బస్ స్టాండ్ దగ్గర), ఖమ్మం ✆ 228900 | CVRN రోడ్ (వెటర్నరీ హాస్పిటల్ ఎదురుగా) కరీంనగర్ ✆ 2248900. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును. కార్ పార్కింగ్ కలదు.)

SPECIAL COMBOS

COMPACT 60 SS CHIMNEY
+ TRIDENT 3 BR COOKTOP

TOTAL MRP ~~₹13085~~

OFFER PRICE
₹9990/-*

LUCIDO 60 CHIMNEY
+ NOVA 2 BR COOKTOP

TOTAL MRP ~~₹19280~~

OFFER PRICE
₹10990/-*

OPAL 60 B CHIMNEY
+ NOVA 2 BR COOKTOP

TOTAL MRP ~~₹25280~~

OFFER PRICE
₹16990/-*

SPECIAL OFFERS

RUBY 60
CHIMNEY

OFFER PRICE
₹24990/-*

COSMIA 60
CHIMNEY

OFFER PRICE
₹26990/-*

FALCON 90
CHIMNEY

OFFER PRICE
₹28490/-*

FREE*

NERO PLUS
4 BR

BUY ANY OF THE ABOVE
CHIMNEYS & GET GAS STOVE WORTH
₹12790/-

SPECTRE 90
CHIMNEY

OFFER PRICE
₹41490/-*

ESTIMA 90
CHIMNEY

OFFER PRICE
₹41490/-*

GB4

BUY SPECTRE 90 OR ESTIMA 90 CHIMNEY & GET HOB GB4 WORTH ₹21490/-

FREE*

CHIMNEYS | HOBS | LPG COOKTOPS | OFFICE CHAIRS

STOVEKRAFT | Download Gilma app on | Follow Gilma Lifestyle on | www.gilmaappliances.com | Visit our showroom for exciting offers!

BAJAJ FINSERV | NO COST EMI AVAILABLE

GILMA EXCLUSIVE SHOWROOM : MIRYALGUDA- Sri Maha Laxmi Traders, Near LIC Office, Sagar Road – 9666785633

For New Franchisee Enquiry, Contact – Mr. Sudheer: 9391091010 | FRANCHISEE OPPORTUNITY AVAILABLE AT KARIMNAGAR, KHAMMAM & NIZAMABAD

Service Enquiries (Mon to Sat, 9am - 6pm) 1800 425 66666 | 9740034444 | customercare@stovekraft.com

Conditions apply*

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 12 సంచిక: 76

శుక్రవారం 7-6-2019

'బీడుబడిన భూముల్లో జలయజ్ఞంతో ఆనందపు సిరులు పండాలి'

ఆసీస్... ఆసీసే!
ప్రపంచకప్ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై 15 పరుగులతో విజయం. -స్పోర్ట్స్‌లో

విప్రో ప్రేమ్‌జీ రిటైర్మెంట్
జూలై 30న చైర్మన్‌గా పదవీ విరమణ. రిషద్‌కు చైర్మన్‌గా బాధ్యతలు -బిజినెస్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

విలీనం సంపూర్ణం

గురువారం స్పీకర్ పోచారంను కలసి తమను టీఆర్ఎస్‌లో విలీనం చేయాలంటూ వినతిపత్రం సమర్పిస్తున్న 12 మంది కాంగ్రెస్ ఫిరాయింపు ఎమ్మెల్యేలు

టీఆర్ఎస్ఎల్పీలో విలీనమైన కాంగ్రెస్ శాసనసభాపక్షం

- స్పీకర్ పోచారంను కలసిన 12 మంది ఎమ్మెల్యేలు
- 18 మంది సభ్యుల్లో తమకు మెజారిటీ బలం ఉందని వెల్లడి
- తక్షణమే తమను టీఆర్ఎస్ సభ్యులుగా గుర్తించాలని లేఖ
- ఈ ప్రతిపాదన తమకూ అంగీకారమేనన్న టీఆర్ఎస్ఎల్పీ
- వినతిని ఆమోదిస్తూ స్పీకర్ కార్యాలయం బులెటిన్ విడుదల
- ప్రతిపక్ష హోదా కోల్పోయిన కాంగ్రెస్.. ఆరుకే బలం పరిమితం
- కాంగ్రెస్‌ను వీడిన ఎమ్మెల్యేలకు ప్రగతి భవన్‌లో కేటీఆర్ విందు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ శాసన సభాపక్షాన్ని అధికార టీఆర్ఎస్‌లో విలీనం చేయాలన్న ఆ పార్టీ శాసనసభ్యుల వినతికి శాసన సభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆమోదించారు. టీఆర్ఎస్ఎల్పీలో కాంగ్రెస్ శాసనసభాపక్షం విలీనాన్ని ధ్రువీకరిస్తూ శాసనసభ కార్యదర్శి గురువారం రాత్రి బులెటిన్ విడుదల చేశారు. దీంతో ఇన్నాళ్లూ శాసనసభలో 19 మంది సభ్యులుగల కాంగ్రెస్ పార్టీ బలం ఇకపై ఆరుకే పరిమితం కానుంది. 'రాష్ట్ర శాసనసభలో 18 మంది సభ్యుల బలం ఉన్న కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షంలో మాకు మూడింట రెండొంతుల బలం ఉంది. మమ్మల్ని టీఆర్ఎస్‌లో విలీనం చేయాలి' అంటూ 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గురువారం స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి తీర్మాన ప్రతిని అందజేశారు. భారత రాజ్యాంగం 10వ షెడ్యూలు నాలుగో పేరాలోని రెండో సబ్ పేరాను అనుసరించి తక్షణమే తమను టీఆర్ఎస్ సభ్యులుగా గుర్తించాలని లేఖలో పేర్కొన్నారు. మరోవైపు కాంగ్రెస్ శాసనసభా పక్షానికి చెందిన 12 మంది సభ్యుల విలీన ప్రతిపాదనకు తాము అంగీకరిస్తున్నట్లు టీఆర్ఎస్ శాసనసభాపక్షం కూడా స్పీకర్‌కు లేఖ రాసింది. దీంతో ఈ వినతిని స్పీకర్ ఆమోదించారు. రాజ్యాంగ నిబంధనల మేరకు 12 మంది కాంగ్రెస్ శాసనసభ్యులను టీఆర్ఎస్ శాసనసభాపక్షంలో చేరుస్తూ స్పీకర్ కార్యాలయం గురువారం రాత్రి బులెటిన్ విడుదల చేసింది. శాసనసభలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేల సరసన కొత్తగా చేరిన శాసనసభ్యులకు సీట్లు కేటాయిస్తామని అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నర్సింహారావు

మిగతా 2వ పేజీలో ▶

అసెంబ్లీలో మొత్తం సీట్లు - 119



- ఉత్తమ్ రాజీనామాతో హుజూర్‌నగర్ స్థానం ఖాళీ అయింది

న్యూస్‌రీల్

అమిత్ షా.. నంబర్ 2

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ తర్వాత స్థానం అమిత్ షాదేనని 'సాధికారికం'గా నిరూపణ అయింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది కీలక మంత్రివర్గ సంఘాల్లోనూ అమిత్ షా ఉండటమే దీనికి నిదర్శనం.

- వివరాలు 9లో

ఆర్‌బీఐ వరమిచ్చినా...

అంచనాలు, విశ్లేషణలకు అనుగుణంగా ఆర్‌బీఐ రెపో రేటును పావు శాతం తగ్గించింది. అయితే గత ఆరు నెలల్లో 0.75 శాతం రెపో రేటు తగ్గినా కానీ రుణాలపై ఆ మేరకు వడ్డీని బ్యాంకులు తగ్గించలేదు. డిపాజిట్లపై వడ్డీకి మాత్రం కోతలు విధిస్తున్నాయి..

- బిజినెస్‌లో

ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ చార్జీల రద్దు

డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంలో భాగంగా ఆర్‌టీజీఎస్, నెఫ్ట్‌పై చార్జీలను ఎత్తివేయాలంటూ నందన్ నీలేకని ఆధ్వర్యంలోని నిపుణుల కమిటీ ఇచ్చిన సిఫారసులను ఆర్‌బీఐ అమలుపరిచింది.

- బిజినెస్‌లో

విమానంలో భర్త.. ఏటీసీలో భార్య!

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏఎన్-32 రకం విమానం గల్లంతు ఘటన ఓ జంటకు విధిరాత విచిత్రాన్ని ప్రత్యక్షంగా చూపింది. భర్త నడిపిన ఆ విమానం ఆచూకీ గల్లంతైన విషయం ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లో అధికారిగా పనిచేస్తున్న ఆయన భార్యకే అందరికన్నా ముందు తెలిసింది.

- వివరాలు 9లో

అసెంబ్లీ వద్ద నల్ల రిబ్బన్లతో ఉత్తమ్, భట్టి, శ్రీధర్‌బాబు నిరసన

అక్రమం, అన్యాయం, అప్రజాస్వామికం...

సీఎల్పీ విలీన ప్రక్రియపై కాంగ్రెస్ ఆగ్రహం

- 12 మంది ఎమ్మెల్యేలను టీఆర్ఎస్ కొనుగోలు చేసిందని ధ్వజం
- జాతీయ పార్టీని విలీనం చేసే అధికారం స్పీకర్‌కు లేదు
- అసెంబ్లీ ముందు భట్టి, ఉత్తమ్, దుద్దిళ్ల, షబ్బీర్ ధర్నా
- నిరసనకు దిగిన నేతల అరెస్ట్
- సీఎం దిష్టిబొమ్మల దహనానికి టీపీసీసీ పిలుపు

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని అధికార టీఆర్ఎస్‌లో విలీనం ప్రక్రియపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో మండిపడింది. అప్రజా స్వామికంగా, అనైతికంగా, అక్రమ పద్ధతుల్లో రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షాన్ని లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తోందంటూ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోసింది. కాంగ్రెస్ తరపున గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు, తమ పార్టీ శాసనసభాపక్షాన్ని టీఆర్ఎస్‌లో విలీనం చేయాలంటూ

మిగతా 2వ పేజీలో ▶

ఎంఐఎంకు ప్రధాన ప్రతిపక్ష హోదా?

- సీఎల్పీ విలీనంతో రెండో అతిపెద్ద పార్టీగా ఎంఐఎం
- శాసనసభలో విపక్ష నేతగా అక్బరుద్దీన్‌కు చాన్స్
- పెరగనున్న టీఆర్ఎస్ బలం.. వెనుక బెంచీలకు కాంగ్రెస్
- కాంగ్రెస్ చేరిక ఎమ్మెల్యేలకు మంత్రివర్గ విస్తరణలో అవకాశం?

2 లో

చట్టసభలకూ కొత్త భవనాలు!

ప్రస్తుత శాసనసభ, మండలి భవనాల్లో వసతుల లేమి

- కొత్త సచివాలయం స్థాయిలో వాటినీ నిర్మించాలని యోచన
- పబ్లిక్ గార్డెన్ సహా మూడు ప్రాంతాలను పరిశీలిస్తున్న సర్కారు
- హైదరాబాద్ శివారులో నిర్మిస్తే ఎలా ఉంటుందన్న కోణంలోనూ ఆలోచనలు
- మ్యూజియంగా ప్రస్తుత అసెంబ్లీ భవనం?



సాక్షి, హైదరాబాద్: దేశంలోనే ధనిక రాష్ట్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన తెలంగాణలో ఆ ఖ్యాతికి తగ్గట్టుగా ప్రధాన పరిపాలన భవనాలు ఉండాలన్న దిశలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగా హుస్సేన్‌సాగర్ తీరంలో సచివాలయం కోసం భారీ భవన సముదాయాన్ని నిర్మించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం సచివాలయం ఉన్న 24 ఎకరాల స్థలంలోనే తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతూ ఆధునిక హంగులతో కొత్త సెక్రటేరియట్ నిర్మించబోతోంది. అలాగే రాష్ట్రానికి కీలకమైన శాసనసభ, శాసన మండలిలకు కూడా అదే స్థాయిలో సమీకృత భవన సముదాయాన్ని నిర్మించాలని సర్కారు నిర్ణయించింది. ప్రస్తుతం నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్‌ను ఆనుకుని శాసనసభ, శాసన మండలి భవనాలున్నాయి. నిజాం కాలంలో నిర్మితమైన అసెంబ్లీ భవన సముదాయం చూడటానికి ఘనంగా కనిపించినా, అవి పురాతనమైపోవటంతో అంత వసతిగా లేవని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భావిస్తున్నారు. ఇందులో పాత అసెంబ్లీ భవనం సరిగా లేకపోవటంతో దివంగత మాజీ సీఎం ఎన్టీ రామారావు హయాంలో ఓ భవనాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇందులోనే తెలంగాణ అసెంబ్లీ కొనసాగుతోంది. శాసన మండలికి ప్రత్యేక భవనం లేకపోవటంతో జూబ్లీహాల్‌ను మండలి భవనంగా మార్చారు. ఈ నేపథ్యంలో సరైన వసతులు లేని భవనాల్లో చట్టసభలు కొనసాగుతున్నాయని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. సచివాలయానికి ఘనంగా భవనాన్ని నిర్మించబోతున్నందున, చట్టసభలకు కూడా

మిగతా 4వ పేజీలో ▶

రైతుకు భరోసా

- రబీ నుంచే ఏపీలో 'వైఎస్సార్ రైతు భరోసా' పథకం అమలు
- వ్యవసాయ, అనుబంధ రంగాల సమీక్షలో ఏపీ సీఎం జగన్
- నేరుగా రైతు ఖాతాల్లోకే రూ. 12,500 పెట్టుబడి సాయం
- మొత్తం సాయం రూ. 13,125 కోట్లు.. అక్టోబర్ 15న ప్రారంభం
- రూ. 3 వేల కోట్లతో మార్కెట్ స్థిరీకరణ నిధి

5 లో

రెవెన్యూపై సీఎం ఫోకస్

- పరిపాలనకు పదును పెట్టాలని నిర్ణయం
- వచ్చేవారం కలెక్టర్ల కాన్ఫరెన్స్
- భూ రికార్డుల ప్రక్షాళనే ప్రధాన ఎజెండా

4 లో

ఇంటర్ బోర్డులో ఆగని తప్పిదాలు

- తప్పులతడకగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష హాల్‌టికెట్లు.. హాల్‌టికెట్లు రూపొందించడంలో సాఫ్ట్‌వేర్ సంస్థ పొరపాట్లు

5 లో

కార్టూన్



పరిషత్ పీఠాలు ఎవరివో తేలేది నేడే

నేడు ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు ఎన్నికలు

సాక్షి, హైదరాబాద్

- రేపు జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల నిర్వహణ.. ఏర్పాట్లు పూర్తిచేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- మండలాల్లో ఎంపీపీ, జిల్లాల్లో జెడ్పీ ఫలితాల వెల్లడి..

పరిషత్ ఎన్నికల ఫలితాలు వెల్లడైన నేపథ్యంలో తదుపరి ప్రక్రియకు రంగం సిద్ధమైంది. మండల ప్రజాపరిషత్ (ఎంపీపీ) అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలతోపాటు జిల్లా ప్రజాపరిషత్ (జెడ్పీ) చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం(ఎస్ఈసీ) ఏర్పాట్లు పూర్తిచేసింది. శుక్రవారం ఎంపీపీ కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికలతోపాటు ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి. శనివారం జెడ్పీ కోఆప్టెడ్, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలు పూర్తయిన వెంటనే ఫలితాలను అధికారులు అప్పటికప్పుడు ప్రకటిస్తారు. జిల్లా స్థాయిలో ఐఏఎస్ అధికారులను ఎన్నికల పరిశీలకులుగా నియమించినందున ఎస్ఈసీ ప్రమేయం లేకుండానే ఎంపీపీల ఫలితాలను మండలాల్లో, జెడ్పీల ఫలితాలను జిల్లాల్లో వెంటనే వెలువరిస్తారు. గతంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత జెడ్పీ, ఎంపీపీ పదవులకు పరోక్ష పద్ధతుల్లో ఎన్నుకునే విధానం ఉండేది. అయితే, ఫలితాల వెల్లడి తర్వాత బేరసారాల నివారణ చర్యల్లో భాగంగా పరిషత్ పదవుల ఎన్నికకు ఎక్కువ వ్యవధి లేకుండా ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకు రావడంతో ఈ ఆనవాయితీ మారింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు ప్రమాణం చేయకుండానే ఎంపీపీ అధ్యక్ష, జెడ్పీ చైర్‌పర్సన్లను ఎన్నుకోనున్నారు. ఇలా ప్రమాణం చేయకుండానే అధ్యక్ష, చైర్‌పర్సన్లను ఎన్నుకోవడం పంచాయతీరాజ్ చరిత్రలో ఇదే తొలిసారి.

ఎన్నికల ప్రక్రియ ఇలా...

ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ప్రతి మండలానికీ సదరు

మిగతా 4వ పేజీలో ▶

12 లేదా 13 తేదీల్లో రాష్ట్రంలోకి నైరుతి

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి

సాక్షి, హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు ఈ నెల 8న కేరళను తాకుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ వైకే రెడ్డి వెల్లడించారు. ఈ నెల 12 లేక 13 తేదీల్లో నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశిస్తాయని తెలిపారు. రుతుపవనాలు వచ్చేంత వరకు 5 రోజుల్లో వడగాడ్పులు వీస్తాయని గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రంలో 97 శాతం సాధారణ వర్షపాతం నమోదవుతుందని తెలిపారు. ఇక శనివారం రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులు మరియు ఈదురుగాలులతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆదివారం కూడా అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు.

15న ఎడ్‌సెట్ ఫలితాలు

హైదరాబాద్: ఎడ్‌సెట్-2019 ఫలితాలను ఈ నెల 15న విడుదల చేయనున్నట్లు కన్వీనర్ మృణాళిని గురువారం తెలిపారు. ఎడ్‌సెట్ ప్రాథమిక కీ ని విడుదల చేశామని, కీలో ఏవైనా సందేహాలు ఉంటే సకాలంలో తెలియజేయాలన్నారు. ఫైనల్ కీ ఉండదని, నేరుగా ఈ నెల 15న ఫలితాలను ప్రకటిస్తామన్నారు. డిగ్రీ ఫలితాల అనంతరం కౌన్సెలింగ్ ఉంటుందన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ఇంటర్మీడియట్ బోర్డు పూర్తి చేసింది. వరంగల్‌లో గల్లంతైన ప్రశ్నపత్రాల స్థానంలో కొత్త సెట్స్‌తో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని జిల్లాలకు కొత్త సెట్స్ ప్రశ్నపత్రాలను పంపించినట్లు ఇంటర్మీడియట్ బోర్డు వెల్లడించింది. ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 4,63,236 మంది ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులు హాజరు కానున్నారు. అందులో 3,14,773 మంది ఫెయిలైన విద్యార్థులు ఉన్నట్లు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం పరీక్షలకు మొత్తంగా 3,00,847 హాజరు కానున్నారు. అందులో 1,52,384 మంది ఫెయిలైన విద్యార్థులు ఉండగా, ఇంప్రూవ్‌మెంట్ రాసే వారు 1,48,463 మంది ఉన్నారు. ఇక ద్వితీయ సంవత్సర విద్యార్థులు 1,62,389 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానుండగా, ద్వితీయ సంవత్సర పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రారంభం కానున్నాయి. నిర్ణీత సమయం కంటే ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించేది లేదని బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష హాల్లోకి చేరుకోవాలని, కచ్చితంగా ఉదయం 8.45 గంటలలోగా, మధ్యాహ్నం 2:15 గంటలలోగా సీట్లలో కూర్చోవాలని సూచించింది.

10న డిగ్రీ సీట్ల కేటాయింపు

ముగిసిన డిగ్రీ మొదటి దశ దరఖాస్తులు

సాక్షి, హైదరాబాద్: డిగ్రీ మొదటి దశ ప్రవేశాల దరఖాస్తుల ప్రక్రియ గురువారం ముగిసింది. మొత్తం 1,26,049 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి తెలిపారు. వారిలో 1,20,860 మంది ఫీజు చెల్లించారని, 1,16,780 మంది దరఖాస్తులను సబ్మిట్ చేశారని పేర్కొన్నారు. 1,10,361 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారని, వారికి ఈ నెల 10వ తేదీన సీట్లను కేటాయిస్తామని వివరించారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకోని వారు ఈ నెల 10వ తేదీ నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

తెలియదు.. గుర్తులేదు!

- మూడోరోజూ పోలీసులను విసిగించిన రవిప్రకాశ్

సాక్షి, హైదరాబాద్: టీవీ9 వ్యవహారంలో ఫోర్జరీ, నిధుల మళ్లింపు, డేటాచౌర్యం తదితర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆ సంస్థ మాజీ సీఈఓ రవిప్రకాశ్.. మూడోరోజు కూడా పోలీసులను విసిగించారు. గురువారం పోలీసులు రవిప్రకాశ్‌ను మరోసారి విచారించారు. పోలీసుల ప్రశ్నలకు ఆయన సరైన సమాధానం చెప్పకుండా విసిగించినట్లు తెలిసింది.

పోలీసులు ఏమడిగారంటే..!

గురువారం విచారణ మొదలైనప్పటి నుంచి పోలీసులు చాలా కీలక విషయాలపై సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. టీవీ9 నుంచి దాదాపు రూ.28 కోట్ల డబ్బును తన ఖాతాలోకి మళ్లించడం, వాటిని డ్రా చేయడం తదితర విషయాలపైనా ఆరాతీశారు. పాత యాజమాన్యం నుంచి కొత్త యాజమాన్యానికి టీవీ9ను బదిలీ చేసే ప్రక్రియలో మైనార్టీ హోల్డర్‌గా ఉన్న మీరు ఇన్ని అభ్యంతరాలు ఎందుకు సృష్టించారు? దేవేందర్ అగర్వాల్ సంతకాన్ని ఎందుకు ఫోర్జరీ చేశారు? శివాజీ మీ మిత్రుడే అయినపుడు ఆయనకు 40 వేల షేర్లు విక్రయించి, వాటిని బదిలీ చేయడంలో జాప్యం ఎందుకు జరిగింది? శివాజీ మీ మీద కాకుండా సంస్థ బదిలీపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎన్‌సీఎల్‌టీలో కేసు ఎందుకు వేశాడు? మీ మీద కేసుల పెడితే.. అతనెందుకు పరారయ్యా డు? ఇపుడు ఎక్కడ దాక్కున్నాడు? మీరిద్దరూ ఫోర్జరీ పత్రాలు ఎందుకు క్రియేట్ చేయాల్సి వచ్చింది? తదితర విషయాలపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు సమాచారం. ఉదయం నుంచి సాయం త్రం వరకు సుదీర్ఘంగా విచారించినప్పటికీ.. రవిప్రకాశ్ ఏమీ చెప్పలేదని తెలిసింది. ప్రతి ప్రశ్నకు నాకు తెలియదు.. గుర్తులేదు.. ఆ రోజు నేనక్కడ లేను అన్న సమాధానాలనే వల్లె వేశాడని సమాచారం. తమను విసిగించాలన్న వ్యూహంతోనే రవిప్రకాశ్ ఇలా చేస్తున్నాడన్న సంగతి పోలీసులకు అర్థమైంది. దీంతో సీపీ సజ్జనార్‌తో దర్యాప్తు అధికారి ఏసీపీ శ్రీనివాస్, మరికొందరు అధికారులు మధ్యాహ్నం సమయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రవిప్రకాశ్ అరెస్టుపై చర్చ జరిగినట్లు తెలిసింది. పూర్తి స్థాయిలో కస్టడీకి తీసుకుంటే గానీ ఆయన నుంచి వివరాలు రాబట్టలేమన్న అభిప్రాయం వ్యక్తమైనట్లు సమాచారం.

ఎంఐఎంకు ప్రధాన ప్రతిపక్ష హోదా?

- సీఎల్పీ విలీనంతో రెండో అతిపెద్ద పార్టీగా ఎంఐఎం
- శాసనసభలో విపక్ష నేతగా అక్బరుద్దీన్‌కు అవకాశం
- పెరగనున్న టీఆర్ఎస్ బలం.. వెనుక బెంచీలకు కాంగ్రెస్
- కాంగ్రెస్ చేరిక ఎమ్మెల్యేలకు మంత్రివర్గ విస్తరణలో చాన్స్?

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సమితిలో కాంగ్రెస్ శాసనసభాపక్షం విలీనం కావడంతో శాసనసభలో వివిధ రాజకీయ పక్షాల బలాబలాల్లో మార్పులు చోటు చేసుకోనున్నాయి. సీఎల్పీ విలీన ప్రక్రియకు స్పీకర్ ఆమోదం తెలపడంతో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్షం హోదాను కోల్పోయింది. 120 మంది శాసనసభ్యులు ఉన్న అసెంబ్లీలో కనీసం పది శాతం మంది ఎమ్మెల్యేలు కలిగి ఉన్న పార్టీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కుతుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి కేవలం ఆరుగురు శాసన సభ్యుల మద్దతు మాత్రమే ఉంది. దీంతో ఏడుగురు ఎమ్మెల్యేలను కలిగిన ఏఐఎంఐఎం అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించింది. చాలా రాష్ట్రాల్లో అసెంబ్లీలో పదో వంతు సభ్యుల బలం లేకున్నా.. రెండో అతిపెద్ద పార్టీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏడుగురు సభ్యులతో రెండో అతిపెద్ద పార్టీగా అవతరించే ఎంఐఎంకు ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కే పక్షంలో.. ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తారు.

వెనుక బెంచీలకే కాంగ్రెస్ పరిమితం

కాంగ్రెస్ శాసనసభా పక్షం గుర్తింపు కోల్పోవడంతో ఆ పార్టీ శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్కతో పాటు, మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేలు వెనుక బెంచీలకు పరిమితం కానున్నారు. కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలకు అధికార పార్టీ ఎమ్మెల్యేల సరసన అసెంబ్లీలో చోటు దక్కనుంది. అసెంబ్లీ చర్చల్లో సభ్యుల సంఖ్య ఆధారంగా కాంగ్రెస్‌కు దక్కే సమయం కూడా గణనీయంగా తగ్గనుంది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం టీడీపీ, బీజేపీకి కూడా అసెంబ్లీలో కేవలం ఒక్కో సభ్యుడు మాత్రమే ఉన్నారు. మరోవైపు అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా ఉన్న టీఆర్ఎస్.. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల చేరికతో మరింత బలం పెంచుకుంది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాలకు గాను 88 చోట్ల టీఆర్ఎస్ విజయం సాధించింది. ఆ తర్వాత ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరపున గెలుపొందిన కోరుకంటి చందర్, స్వతంత్ర అభ్యర్థి రాములు నాయక్, టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య టీఆర్ఎస్‌లో చేరడంతో పార్టీ బలం 91కి పెరిగింది. కాంగ్రెస్‌కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ కండువా కప్పుకోవడంతో అసెంబ్లీలో టీఆర్ఎస్ బలం 103కి చేరింది.

కేబినెట్‌లోకి ఇద్దరు కాంగ్రెస్ నేతలు?

కాంగ్రెస్ ఎమ్మెల్యేల చేరికతో అసెంబ్లీలో టీఆర్ఎస్ బలం భారీగా పెరుగుతుండగా.. చేరిక ఎమ్మెల్యేల్లో ఎవరికి మంత్రివర్గంలో చోటు దక్కుతుందనే అంశంపై చర్చ జరుగుతోంది. వరుసగా రెండో పర్యాయం సీఎంగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్.. మంత్రివర్గంలో 11 మందికి చోటు కల్పించారు. రాష్ట్ర కేబినెట్‌లో 16 మందికి అవకాశం ఉండగా.. మలి విడత విస్తరణలో మరికొంత మందికి చోటు దక్క నుంది. కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యేల్లో కనీసం ఇద్దరికి చోటు దక్కుతుందని సమాచారం.

గులాబీ గూటికి మరో ఇద్దరు?

కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం కేవలం ఆరుగురు సభ్యులు మాత్రమే ఉండగా, మరో ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా త్వరలో టీఆర్ఎస్‌లో చేరేందుకు మొగ్గు చూపుతున్నారు. ఈ జాబితాలో భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య పేరు ప్రధానంగా వినిపిస్తుండగా, మరో శాసనసభ్యుడు ఎవరనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. సంగారెడ్డి శాసనసభ్యుడు తూర్పు జయప్రకాశ్‌రెడ్డి టీఆర్ఎస్‌లో చేరతారని కొంత కాలంగా ప్రచారం సాగుతున్నా.. ఆయన చేరికపై పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విముఖతతో ఉన్నట్లు సమాచారం. ఇటీవల లోక్‌సభ ఎన్నికల అనంతరం తనను కలిసిన మెదక్ జిల్లా శాసనసభ్యులకు జయప్రకాశ్‌రెడ్డి చేరిక అంశంపై ఆయన స్పష్టత ఇచ్చినట్లు తెలిసింది. జయప్రకాశ్‌రెడ్డి చేరికపై తనకు, పార్టీ అధినేత కేసీఆర్‌కు ఆసక్తి లేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

విలీనం సంపూర్ణం

▶ మొదటి పేజీ తరువాయి

బులెటిన్‌లో పేర్కొన్నారు.

స్పీకర్‌తో 12 మంది ఎమ్మెల్యేలు భేటీ...

టీఆర్ఎస్ శాసనసభాపక్షంలో తమను విలీనం చేయాలంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన 12 మంది శాసనసభ్యులు అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయంలో ఉన్న స్పీకర్ నివాసంలో కాంగ్రెస్ శాసనసభాపక్షం చీలికవర్గం నేతలు గురువారం వినతిపత్రం అందజేశారు. 'మేము కాంగ్రెస్ శాసనసభాపక్షం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేందుకు అందరం సిద్ధంగా ఉన్నాం. మేం ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల అభివృద్ధి కోసమే ఈ నిర్ణయం తీసుకున్నాం' అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రకటించారు. టీఆర్ఎస్‌లో చేరికపై తాము తీసుకున్న నిర్ణయానికి ప్రజల మద్దతు కూడా ఉందని, రాజ్యాంగబద్ధంగానే టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేయాలని ప్రతిపాదించినట్లు ఎమ్మెల్యేలు తెలిపారు. ఈ ఏడాది మార్చి నుంచి వివిధ సందర్భాల్లో 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరు శాసనసభ్యుడు పైలట్ రోహిత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌తో ప్రగతి భవన్‌లో భేటీ అయ్యారు. అనంతరం ఇదివరకే టీఆర్ఎస్‌లో చేరిన 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలసి అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి తరలి వెళ్లారు. మరోవైపు కాంగ్రెస్‌ను వీడి టీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ శాసన సభ్యులకు టీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ గురువారం మధ్యాహ్నం ప్రగతి భవన్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. పార్టీలో చేరిన శాసనసభ్యులకు నియోజకవర్గాల అభివృద్ధిలో సంపూర్ణ తోడ్పాటు ఇవ్వడంతోపాటు పార్టీ వ్యవహారాల్లోనూ ప్రాధాన్యత ఇస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గురువారం పార్టీలో చేరిన పైలట్ రోహిత్ రెడ్డి

ఉత్తమ్ రాజీనామాతో కసరత్తు వేగవంతం

గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి 19 మంది శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వారిలో ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటివరకు 11 మంది వివిధ సందర్భాల్లో టీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని తమలో విలీనం చేసుకునేందుకు పావులు కదుపుతున్న టీఆర్ఎస్.. కాంగ్రెస్ నుంచి కనీసం రెండొంతుల మంది.. అంటే 13 మంది శాసనసభ్యుల మద్దతు కోసం వేచి చూస్తోంది. ఈ నేపథ్యంలో శాసన సభ్యత్వానికి టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం రాజీనామా చేయడాన్ని అనుకూలంగా మలుచుకుంది. గత ఏడాది డిసెంబర్‌లో హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఉత్తమ్.. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి నల్లగొండ ఎంపీగా గెలుపొందారు. నిబంధనల మేరకు బుధవారం తన శాసనసభ్యత్వానికి రాజీనామా సమర్పించడంతో టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ శాసనసభాపక్షం విలీనానికి అవసరమైన సభ్యుల సంఖ్య 12కు పడిపోయింది.

'పైలట్' చేరికతో చకచకా పావులు

ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటి వరకు 11 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు విడతలవారీగా టీఆర్ఎస్ గూటికి చేరుకున్నారు. ఈ జాబితాలో ఆత్రం సక్కు (ఆసిఫాబాద్), రేగా కాంతారావు (పినపాక), వనమా వెంకటేశ్వర్‌రావు (కొత్తగూడెం), చిరుమర్తి లింగయ్య (నకిరేకల్), హరిప్రియా నాయక్ (ఇల్లెందు), సబితా ఇంద్రారెడ్డి (మహేశ్వరం), సుధీర్‌రెడ్డి (ఎల్బీ నగర్), బీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్), కందాల ఉపేందర్‌రెడ్డి (పాలేరు), జాజుల సురేందర్ (ఎల్లారెడ్డి) గండ్ర వెంకట రమణారెడ్డి (భూపాలపల్లి) ఉన్నారు. ప్రాదేశిక ఎన్నికల నేపథ్యంలో కొంతకాలంగా కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్‌లోకి ఎమ్మెల్యేల చేరిక నిలిచింది. ప్రాదేశిక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో తాండూరు శాసనసభ్యుడు పైలట్ రోహిత్‌రెడ్డి టీఆర్ఎస్‌లో చేరికకు మొగ్గు చూపారు. ఉత్తమ్ రాజీనామా, రోహిత్‌రెడ్డి చేరిక నేపథ్యంలో టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ శాసనసభాపక్షం విలీనం దిశగా టీఆర్ఎస్ వేగంగా పావులు కదిపింది. కాంగ్రెస్ శాసనసభాపక్షం విలీనం నేపథ్యంలో ఏడుగురు సభ్యుల బలమున్న ఏఐఎంఐఎం అసెంబ్లీలో అతిపెద్ద పార్టీగా అవతరించింది.

వారు పార్టీని విలీనం చేయడం హాస్యాస్పదం

- ఆ 12 మంది కాంగ్రెస్‌ను వీడారు
- టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన ఎమ్మెల్యేలు పార్టీని విలీనం చేయడం హాస్యాస్పదమని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం పేర్కొన్నారు. టీఆర్ఎస్‌లో సీఎల్పీ విలీనం పట్ల ఆయన స్పందించారు. ఆ 12 మంది ఎమ్మెల్యేలు పార్టీని విడిచి బయటకు వెళ్లిపోయారని, వారిపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద కాంగ్రెస్ పార్టీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసిందని తెలిపారు. ఆ ఫిర్యాదులు స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడం వల్లే కాంగ్రెస్ పార్టీ హైకోర్టుకు వెళ్లిందన్నారు. ఇలాంటి సమయంలో ఆ ఎమ్మెల్యేలు పార్టీని విలీనం చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదమన్నారు. వారు పార్టీలో లేరని, వెళ్లిపోయిన వారికి తీర్మానం చేసే అధికారం లేదన్నారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం పార్టీని విలీనం చేస్తున్నట్లు ప్రకటించే అధికారం ఆ పార్టీ రాష్ట్ర కమిటీకి, జాతీయ పార్టీ అయితే జాతీయ కమిటీకి ఉంటుందని పేర్కొన్నారు. అలాంటి తీర్మానానికి మూడింట రెండు వంతుల ఎమ్మెల్యేల మద్దతు అవసరం ఉంటుందని, బయటకు వెళ్లిన ఎమ్మెల్యేలు తీర్మానం చేసి ఒక పార్టీని విలీనం చేయడం సాధ్యం కాదన్నారు. జరిగిందంతా చట్ట వ్యతిరేక కార్యక్రమమన్నారు. ఇలాంటి పద్ధతుల ద్వారా సభ్యులను విలీనం చేసుకోవడం అక్రమమని, వీటిని ప్రోత్సహించడం టీఆర్ఎస్‌కు మంచిది కాదన్నారు. దీర్ఘకాలిక రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా టీఆర్ఎస్ ఇలాంటి వాటిని ప్రోత్సహించవద్దని పేర్కొన్నారు.

ప్రతిపక్ష నేతగా దళితుడు ఉండొద్దా?

- ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అగ్రకుల అహంకారం
- ఫిరాయింపు ఎమ్మెల్యేల విలీనం నీచం.. టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్ ధ్వజం
- టీఆర్ఎస్‌ను ఎప్పటికైనా గద్దె దించేది కాంగ్రెసే.. 8న ఇందిరా చౌక్‌లో దీక్ష
- హైకోర్టును, అవసరమైతే సుప్రీంను ఆశ్రయిస్తామని స్పష్టీకరణ
- షబ్బీర్, పొన్నాలతో కలసి గాంధీ భవన్‌లో మీడియా సమావేశం

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని టీఆర్ఎస్‌లో విలీనం చేయడం ద్వారా రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం అయిందని పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత నీచంగా, వికృతంగా, గలీజు రాజకీయాలు చేసి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రహస్య ప్రదేశంలో విలీన ప్రక్రియ పిటిషన్ తీసుకొని, మూడు గంటల్లోనే ప్రక్రియను ముగించారని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా దళితుడు ఉండొద్దా అని ప్రశ్నించారు. అగ్రకుల అహంకారంతో అనైతికంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న భ్రష్టు రాజకీయాలను తెలంగాణ సమాజం గుర్తించాలని కోరారు. గురువారం రాత్రి విలీన ప్రక్రియకు సంబంధించి బులెటిన్ వెలువడిన అనంతరం ఆయన ఎమ్మెల్యే భట్టి విక్రమార్క, మాజీ ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ, పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యలతో కలసి గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిన, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనే రాష్ట్రంలో లేకుండా చేయాలని చూడటం నీచమన్నారు. కాంగ్రెస్ పార్టీని ఎంత తొక్కితే అంతగా బలపడతామని, చరిత్ర ఇదే చెప్పిందని ఆయన గుర్తు చేశారు. ఎన్నటికైనా టీఆర్ఎస్‌ను గద్దె దించేది కాంగ్రెస్ మాత్రమేనని గుర్తుపెట్టుకోవాలన్నారు. అనర్హత ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని ఎన్నిసార్లు కోరినా నిర్ణయాన్ని పెండింగ్‌లో పెట్టిన స్పీకర్... ఫిరాయింపు ఎమ్మెల్యేలు విలీన లేఖ ఇచ్చిన గంటల్లోనే సానుకూల నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. ఉదయం నుంచి స్పీకర్‌ను సంప్రదించేందుకు చాలాసార్లు ప్రయత్నించినా ఆయన అందుబాటులోకి రాలేదని తెలిపారు. కాంట్రాక్టుల సొమ్ము చెల్లిస్తామని ఉపేందర్‌రెడ్డిని, రూ.26 కోట్ల పరిహారం ఇస్తామని హర్షవర్ధన్‌రెడ్డిని టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారని, రోహిత్‌రెడ్డిపై క్రిమినల్ కేసులు పెడతామని బెదిరించి పార్టీలోకి రప్పించుకుందని ఉత్తమ్ ఆరోపించారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు చేస్తున్న అక్రమాలను శాసనసభలో ఎమ్మెల్యేలు ప్రశ్నించకూడదని ఫిరాయింపులు చేస్తున్నారా లేక కేటీఆర్‌కు, హరీశ్‌రావుకు పంచాయితీ వస్తే ఎమ్మెల్యేలు హరీశ్ దగ్గరకు వెళ్తారన్న భయంతో ఇలా చేస్తున్నారా? అని ప్రశ్నించారు. పార్టీ విలీన ప్రక్రియపై హైకోర్టును ఆశ్రయిస్తామని, అక్కడ వెలువడే తీర్పునుబట్టి సుప్రీంకోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలు జరిగాయో రుజువులతో సహా అక్కడే నిరూపిస్తామన్నారు. విలీన ప్రక్రియకు నిరసనగా ఈ నెల 8న ఇందిరా చౌక్‌లో భట్టి విక్రమార్క నేతృత్వంలో సేవ్ డెమోక్రసీ పేరుతో 36 గంటలపాటు దీక్ష చేస్తామని వెల్లడించారు.

ప్రజాస్వామ్యం ఖూనీ: భట్టి

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని భట్టి విక్రమార్క విమర్శించారు. రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని, ఫిరాయింపులను ప్రోత్సహించడం నేరమని తెలిపారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు పదవికి రాజీనామా చేసి పార్టీ మారాలని, ఒకవేళ పార్టీ మారితే వారిని అనర్హులుగా ప్రకటించాలి తప్ప పార్టీ మారిన వారి నుంచే విలీన పత్రం ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఈ విధానం యావత్ దేశం పాకితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమకు సమయం ఇవ్వకుండా, అసెంబ్లీలో గాంధీ విగ్రహం వద్ద నిరసన చేస్తున్న వారిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించాలని స్పీకర్ ఆదేశించడం దారుణమన్నారు. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి అసెంబ్లీలో మాట్లాడకుండా చేయడానికే విలీనం చేశారని దుయ్యబట్టారు.

అక్రమం, అన్యాయం, అప్రజాస్వామికం...

▶ మొదటి పేజీ తరువాయి

స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలసి వినతిపత్రం ఇవ్వడంతో ఉలిక్కిపడ్డ కాంగ్రెస్ నిరసనలకు దిగింది. తమ పార్టీ ఇచ్చిన లేఖను ఆమోదించరాదని, ఇప్పటికే తాము పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటూ ఇచ్చిన లేఖపై స్పందించాలని కోరేందుకు స్పీకర్ కార్యాలయాన్ని సంప్రదించినా బదులు రాకపోవడంతో సీనియర్ నేతలు అసెంబ్లీ సాక్షిగా నిరసనకు దిగారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని నినదించారు. పాదయాత్రగా ప్రగతి భవన్‌కు వెళ్లాలని నిర్ణయించడంతో పోలీసులు అసెంబ్లీ ముందు బైఠాయించిన నేతలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా విలీనంపై నిర్ణయమా?

తమ పార్టీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కలసి కాంగ్రెస్ శాసనసభాపక్షాన్ని టీఆర్ఎస్‌లో విలీనం చేసే ప్రక్రియ కోసం లేఖ ఇస్తున్నారని తెలిసిన వెంటనే పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పీకర్ కార్యాలయానికి ఫోన్ చేశారు. ఆయనతో మాట్లాడే ప్రయత్నం చేశారు. అయితే స్పీకర్ అందుబాటులో లేరని సిబ్బంది తెలపడంతో ఉత్తమ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ ఎక్కడ ఉన్నారో కనుక్కొని చెప్పాలని అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులుకు ఫోన్లో సూచించారు. అలాగే ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ ఇచ్చిన లేఖపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని కోరారు. అక్కడి నుంచి సమాధానం రాకపోవడంతో ఆయన అసెంబ్లీకి వచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను స్పీకర్ ఎందుకు రహస్యంగా కలిశారో చెప్పాలని మీడియా ముందు డిమాండ్ చేశారు. మమ్మల్ని కలిసేందుకు స్పీకర్ ఎందుకు సమయం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా విలీనంప

ఇఫ్లూలో విదేశీ భాషల కోర్సుల్లో ప్రవేశాలు

హైదరాబాద్: ద ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ) పలు పార్ట్ టైం విదేశీ భాషా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. రష్యన్, చైనీస్, ఫ్రెంచ్, జర్మన్, అరబిక్, ఇటాలియన్, జపనీస్, కొరియన్, పోర్చుగీసు భాష కోర్సుల్లో ప్రవేశానికి ఈ నెల 18 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఇఫ్లూ వెబ్‌సైట్‌తో పాటు 9959153969 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

*CT100 KS అలాయ్ CBS కోరు ఎక్స్-షోరూమ్ తెలంగాణ ధర. నియమ నిబంధనలు వర్తిస్తాయి. ఇచ్చిన 5 సం॥ లిమిటెడ్ ఇన్సూరెన్స్, CT100ES, CT100KS అలాయ్, CBS మరియు non CBS మోడల్స్ కొనేటప్పుడు పైన ఎంపిక చేసుకునే రాష్ట్రములలో మాత్రమే లభిస్తుంది. బజాజ్ డీలర్లు అన్నింటి పైన ఇచ్చిన 5 సం॥ వారంటీ అన్ని రాష్ట్రములలో లభిస్తుంది. వివరాల కోసం దయచేసి సందర్శించండి www.bajajauto.com/discoverbachat. ఎంపికలో మరిన్ని వివరాలు తీసుకుని అన్ని రాష్ట్రములలోనూ మార్కులూ చెప్పుకూ చేయబడుతుంది లేదా పైన అన్నారు లేదా అన్ని రాష్ట్రములు పిలుచుకోవడానికి బజాజ్ ఆఫీసు నందు పొందుపరుచు గలవు. ఇచ్చిన ఇన్సూరెన్స్ రాష్ట్రములో థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, మరియు ఇండ్యుక్ట్ వ్యక్తిగత యాక్సిడెంట్ బెనిఫిట్ భాగం లేదు. మానిటరుడిన ఇన్సూరెన్స్ పేపర్స్ మొత్తం ఆయా సేల్స్ డీలర్లు బట్టి లేదా ఇన్సూరెన్సు బట్టి విభిన్నంగా ఉండవచ్చును. **బజాజ్ ఆఫీసు, ఇన్సూరెన్స్ పాలసీల వివరణం నిబంధనలో ప్రత్యక్షరాలకు లేదా వక్రీకరణలకు ప్రమేయం లేదు.** పేపర్లు మరియు ఆయా డీలర్ల నియమ నిబంధనలు బట్టి పేపర్లు ఆధారి ఉంటుంది. ఎంపిక చేసిన ప్రదేశాలు మరియు ఎంపిక చేసిన డీలర్లు మాత్రమే పేపర్లు ఆధారి వర్తిస్తాయి. పేపర్లు ఆధారి నియమాలలో స్థలమాన్నలను ప్రత్యేక డీలర్లకి చెంద ఉంటాయి. *ఫ్రీ వారంటీ యొక్క కేవలం కిలోమీటర్ పైన ఇచ్చిన ఆధారపడి ఉంటుంది. ప్రమోషన్ ఫీజు అదనం.

Authorised Dealers For Bajaj Auto Ltd.: Nalgonda SANSAI BAJAJ 9160789555, 9160888876 • Miryalguda SANSAI BAJAJ 9247020304, 9160059997, **Authorised Service Centre:** CHOUTUPAL9290121333, 9160008499, BHONGIR 9247023637, 9133022441, MUNUGODE 9912996208, SURYAPET 8886936767, 9160966699 KODAD 9542488888, 9848644441.

Exclusive Outlets: Bhongiri: 9246969188, **Kodad:** 9392524779, **Mirayalguda:** 9949339306, **Mothkur:** 9949665191. **For Trade Enquiries:** 9949339306, 8662416337.

పట్టపగలే ప్రజాతీర్పు హత్య: ఏఐసీసీ

టీఆర్ఎస్‌లో సీఎల్పీ విలీనం అప్రజాస్వామికం

సాక్షి, న్యూఢిల్లీ: సీఎల్పీని టీఆర్ఎస్‌లో విలీనం చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన 12 మంది ఎమ్మెల్యేలు స్పీకర్‌కు వినతిపత్రం ఇవ్వడం అప్రజాస్వామికమని ఏఐసీసీ మండిపడింది. అధికార దుర్వినియోగంతో, ధన బలంతో తెలంగాణలో పట్టపగలే ప్రజాస్వామ్యం హత్యకు గురవుతోందంటూ ఏఐసీసీ అధికార ప్రతినిధి పవన్ ఖేరా విమర్శించారు. గురువారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని, ఇలాంటి అప్రజాస్వామిక విధానాలను ప్రజలు ఉపేక్షించబోరని పేర్కొన్నారు. అధికార యంత్రాంగం, వ్యవస్థల నియంత్రణ, ధనబలంతో టీఆర్ఎస్ పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తోందంటూ మండిపడ్డారు.

'విలీనంపై సుప్రీంని ఆశ్రయిస్తాం'

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని అసెంబ్లీ సాక్షిగా చంపేశారని టీపీసీసీ కార్య నిర్వాహక అధ్యక్షుడు జెట్టి కుసుమ కుమార్ విమర్శించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క లేకుండా 12 మంది ఎమ్మెల్యేలు సీఎల్పీ సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉండగా సీఎల్పీ విలీన లేఖను స్పీకర్ ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. ఈ అప్రజాస్వామిక విధానాలపై ప్రజాక్షేత్రంలో పోరాడతామని, అలాగే సుప్రీంకోర్టుకు వెళతామని ఆయన స్పష్టం చేశారు.

ఫిరాయించిన వారిపై అనర్హత వేటు వేయాలి

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం ప్రభాకర్ డిమాండ్

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ గుర్తుతో గెలిచిన ఎమ్మెల్యేలను సీఎం కేసీఆర్ కొనుగోలు చేయడం సిగ్గుచేటని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ఒక దళితుడు ప్రతిపక్ష నేతగా ఉండడాన్ని జీర్ణించుకోలేని టీఆర్ఎస్, ప్రతిపక్షం లేకుండా చేయడానికి కుట్ర చేస్తోందని ఆరోపించారు. టీఆర్ఎస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేయాలని ఆయన డిమాండ్ చేశారు. కోర్టులో అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉండగా విలీన ప్రక్రియ ప్రయత్నాలు చేయడమేమిటని ప్రశ్నించారు. దీనిపై మా ఎమ్మెల్యేలు నిరసనలు చేస్తే అరెస్టు చేసి కేసులు పెడతారా అని నిలదీశారు. గతంలో మేము చేసిన అనేక ఫిర్యాదులపై ఇప్పటివరకు స్పీకర్ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కల్వకుంట్ల రాజ్యాంగం చెల్లదు: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేల విలీనం లేఖపై ఎంపీ రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం చెల్లుతుందే గాని కల్వకుంట్ల రాజ్యాంగం చెల్లదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మల్కాజిగిరిలో గురువారం ఆయన పర్యటించిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ..ప్రగతిభవన్‌ను ముఖ్యమంత్రి అధికారికంగా ఉపయోగిస్తున్నప్పుడు కేటీఆర్ అక్కడ ఉండటమే తప్పన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ప్రగతిభవన్‌లో కేటీఆర్ విందుకు ఆహ్వానించడం అధికార దుర్వినియో గమేనన్నారు. కేసీఆర్‌కు 88 ఎమ్మెల్యే సీట్లనిచ్చి గెలిపించారని అయితే అభివృద్ధి కార్యక్రమాలపై కాకుండా ఆయన మాత్రం ఫిరాయింపులపై దృష్టి సారిస్తున్నాడన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 70 సంవత్సరాల్లో పలు ప్రభుత్వాలు ప్రతిపక్షాలు లేకుండా పాలన సాగించలేకపోయాయన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో కిషన్‌రెడ్డి పర్యటన

9న ప్రధానితో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం

సాక్షి, హైదరాబాద్: నేడు హైదరాబాద్‌కు వస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి జి.కిషన్‌రెడ్డి నాలుగు రోజులపాటు తెలుగు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా హైదరాబాద్‌కు వస్తున్న కిషన్‌రెడ్డికి భారీఎత్తున స్వాగతం పలికేందుకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనే కిషన్‌రెడ్డి 8న ఆయన స్వగ్రామమైన తిమ్మాపూర్‌లో తన మాతృమూర్తి ఆండాలమ్మకు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. అదేరోజు రాత్రి తిరుమలకు వెళ్లనున్నారు. 9వ తేదీన ప్రధాని నరేంద్రమోదీతో కలిసి తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుంటారు. అనంతరం అక్కడే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 10వ తేదీన అంబర్‌పేట, సనత్‌నగర్‌లో పాదయాత్రలో పాల్గొంటారు. అదేరోజు బీజేపీ పార్లమెంటరీ కోర్ కమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. 11వ తేదీన ఉదయం తిరిగి ఢిల్లీకి వెళతారు.

హుజూర్‌నగర్‌లో 200 మందిని పోటీలో పెడతాం: ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్: మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు ఈ నెల 7, 8 తేదీల్లో జరగనున్న నేపథ్యంలో జనరల్ స్థానాలలో బీసీలకు 50 శాతం స్థానాలను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. గురువారం బీసీ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో సుప్రీంకోర్టు తీర్పు సాకుగా చూపి బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గించారని ఆరోపించారు. దీనికి నిరసనగా హుజూర్‌నగర్ ఉప ఎన్నికలో 200 మంది బీసీ అభ్యర్థులను పోటీలో దింపుతామని, వారితో నామినేషన్‌లు దాఖలు చేయిస్తామని తెలిపారు. ఇక మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం డోకూర్ గ్రామంలోని బీసీ నాయకుడు ప్రేమ్‌కుమార్‌పై టీఆర్ఎస్ నాయకుడు రామకృష్ణారెడ్డి అనుచరులు దాడి చేసి హత్య చేయడాన్ని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని కృష్ణయ్య పేర్కొన్నారు. ఇలాంటి దాడులు బీసీలపైనే జరుగుతున్నాయని అన్నారు. దీనిని అరికట్టడానికి టీఆర్ఎస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో బీసీలు ఎదురుదాడులు చేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌లో చేరండి

తెలంగాణ సహా పలు రాష్ట్రాలను కోరిన కేంద్రం

సాక్షి, న్యూఢిల్లీ: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో మోదీ సర్కార్ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్-ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన పథకంలో చేరాల్సిందిగా తెలంగాణ సహా ఢిల్లీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ ఇటీవల ఆయా ప్రభుత్వాలకు లేఖలు రాశారు. ఈ పథకం లాభాలు దేశంలోని అన్ని వర్గాల పేదలకు అందాల్సి ఉందని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఆయుష్మాన్ భారత్‌లో చేరడం వల్ల రాష్ట్రాలకు వైద్యం రంగంలో కొత్త సాంకేతికత, వనరులు, ఆర్థికంగా నిధులు సమకూరుతాయని, ఈ విషయంలో సమాఖ్య స్ఫూర్తితో కేంద్రం సహకరిస్తుందన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 3.5 కోట్ల మందికి ఈ-కార్డులు జారీ చేశామని, వీరిలో 27.28 లక్షల మంది వైద్య సేవలు పొందుతున్నారని వివరించారు.

ఎవరు పార్టీలో ఉంటారో..: విజయశాంతి

సాక్షి, హైదరాబాద్: వేసే ఓట్లు ఏమౌతున్నాయో, ఓట్లు వేశాక గెలిచే అభ్యర్థులు ఎటు పోతారో అర్థం కాని అయోమయ పరిస్థితుల్లో తెలంగాణ ప్రజానీకం సతమతమవుతూ ఉందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ విజయశాంతి పేర్కొన్నారు. గెలిచాక ఈ అభ్యర్థి మన పార్టీలో ఉంటారా..? అనే కార్యకర్తల ఆవేదనకు సమాధానం చెప్పలేని స్థితిలో తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

'హస్త'వ్యస్తం!

- తొలుత మండలి ఖాళీ.. ఇప్పుడు శాసనసభలో ప్రతిపక్ష హోదా గల్లంతు
- మండలిలో విలీనం తర్వాత సరైన చర్యలు చేపట్టని కాంగ్రెస్
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీలో స్థైర్యం నింపేవారే కరువు
- పంచాయతీ ఎన్నికలనూ పట్టించుకోని వైనం
- పార్టీ మారేవారిని గుర్తించి బుజ్జగించడంలోనూ విఫలం
- ఒక్కొక్కరుగా చేజారుతున్నా చేష్టలుడిగి చూసిన నాయకత్వం
- అంతా అయిపోయాక కోర్టుకెళతామని వెల్లడి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దినదిన గండం.. నూరేళ్ల ఆయుష్షుగా మారింది. బలహీన నాయకత్వం.. సమన్వయం లేకపోవడం.. కొత్త తరాన్ని పాత నాయకత్వం ఎదగనీయకపోవడం వంటి కారణాలు ఓ వైపు, పట్టింపు లేని ధోరణి.. పలుకరించే నేతలు కరువైపోవడం వంటివి మరోవైపు వెరసి పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దీంతో పార్టీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి 19 మంది ఎమ్మెల్యేలు గెలవగా.. వారిలో 12 మంది అధికార పార్టీ కండువాలు కప్పుకోవడంతో శాసనసభలో కాంగ్రెస్ ప్రతిపక్ష హోదా గల్లంతైంది. శాసనమండలి విలీనం తర్వాత శాసనసభ విలీనం దిశగా టీఆర్ఎస్ పావులు కదుపుతున్నా, ఢిల్లీ అధినాయకత్వం చూసీచూడనట్లే వ్యవహరించడం, లోక్‌సభ ఎన్నికల వ్యవహారాల్లో పార్టీ సీనియర్లు బిజీగా ఉండటంతో గతంలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ పార్టీ కేవలం ఆరుగురు సభ్యులకే పరిమితం కావాల్సిన అగత్యం ఏర్పడింది. ఇందులోనూ ఎందరు ఉంటారో, ఎందరు పార్టీ వీడతారో తెలియని అయోమయంలో కాంగ్రెస్ కొట్టుమిట్టాడుతోంది.

పంచాయతీ నుంచి ఇంతే...

శాసనసభ ఎన్నికల అనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లోనూ గ్రామస్థాయి నేతలను పట్టించుకున్న నాథుడే లేడు. దీంతో మరికొందరు కార్యకర్తల ఒత్తిడితో పార్టీలు మారారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అధినేతలు బిజీగా ఉండటం, ఎమ్మెల్యేలకు వారి అపాయింట్‌మెంట్‌లే దొరక్కపోవడంతో ఒక్కొక్కరుగా ఎమ్మెల్యేలు చేజారిపోయారు. కొత్త జిల్లాలకు డీసీసీ అధ్యక్షుల నియామకాల్లో సమన్వయం లేకపోవడంతో కొందరు ఎమ్మెల్యేలు అలిగారు. వారిని బుజ్జగించే ప్రయత్నాలు లేకపోవడంతో రేగ కాంతారావు పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఎంపీ ఎన్నికల్లో తన కుమారుడికి బదులుగా టీఆర్ఎస్ నుంచి వచ్చిన విశ్వేశ్వర్‌రెడ్డికి టికెట్ ఇవ్వడంతో సబితా ఇంద్రారెడ్డి పార్టీ మారారు. కొందరు ఎస్టీ ఎమ్మెల్యేలు పార్టీ మారే అవకాశం ఉందని సంకేతాలు ఉన్నప్పటికీ, వారితో చర్చించి ఆపడంలో పార్టీ పూర్తిగా విఫలమైంది. జాజాల సురేందర్, చిరుమర్తి లింగయ్య వంటి వారు పార్టీ మారుతున్నా, వారి ఇంటికి వెళ్లి బుజ్జిగించిన యత్నాలేవీ చేయలేదు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌లోని మొత్తం 19 మంది ఎమ్మెల్యేల్లో సబితాఇంద్రారెడ్డి (మహేశ్వరం), రేగ కాంతారావు (పినపాక), కందాల ఉపేందర్‌రెడ్డి (పాలేరు), హరిప్రియ (ఇల్లందు), వనమా వెంకటేశ్వరరావు (కొత్తగూడెం), చిరుమర్తి లింగయ్య (నకిరేకల్), దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి (ఎల్బీ నగర్), ఆత్రం సక్కు (ఆసిఫాబాద్), జాజాల సురేందర్ (ఎల్లారెడ్డి), బీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్), గండ్ర వెంకటరమణారెడ్డి (భూపాలపల్లి) టీఆర్ఎస్‌లో చేరనున్నట్లు ప్రకటించారు. తాజాగా శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కూడా ఈ జాబితాలో చేరడంతో మొత్తం 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరినట్లయింది. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నల్లగొండ నుంచి ఎంపీగా గెలుపొందడంతో ఆయన హుజూర్‌నగర్ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ప్రస్తుతం కాంగ్రెస్‌లో ఆరుగురు ఎమ్మెల్యేలు మాత్రమే మిగిలారు. వారిలో భట్టి విక్రమార్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, జగ్గారెడ్డి, సీతక్క, పోడెం వీరయ్య

ఉన్నారు. టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ పార్టీ విలీనం పూర్తయిన నేపథ్యంలో వీరిలో ఎంతమంది ఉంటారో అనే చర్చ జరుగుతోంది. ఒకట్రెండు రోజుల్లో మరో ఇద్దరు ఎమ్మెల్యేలు పార్టీకి ఝలక్ ఇచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదని గాంధీ భవన్ నేతలే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.

చివరి నిమిషంలో కోర్టుకు..

ఎమ్మెల్సీలు ఆకుల లలిత, సంతోష్ పార్టీ మారి విలీన ప్రక్రియకు పూనుకున్నా, అప్పట్లోనే పీసీసీ నేతలు దాన్ని పలు వేదికలపై ప్రశ్నించినా, కోర్టులో సవాల్ చేయలేదు. ఇక ఆత్రం సక్కు, రేగ కాంతారావు పార్టీ మారిన సమయంలో కేవలం అసెంబ్లీ ముందు నిరసనలకు దిగడం తప్ప న్యాయపరమైన ప్రక్రియను ప్రారంభించడంలో జాప్యం చేసింది. చివరి నిమిషంలో హైకోర్టును ఆశ్రయించినా, జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇప్పుడు మొత్తానికే ఎసరు రావడంతో మళ్లీ కోర్టులను ఆశ్రయిస్తామని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. మరి ఇది ఏ మేరకు ఫలితాన్ని ఇస్తుందో చూడాలి.

ఎన్నో కారణాలు...

కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలన్నట్టు.. కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాను సైతం కోల్పోవడానికి అనేక కారణాలున్నాయి. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ముందస్తు శాసనసభ ఎన్నికల సందర్భంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో లోపం స్పష్టంగా కనిపించింది. టికెట్ల కేటాయింపుల మొదలు, పొత్తులు, ప్రచార వ్యూహం లేక ఎన్నికల్లో బొక్కాబోర్లా పడింది. ఘోర ఓటమితో తీవ్ర నైరాశ్యంలో ఉన్న కేడర్‌లో నైతిక స్థైర్యం నింపే చర్యలేవీ టీపీసీసీ చేపట్టలేదు. ఓటమికి కారణాలేమిటో శాస్త్రీయంగా అధ్యయనం చేయలేదు. ఇక పార్టీ మనుగడ కష్టమన్న అభిప్రాయంతో ఉన్న నేతలను టీఆర్ఎస్ అక్కున చేర్చుకుంది. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఆకుల లలిత, టి.సంతోష్‌కుమార్ పార్టీ మారారు. తర్వాత ఎమ్మెల్సీ ప్రభాకర్‌రావు, కె.దామోదర్‌రెడ్డిలతో కలిసి శాసనమండలి పక్షాన్ని విలీనం చేయాలని మండలి చైర్మన్‌ను కలిసే వరకూ టీపీసీసీ పసిగట్టలేకపోయింది. దీనిపై తేరుకుని విలీనంపై ప్రజాక్షేత్రంలో పోరాడే సమయానికే కాంగ్రెస్ పక్షాన్ని టీఆర్ఎస్‌లో విలీనం చేస్తున్నట్టు ప్రకటన వచ్చేసింది. దీంతో శాసనమండలిలో షబ్బీర్ అలీ, పొంగులేటి సుధాకర్‌రెడ్డి మాత్రమే మిగలగా.. వారి పదవీ కాలం కూడా మార్చితో ముగిసింది. అనంతరం జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టి.జీవన్‌రెడ్డి గెలుపొందడంతో ప్రస్తుతం మండలిలో ఒక్క సభ్యుడే కాంగ్రెస్‌కు మిగిలారు. ఇక మండలిలో వ్యూహాన్నే శాసనసభలోనూ టీఆర్ఎస్ అమలు చేస్తుందని తెలిసినప్పటికీ, పార్టీ నాయకత్వం తగిన విధంగా వ్యవహరించడంలో విఫలమైంది.

రెవెన్యూపై సీఎం ఫోకస్

- వచ్చేవారం కలెక్టర్ల కాన్ఫరెన్స్
- భూరికార్డుల ప్రక్షాళనే ప్రధాన ఏజెండా

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల క్రతువు పూర్తికావడంతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు పాలనా వ్యవహారాలపై దృష్టి సారించారు. రాష్ట్రంలో వివిధ ఎన్నికలు జరుగుతుండటంతో గత 9 నెలలుగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంది. శనివారంతో ఈ కోడ్ ముగిసిపోతుండటంతో పరిపాలనకు పదునుపెట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది. వచ్చేవారం ఆయన కలెక్టర్లతో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ముఖ్యమంత్రిగా రెండోసారి పగ్గాలు చేపట్టిన అనంతరం జరుగుతున్న తొలి కలెక్టర్ల కాన్ఫరెన్స్ ఇది. ఈ సమావేశంలో రెవెన్యూ సంబంధిత అంశాలే ప్రధాన ఏజెండా కానున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో మ్యూటేషన్లు, డిజిటల్ సంతకాలు, భూ రికార్డుల ప్రక్షాళన పురోగతిపై చర్చించే అవకాశం ఉంది. రెవెన్యూ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తానని కేసీఆర్.. లోక్‌సభ ఎన్నికలప్పుడు ఆదిలాబాద్ జిల్లాకు చెందిన శరత్ అనే రైతుతో ఫోన్‌లో చెప్పిన విషయం తెలిసిందే. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో సంస్కరణలు తెస్తామని, వీటిని జూన్‌లో మొదలు పెడతామని ప్రకటించారు. స్థానిక సంస్థల కోడ్ కూడా రేపటితో ముగియనుండటంతో పూర్తిస్థాయిలో పాలనా వ్యవహారాలపై ఫోకస్ పెట్టాలని సీఎం భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ రికార్డుల నవీకరణలో జాప్యం, ధరణి వెబ్‌సైట్‌లో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు, మ్యూటేషన్లు, పాస్‌పుస్తకాల జారీ పెండింగ్‌పై స్పష్టమైన వివరాలు పంపాలని భూ పరిపాలనా ప్రధాన కమిషనర్(సీసీఎల్ఏ) కార్యాలయం కలెక్టర్లను ఆదేశించింది. మరోవైపు కొత్త రెవెన్యూ చట్టం తీసుకురావాలని భావిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్.. ఈ సమావేశం అనంతరం తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. చట్టంలో పొందుపరచాల్సిన అంశాలు, రెవెన్యూ శాఖ రద్దు, విలీనం, సంస్కరణలు ఇతరత్రా అంశాలపై కీలక అడుగు వేసే వీలుంది.

4.56 లక్షలు పెండింగ్

భూ రికార్డుల ప్రక్షాళన అనంతరం వివాదరహిత ఖాతాలకు కూడా ఇంకా పట్టాదార్ పాస్‌పుస్తకాలు జారీకాకపోవడంతో రైతాంగంలో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. 4.56 లక్షల ఖాతాలకు సంబంధించి తహసీల్దార్ల డిజిటల్ సంతకాలు కాకపోవడంతో పాస్‌పుస్తకాల జారీ నిలిచిపోయింది. ఇవేగాకుండా సెప్టెంబర్ అనంతరం క్రయ విక్రయాలు జరిగిన భూముల మ్యూటేషన్లు కూడా ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఎన్నికల కోడ్ ఒక కారణమైతే.. ధరణి వెబ్‌సైట్ పుణ్యమా అని రోజుకో ఆంక్షతో రికార్డుల అప్‌డేషన్ ముందుకు సాగడంలేదు. మరోవైపు వివాదాస్పద/అభ్యంతరకర భూముల జాబితా(పార్ట్-బీ)లో చేర్చిన భూముల విషయంలో ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టమైన మార్గదర్శకాలు వెలువరించకపోవడంతో రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సమీక్ష అనంతరమైనా.. వీటికి మోక్షం కలుగుతుందేమో వేచి చూడాలి.

భూపతిరెడ్డి కాంగ్రెస్ వ్యక్తే

- హైకోర్టులో మండలి తరపున అదనపు ఏజీ వాదన
- నేడు యాదవరెడ్డి, నాయక్‌ల కేసుల విచారణ

సాక్షి, హైదరాబాద్: ముగ్గురు ఎమ్మెల్సీలపై అనర్హత వేటుకు సంబంధించిన రికార్డులు, వీడియోలను శాసనమండలి హైకోర్టుకు నివేదించింది. గతంలో హైకోర్టు ఆదేశించిన మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ల ధర్మాసనానికి వీటిని మండలి తరపు న్యాయవాది అందజేశారు. మండలి చైర్మన్ తమపై ఏకపక్షంగా అనర్హత వేటు వేశారని భూపతిరెడ్డి, కె.యాదవరెడ్డి, ఎస్.రాములు నాయక్ వేర్వేరుగా దాఖలు చేసిన వ్యాజ్యాలు గురువారం ధర్మాసనం విచారించింది. భూపతిరెడ్డిని టీఆర్ఎస్ తరపున ఎమ్మెల్సీగా నామినేట్ చేశారని, కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిగా పని చేయడం వల్లే ఆయనను ఎమ్మెల్సీగా అనర్హుడిని చేస్తూ మండలి చైర్మన్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగబద్ధమేనని మండలి తరపున అదనపు అడ్వొకేట్ జనరల్ జె.రామచంద్రరావు వాదించారు. భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని చెబుతున్నారని, మీ వద్ద ఉన్న ఆధారాల గురించి చెప్పాలని ధర్మాసనం కోరింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిజామాబాద్ రూరల్ స్థానం నుంచి భూపతిరెడ్డి పోటీచేసి ఓడిపోయారని, ఈ విషయాన్ని ఆయనే స్వయంగా తన కౌంటర్ వ్యాజ్యంలో పేర్కొన్నారని రామచంద్రరావు బదులిచ్చారు. ఢిల్లీలో సోనియా, రాహుల్ గాంధీలు భూపతిరెడ్డి కలిశారని, కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారని, వీటికి సంబంధించి పోస్టర్లు ఉన్నాయని, పత్రికల్లో కథనాలు వచ్చాయన్నారు. భూపతిరెడ్డి తన వ్యాజ్యంలో రాజ్యాంగంలోని 8వ పేరాను ప్రశ్నించడంపై కేంద్రం తరపు న్యాయవాది వాదిస్తూ.. సభ్యుల అనర్హత అంశంపై నిర్ణయం తీసుకునే అధికారం మండలి చైర్మన్‌కు ఉంటుందన్నారు. ఈ అంశంపై గతంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులను ఉదహరించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఇప్పటివరకూ రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ 6,7 పేరాలపై ధర్మాసనాలు సమీక్షించాయని, ఇప్పుడే తొలిసారి అదే షెడ్యూల్‌లోని పేరా 8ని సవాల్ చేయడం జరిగిందన్నారు. పేరా 8కి ఉన్న రాజ్యాంగబద్ధతపై లేవనెత్తిన అంశాలకు 10న జరిగే విచారణ సమయంలో వివరణివ్వాలని కేంద్రం తరపు న్యాయవాదిని ఆదేశించింది. మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్సీలు యాదవరెడ్డి, రాములు నాయక్‌ల కేసులపై శుక్రవారం విచారిస్తామని ధర్మాసనం ప్రకటించింది.

పరిషత్ పీఠాలు ఎవరివో తేలేది నేడే

▶ మొదటి పేజీ తరువాయి

మండల ఎంపీడీవోను పర్యవేక్షణ అధికారిగా నియమించారు. ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేస్తారు. సాయంత్రం 5 గంటల్లోగా ఎంపీపీ కోఆప్టెడ్, అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు పూర్తికానున్నాయి. ఎంపీపీ కోఆప్టెడ్, అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల కోసం ఉద్దేశించిన ప్రత్యేక సమావేశం శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమవుతుంది. తొలుత కోఆప్టెడ్ సభ్యుల ఎన్నిక నిర్వహిస్తారు. ఇందుకోసం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఒకే నామినేషన్ దాఖలైతే ఆ అభ్యర్థి ఎన్నికైనట్టు ప్రకటిస్తారు. ఒకటికి మించి నామినేషన్లు వస్తే మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్వహించే ప్రత్యేక సమావేశంలో ఎన్నిక నిర్వహిస్తారు. ఇది ముగిసిన తర్వాత మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ అధ్యక్ష ఎన్నిక ఉంటుంది. అనంతరం ఎంపీపీ ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక జరుపుతారు. ఈ ఎన్నికలన్నీ కోరం ఉంటేనే నిర్వహిస్తారు. సభ్యుల్లో కనీసం సగం మంది హాజరైతేనే వీటిని నిర్వహిస్తారు. పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లను తెలుగు అక్షరమాల ప్రకారం పిలిచి చేతులు ఎత్తే పద్ధతిలో సభ్యులతో ఓట్లు వేయిస్తారు. ఎక్కువ ఓట్లు వచ్చినవారిని ఎన్నికైనట్టుగా ప్రిసైడింగ్ అధికారి ప్రకటిస్తారు. ఒకవేళ బరిలో ఉన్నవారందరికీ సమానమైన ఓట్లు వస్తే లాటరీ పద్ధతిలో విజేతను ప్రకటిస్తారు. శనివారం జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలు కూడా ఇదే తరహాలో నిర్వహిస్తారు.

కోఆప్టెడ్ పూర్తి కాకపోతే అధ్యక్ష ఎన్నికలు ఉండవు...

ఒకవేళ ఏదైనా కారణంతో కోఆప్టెడ్ సభ్యుల ఎన్నిక పూర్తి కాకపోతే ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు జరగవు. ఈ విషయాన్ని ఎస్ఈసీకి తెలియజేస్తే ఈ ఎన్నికల నిర్వహణకు మరో తేదీని ప్రకటిస్తుంది. కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు రాజకీయ పార్టీలు విప్ జారీ చేసే అవకాశం లేదు. అయితే కోఆప్టెడ్ సభ్యుల ఎన్నిక పూర్తయి ఎంపీపీ పదవులకు ఎన

సాక్షి సెంట్రల్ డెస్క్

నిను వీడని నీరును నేను..

ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించడం.. నేరం చేసి పరారవడం.. చాలా క్రైమ్‌సీన్స్‌లో మనకిది కామనే.. ఇలాంటి చాలా సమస్యలకు ఈ వాటర్ గన్ చెక్ పెడుతుంది అని చెబుతున్నారు బ్రిటన్‌లోని స్టఫోర్డ్ షైర్ పోలీసులు.. ఈ వారాంతం నుంచి వారు అమల్లోకి తెస్తున్న ఈ హైటెక్ వాటర్ పిస్టల్స్ బారి నుంచి తప్పించుకోవడం నేరగాళ్లకు అసాధ్యమంటున్నారు. ఇక్కడ పోలీసులు చేయాల్సిందల్లా.. పారిపోతున్న నిందితుడిపై వాటర్ గన్‌తో నీళ్లు స్ప్రే చేయడమే. ఒకవేళ నిందితులు అక్కడ మిస్ అయినా.. తర్వాత ఆ నీళ్ల ఆధారంగానే నేరాన్ని చేసిన నేరస్తుడిని పట్టుకోవచ్చని చెబుతున్నారు. ఎందుకంటే.. ఇందులో ఉండే స్మార్ట్ వాటర్(ప్రత్యేకమైన ద్రవ పదార్థం) ఒక్కసారి వాళ్ల బట్టలు, శరీరం, కేశాలు, బైక్, కారు ఇలా దేనిపై పడ్డా.. వారిని నీడలా వెంటాడుతుందట.. అదెలాగో..చూద్దామా..

- ప్రతి వాటర్ పిస్టల్‌లో బులెట్ల తరహాలో స్మార్ట్ వాటర్‌తో కూడిన క్యాన్ ఉంటుంది. దానికో ప్రత్యేకమైన ఫోరెన్సిక్ కోడ్ ఉంటుంది. ఈ క్యాన్ ఒక్కసారి మాత్రమే పనిచేస్తుంది.. దాదాపు 30 అడుగుల దూరం నుంచి నీటిని చిమ్మగలదు.. అంటే.. ఉదాహరణకు పంజగుట్టలో నేరం జరిగింది.. నేరగాడు పారిపోతున్నాడు.. అక్కడ పోలీసు వాటర్ పిస్టల్‌తో అతని వెంట పరిగెడుతూ స్ప్రే చేశాడు.. అతడి మొహం సరిగా కనిపించలేదు.. పారిపోయాడు..
- ఓకే పారిపోయాడు.. మరిప్పుడు గుర్తించడం ఎలా? సాధారణంగా తర్వాత రోడ్లపై విస్తృత తనిఖీలు లేదా అనుమానితులను గుర్తించడం వంటివి జరుగుతుంటాయి కదా.. స్మార్ట్ వాటర్ ఎఫెక్ట్ అప్పుడు తెలుస్తుంది.. ఎందుకంటే.. ఇది మామూలు కళ్లకు కనిపించదు.. యూవీ లైట్ అనుమానితులపై వేస్తే.. ఇలా ఆ స్మార్ట్ వాటర్ మెరుస్తూ కనిపిస్తుంది.. ఈ మచ్చలు ఎన్ని రోజులు ఉంటాయో తెలుసా? ఏకంగా 3 నెలల వరకూ.. చెరిపేద్దామంటే.. చెరగదట. అంటే కొంచెం లేటైనా.. లాఠీ దెబ్బలు తప్పవన్నమాట.
- ఇప్పుడిక నిపుణులు రంగంలోకి దిగుతారు.. ఎందుకంటే.. ప్రతి క్యాన్‌లో ఉన్న స్మార్ట్ వాటర్‌కు ఒక ప్రత్యేకమైన ఫోరెన్సిక్ కోడ్ ఉంటుంది.. ఈ కోడ్‌ను ఆయా క్యాన్ల కోడ్‌తో పోల్చి చూస్తారు.. అంటే.. పంజగుట్టలో వాడిన క్యాన్ కోడ్‌తో దీన్ని పోల్చి చూడటమన్నమాట.. సరిపోయిందనుకోండి.. ఆ కేసులో బుక్ చేస్తారు.. లేదూ.. ఇక్కడ వేరే కోడ్ వచ్చిందనుకోండి.. దాన్ని మళ్లీ చెక్ చేస్తారు.. అది ఏ మాదాపూర్‌లో ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనకు సంబంధించిన కేసుదైతే.. ఆ కేసు పెట్టి బుక్ చేస్తారు.. అదన్నమాట సంగతి..



ఇంటర్ బోర్డులో ఆగని తప్పిదాలు

- తప్పులతడకగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష హాల్‌టికెట్లు
- హాల్‌టికెట్లు రూపొందించడంలో సాఫ్ట్‌వేర్ సంస్థ పొరపాట్లు
- పని చేయని ఇంటర్మీడియట్ బోర్డు వెబ్‌సైట్
- డౌన్‌లోడ్ కాని రీవెరిఫికేషన్ జవాబు పత్రాలు
- కాల్‌సెంటర్ ఫోన్ కనెక్ట్ అయినా స్పందించని సిబ్బంది

సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియట్‌లో ఇంకా సాంకేతిక తప్పిదాలు ఆగట్లేదు. రోజుకో రకమైన సమస్యలు బయటకు వస్తూనే ఉన్నాయి. వార్షిక పరీక్షల ఫలితాల్లో సాంకేతిక తప్పిదాలతో విద్యార్థుల మార్కుల జాబితాల్లో అనేక తప్పులు ఇచ్చిన ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల హాల్‌టికెట్లలోనూ సాఫ్ట్‌వేర్ సంస్థ పొరపాట్లు చేసింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఒకే సబ్జెక్టులో పరీక్ష రాసే ఒకే విద్యార్థికి రెండు వేర్వేరు నంబర్లతో హాల్‌టికెట్లు జనరేట్ చేసి పంపారు. దీంతో ఆ విద్యార్థి గందరగోళంలో పడ్డారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తికి చెందిన న్యావనంది వినోద్ గతంలో కెమిస్ట్రీలో ఫెయిల్ అయ్యాడు. ప్రస్తుతం ఆ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నాడు. ఈనెల 12న ఆ పరీక్ష ఉంది. అయితే ఆ విద్యార్థికి ఒకే సబ్జెక్టుకు రెండు హాల్‌టికెట్లు పంపించారు. రెండు వేర్వేరు హాల్‌టికెట్ల నంబర్లతో వేర్వేరు పరీక్ష కేంద్రాలను కేటాయించారు. 1936316671 నంబర్‌తో ఒక హాల్‌టికెట్, 1936316509 నంబర్‌తో మరో హాల్‌టికెట్ పంపించారు. దీంతో ఏ హాల్‌టికెట్‌తో ఎక్కడ పరీక్ష రాయాలో అర్థం కాని స్థితిలో ఆ విద్యార్థి ఉన్నాడు. మరికొంత మంది విద్యార్థుల హాల్‌టికెట్లలో ఫొటోలు లేకుండా, ఇంకొంత మంది విద్యార్థులు హాల్‌టికెట్లలో ఫొటోలు ఉండి వివరాలు లేకుండా వచ్చినట్లు తెలిసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో బోర్డు హెల్ప్‌లైన్‌కు (040-24600110) ఫోన్ చేస్తే ఫోన్ కలవట్లేదని, ఒక వేళ కలిసినా ఎవరూ ఫోన్ లిఫ్ట్ చేయట్లేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

డౌన్‌లోడ్ కాని జవాబు పత్రాలు

రీవెరిఫికేషన్ జవాబు పత్రాలను డౌన్‌లోడ్ చేసుకునేందుకు, హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు బోర్డు వెబ్‌సైట్‌ను సంప్రదిస్తే అదీ పని చేయట్లేదు. వెబ్‌సైట్ ఓపెన్ కాకపోవడంతో వేల మంది విద్యార్థులు గురువారం తీవ్ర ఇబ్బందులు పడాల్సివచ్చింది. శుక్రవారం నుంచే పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరిస్థితుల్లో హాల్‌టికెట్లలో తప్పులు దొర్లడం, హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనలో పడ్డారు.

జిల్లాలకు అందని వొకేషనల్ మెటీరియల్

ఇంటర్మీడియట్ వొకేషనల్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ గురువారం రాత్రి వరకు జిల్లాలకు అందలేదు. శుక్రవారం ఉదయం 7 గంటలకు చీఫ్ సూపరింటెండెంట్లు తమ సిబ్బంది ఒకరిని డీఐఈవో/ఆర్ఐవో కార్యాలయాల దగ్గరికి పంపించి వొకేషనల్ కోర్సుల పరీక్షలకు సంబంధించిన డీ-ఫారమ్స్ తీసుకెళ్లాలని ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలు జారీ చేసింది. అయితే బోర్డు ఆదేశాలు బాగానే ఉన్నా.. డీఐఈవో కార్యాలయాలకు తమ కాలేజీల నుంచి వెళ్లాలంటే మూడు నాలుగు గంటలపాటు ప్రయాణం చేయాల్సినంత దూరంలో ఉన్న కాలేజీలు ఉన్నాయి. అలాంటి కాలేజీల్లో ఇబ్బందులు తప్పేలా లేవు. మరోవైపు హాల్ టికెట్లలో తప్పులు దొర్లితే చీఫ్ సూపరింటెండెంట్లు డీఐఈవోల దగ్గరకు వెళ్లి కరెక్షన్ చేయించుకోవాలని బోర్డు ఆదేశాలు జారీ చేసింది. అయితే వాటిల్లో హాల్‌టికెట్లు కరెక్షన్ చేస్తారు కానీ మాన్యువల్ బార్ కోడ్ షీట్లు వాడాల్సి ఉంటుంది. సాధారణంగా జెనరేట్ అయిన హాల్‌టికెట్ ప్రకారమే ఓఎంఆర్ బార్‌కోడ్ షీట్లను ముద్రించి పంపిస్తారు. హాల్‌టికెట్లలో కరెక్షన్ చేసినా, ముందుగా జెనరేట్ చేసి పంపిన ఓఎంఆర్ బార్‌కోడ్ షీట్లలో మార్పు చేసే వీలుండదు. అప్పుడు మాన్యువల్ బార్‌కోడ్ షీట్లను వినియోగిస్తారు. దీంతో పేపర్ వ్యాల్యుయేషన్ సమయంలో సమస్యలు వస్తాయి.

ఆర్థిక శాఖకు చేరిన మెట్రో ఫైలు

'ఎయిర్‌పోర్ట్' మెట్రోనిధుల సమీకరణపై ప్రభుత్వం కసరత్తు

సాక్షి, హైదరాబాద్: గచ్చిబౌలి-శంషాబాద్ మార్గంలో మెట్రో రెండోదశకు సంబంధించిన ఫైలు రాష్ట్ర ఆర్థిక శాఖకు చేరింది. ఈ మార్గానికి సంబంధించి ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధంచేసి.. రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ఈ రూట్లో 29 కిలోమీటర్ల మార్గంలో ప్రాజెక్టును ఏర్పాటుచేసేందుకు అవసరమైన సుమారు రూ.10 వేల కోట్ల నిధుల సేకరణ ఎలాగన్న అంశంపై రాష్ట్ర ఆర్థిక శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రాజెక్టు పూర్తికి హెచ్ఎంఆర్, టీఎస్ఐఐసీ, హెచ్ఎండీఏ తదితర విభాగాలతో ప్రత్యేకంగా స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుచేసిన విషయం విదితమే. ఈ మార్గాన్ని రాష్ట్ర ప్రభుత్వ నిధులతో చేపట్టాలా..లేక తొలిదశ తరహాలోనే పీపీపీ విధానంలో లేదా ఈపీసీ విధానంలో చేపట్టాలా అన్న అంశంపై త్వరలో స్పష్టత రానుంది. కాగా ప్రస్తుతం నాగోల్ నుంచి హైటెక్‌సిటీ వరకు మెట్రో రైలు అందుబాటులో ఉన్న విషయం విదితమే. అక్కడి నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి (ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ) మెట్రోను అనుసంధానించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

రాయదుర్గం-శంషాబాద్ రూట్ ఇలా..

రాయదుర్గం, బయోడైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ, తెలంగాణ పోలీస్ అకాడమీ, రాజేంద్రనగర్ మీదుగా శంషాబాద్ వరకు ఈ రైలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మార్గంలో బుద్వేల్ లేదా శంషాబాద్ ప్రాంతాల్లో 60 ఎకరాల స్థలాన్ని మెట్రో డిపో ఏర్పాటుకోసం కేటాయించనున్నారు. ఈ రూట్‌లో హైస్పీడ్ రైలును నడిపే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.

గేటు పడ్డప్పుడు దాటే ప్రయత్నం చేయొద్దు

ప్రజలకు దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ సూచన

సాక్షి, హైదరాబాద్: రైలు గేటు పడ్డప్పుడు ప్రజలు దాన్ని దాటే ప్రయత్నం చేయొద్దని దక్షిణ మధ్య రైల్వే జీఎం గజానన్ మాల్యా సూచించారు. కాపలాదారు ఉన్న లెవల్ క్రాసింగ్స్ వద్ద ఎవరైనా ఇలా దాటే ప్రయత్నం చేస్తే అక్కడి సిబ్బంది వారిలో చైతన్యం కల్పించే ప్రయత్నం చేయాలని, అలా దాటడం ప్రమాదకరమని సూచించే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 'ఇంటర్నేషనల్ లెవల్ క్రాసింగ్స్ అవేర్‌నెస్ డే' సందర్భంగా రైల్ నిలయంలో ఏర్పాటు చేసిన జోన్ స్థాయి ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రైల్వే లో భద్రత పరంగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన ప్రాంతాల్లో లెవల్ క్రాసింగ్స్ ముఖ్యమని నొక్కిచెప్పారు. లెవల్ క్రాసింగ్స్ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పరిమిత ఎత్తున సబ్‌వేలు, ఆర్‌యూబీ, ఆర్‌వోబీలను నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. దక్షిణ మధ్య రైల్వే చీఫ్ బ్రిడ్జి ఇంజనీర్ రామకృష్ణ మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 118 కాపలా లెవల్ క్రాసింగ్స్ తొలగించి సబ్‌వేలు, ఆర్‌యూబీ, ఆర్‌వోబీలను నిర్మించినట్టు వెల్లడించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 153 లెవల్ క్రాసింగ్స్ వద్ద అలాంటి ఏర్పాట్లు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పేర్కొన్నారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అధికారుల చేత జీఎం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ అర్జున్ ముండియా, చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజనీర్ ఆర్వీఎన్ శర్మతోపాటు అన్ని విభాగాల అధిపతులు, డీఆర్ఎంలు పాల్గొన్నారు.

అశోకా.. ఏందీ లెక్క!

పాసైన విద్యార్థుల విషయంలో రోజుకో లెక్క • ఇంటర్మీడియట్ బోర్డు తీరుతో గందరగోళం

సాక్షి, హైదరాబాద్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో తప్పులతో గందరగోళం సృష్టించిన ఇంటర్మీడియట్ బోర్డు రీవెరిఫికేషన్ లెక్కల్లోనూ పొరపాట్లు చేసింది. రీవెరిఫికేషన్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థుల సంఖ్య విషయంలో ఇంటర్మీడియట్ బోర్డు రోజుకో లెక్క చెబుతోంది. ఇటీవల బోర్డు జారీ చేసిన అధికారిక ప్రకటనలో 1,137 మంది విద్యార్థులు అంతకుముందు ఫెయిల్ అయినా రీవెరిఫికేషన్‌లో వారంతా ఉత్తీర్ణులైనట్లు బోర్డు ప్రకటించింది. ఆ తర్వాత 2 రోజులకే బోర్డు కార్యదర్శి అశోక్ స్వయంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 1,155 మంది ఉత్తీర్ణులయ్యారని వెల్లడించారు. ఇప్పుడు తాజాగా గురువారం హైకోర్టుకు ఇచ్చిన లెక్కల్లో 1183 మంది రీవెరిఫికేషన్‌తో ఉత్తీర్ణులయ్యారని వెల్లడించింది. దీంతో అసలు ఎంత మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు? ఎంతమంది నిజంగా ఫెయిలయ్యారు? సాంకేతిక సమస్యలతో నష్టపోయిన విద్యార్థులు ఎంతమంది? ఫెయిల్ అయిన విద్యార్థుల్లో మార్కులు పెరిగిన విద్యార్థులు ఎంత మంది అన్న విషయంలో తీవ్ర గందరగోళం నెలకొంది.

ఒక్కోసారి ఒక్కో రకంగా..

విద్యార్థులకు సంబంధించిన వివరాల విషయంలో ఒక్కోసారి ఒక్కో రకంగా వివరాలను ప్రకటిస్తూ బోర్డు గందరగోళానికి గురి చేస్తోంది. రీవెరిఫికేషన్‌కు సంబంధించి మే 27న బోర్డు జారీ చేసిన ప్రకటనలో 1,137 మంది ఉత్తీర్ణులైనట్టు పేర్కొన్న బోర్డు కార్యదర్శి అశోక్, మరో 19,788 జవాబు పత్రాల స్కానింగ్, అప్‌లోడ్ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇక ఈనెల 4వ తేదీ నాటి విలేకరుల సమావేశంలో 1,155 మంది పాసయ్యారని పేర్కొన్న ఆయన మరో 800 మంది జవాబు పత్రాలు రీవెరిఫికేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. కానీ బోర్డు వెబ్‌సైట్‌లో మాత్రం 8 వేల మంది జవాబు పత్రాల స్కానింగ్ జరగాల్సి ఉందని పొందుపరిచిన బోర్డు, ఆ తర్వాత ఆ వివరాలను తొలగించింది. ప్రస్తుతం అసలు వెబ్‌సైటే పని చేయకుండాపోయింది. మరోవైపు గురువారం హైకోర్టుకు ఇచ్చిన నివేదికలో మాత్రం 1,183 మంది పాసయ్యారని పేర్కొనడంతో ఇంటర్ బోర్డు చెబుతున్న లెక్కలపై ప్రజల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.

ఏపీ న్యూస్

రబీ నుంచే వైఎస్సార్ రైతు భరోసా!

- నేరుగా రైతు ఖాతాల్లోకే రూ. 12,500 సాయం
- అక్టోబర్ 15 నుంచి ప్రారంభం
- మొత్తం సాయం రూ. 13,125 కోట్లు
- వ్యవసాయ శాఖను స్వయంగా పర్యవేక్షిస్తా
- వ్యవసాయ, అనుబంధ రంగాల సమీక్షలో సీఎం జగన్

సాక్షి, అమరావతి: రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని తన నిర్ణయాల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నవరత్నాలలో భాగమైన వైఎస్సార్ రైతు భరోసా అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేసింది. వ్యవసాయం, అనుబంధ రంగాల తొలి సమీక్ష సమావేశం గురువారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలోని క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రతి రైతు కుటుంబం చేతికి నేరుగా రూ. 12,500లు పెట్టుబడి సహాయం అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వైఎస్సార్ రైతు భరోసా కింద రూ. 13,125 కోట్లు రైతులకు ప్రభుత్వం అందించనుంది. సమీక్ష సందర్భంగా రైతులకు ఏమేం చేయాలో అధికారులకు సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రణాళికలో రైతులకు ఇచ్చిన హామీలన్నింటినీ తు.చ. తప్పకుండా అమలు చేయాలని, ఇందులో మరో మాటకు తావులేదని అధికారులకు స్పష్టం చేశారు. వచ్చే రబీ నుంచే పెట్టుబడి సాయం రైతులకు అందించనున్నారు. ప్రభుత్వమే రైతుల తరపున పంటల బీమా ప్రీమియాన్ని చెల్లిస్తుందని తెలిపారు.

పంటల బీమా ప్రీమియం చెల్లిస్తాం..

గత ఐదేళ్లుగా కునారిల్లుతున్న రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకునేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చర్యలు చేపట్టారు. ప్రభుత్వమే పంటల బీమా ప్రీమియాన్ని పూర్తిగా చెల్లిస్తుందని, రైతులపై ఎటువంటి భారం ఉండబోదని చెప్పారు. సకాలంలో రైతులకు పంట పరిహారం ఇప్పించేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు.

అక్టోబర్ నుంచే రైతు భరోసా సాయం

వైఎస్సార్ రైతు భరోసా పథకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబానికి నాలుగేళ్ల పాటు రూ. 12,500 చొప్పున అందిస్తామన్న పెట్టుబడి సాయాన్ని ఈ ఏడాది రబీ నుంచే పెద్దఎత్తున అమలు చేయనున్నట్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వచ్చే ఏడాది జూన్‌లో ప్రారంభమయ్యే ఖరీఫ్ నుంచి ఈ సాయాన్ని అందించాల్సి ఉంది. దీనికి బదులుగా అక్టోబర్ 15 నుంచి పెట్టుబడి సాయం అందుతుంది. సుమారు రూ. 13,125 కోట్లను రైతులకు పెట్టుబడి సాయంగా అందించనున్నారు. ఈ మొత్తాన్ని నేరుగా రైతుల ఖాతాలకు జమ అయ్యేలా చూడాలన్నారు.

కౌలు రైతులకూ సాయం..

కౌలు రైతులకూ పెట్టుబడి సాయం అందించేలా ఏర్పాట్లు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించారు. భూ యజమానులకు ఎటువంటి నష్టం లేకుండా కౌలు రైతులకు సాయం అందిస్తామన్నారు. 11 నెలల కాలానికి కౌలు రైతులకు స్టాంప్ పేపర్ తరహాలో కార్డు ఇచ్చే ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ విషయంలో భూ యజమానుల భయాందోళనలను పోగొట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని, అవసరమైతే చట్టపరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. కౌలు రైతులకు కూడా ప్రభుత్వ రాయితీలు, ప్రయోజనాలు సరైన రీతిలో అందేలా చర్యలు చేపట్టాలని, వారికి గుర్తింపు, ప్రభుత్వ భరోసా కల్పించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఇవీ ముఖ్య నిర్ణయాలు

- అక్టోబర్ 15 నుంచి రైతులకు రూ. 12,500 చొప్పున పెట్టుబడి సాయం
- పంటల బీమా ప్రీమియం చెల్లింపు, వడ్డీలేని రుణాలు ఇచ్చే ఏర్పాటు
- కౌలు రైతులకు సాయం, 11 నెలల కాలానికి ప్రత్యేక కార్డు
- రూ. 3 వేల కోట్లతో మార్కెట్ స్థిరీకరణ నిధి ఏర్పాటు
- విపత్తులు ఎదుర్కోవడానికి రూ. 4 వేల కోట్లతో నిధి
- రేషన్ బియ్యంతో పాటుమరో 6 రకాల వస్తువులు
- వ్యవసాయం దశ, దిశ నిర్దేశానికి వ్యవసాయ కమిషన్ ఏర్పాటు
- అసెంబ్లీ నియోజకవర్గాల్లో శీతల గిడ్డంగులు, వేర్‌హౌస్‌లు

పూర్తిస్థాయి మంత్రి మండలే!

- రేపే రాష్ట్ర మంత్రివర్గం ఏర్పాటు
- ఒకేసారి 25 మంది మంత్రులుగా ప్రమాణం
- మంత్రివర్గ ఏర్పాటుపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముమ్మర కసరత్తు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతానికిపైగా మంత్రి పదవులు

సాక్షి, అమరావతి: సుపరిపాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన మంత్రివర్గం ఏర్పాటుకు కసరత్తు ముమ్మరం చేశారు. ఎన్నికల్లో అఖండ విజయంతో రాజకీయ విప్లవం సృష్టించిన ఆయన పరిపాలనలోనూ తనదైన ముద్ర వేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ఉద్యుక్తులయ్యారు. రాష్ట్రంలో నవయుగానికి నాంది పలుకుతూ పరిపాలన ప్రారంభించిన జగన్‌మోహన్‌రెడ్డి తన మంత్రివర్గ ఏర్పాటులోనూ అదే పంథా అనుసరిస్తున్నారు. 'మా ప్రభుత్వంలో అన్ని పదవుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతం పదవులు కేటాయిస్తాం''అని ఎన్నికల ముందు నిర్వహించిన బీసీ గర్జనలో జగన్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు తన మంత్రివర్గం ఏర్పాటు నుంచే శ్రీకారం చుట్టాలని ఆయన నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతానికి పైగా మంత్రి పదవులు ఇవ్వాలని జగన్ సంకల్పించడం ద్వారా రాష్ట్రంలో సామాజిక విప్లవానికి పునాది పడనుందని విశ్లేషకులు చెబుతున్నారు. రాష్ట్ర మంత్రి మండలి ఏర్పాటులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనదైన ముద్ర వేయనున్నారు. ఒకేసారి పూర్తిస్థాయి మంత్రి మండలిని ఏర్పాటు చేస్తారని విశ్వసనీయ వర్గాల సమాచారం. 25 మంది మంత్రులతో శనివారం మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈవిధంగా ఒకేసారి పూర్తిస్థాయి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్రంలో ఇదే తొలిసారి కానుండటం విశేషం. 25 మంది మంత్రుల్లో 12 మంది వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఉంటారని విశ్వసనీయ వర్గాల సమాచారం. తదనంతరం కూడా ప్రభుత్వ పరంగా వివిధ పదవుల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతానికి పైగా కేటాయించాలని జగన్ విధాన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే.

సామాజిక, ప్రాంతీయ సమతౌల్యం

మంత్రి మండలి ఏర్పాటులో సామాజిక, ప్రాంతీయ సమతౌల్యం కచ్చితంగా పాటించాలని వైఎస్ జగన్ భావిస్తున్నారు. ఎస్సీ మాల, మాదిక సామాజిక వర్గాలు, బీసీ ఎమ్మెల్యేల నుంచి వివిధ సామాజిక వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించనున్నారు. ఇతర సామాజిక వర్గాలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పిస్తూ మంత్రి మండలి కూర్పు ఉండేలా జగన్ కసరత్తు చేస్తున్నారు. శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు అన్ని జిల్లాలూ వైఎస్సార్‌సీపీకి అఖండ మెజార్టీతో పట్టం కట్టాయి. అందుకు తగ్గట్టుగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా తన మంత్రి మండలి ఉండాలని జగన్ యోచిస్తున్నారు. మంత్రి పదవుల కేటాయింపులో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అక్కడి సామాజిక వర్గ సమీకరణలను పరిగణనలోకి తీసుకోనున్నారు. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు, ప్రకాశం-నెల్లూరు, రాయలసీమ జిల్లాలు యూనిట్‌గా మంత్రి మండలి కూర్పు ఉంటుందని భావిస్తున్నారు. పార్లమెంట్ నియోజక వర్గాలను జిల్లాలుగా చేస్తామని వైఎస్సార్‌సీపీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అందుకు తగ్గట్లుగానే మంత్రివర్గం ఏర్పాటులోనూ రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలన్నది జగన్ ఉద్దేశమని తెలుస్తోంది.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

Continental Hospitals, a part of IHH Healthcare, a leading premium integrated healthcare provider is looking for Nursing Professionals to join their state-of-the-art NABH & JCI accredited facility at Gachibowli, Hyderabad.

Sr. Staff Nurse - OT, ICU & Emergency
Nursing Graduates (BSc/MSc) with 2+ Years of experience in respective areas. Work Experience in a Hospital which is NABH / JCI accredited would be an added advantage.

Staff Nurse - Wards
Fresh Nursing Graduates (BSc / MSc) with Good Academic Background and valid registration a must.

Infection Control Nurses
Nursing Graduate (BSc / MSc) with 4+ Years of experience in a NABH / JCI accredited Hospital would be preferred.

Candidates desirous of pursuing a career with us may mail their Professional Snapshot to careers@continentalhospitals.com or walk in to Continental Hospitals Pvt. Ltd. Plot No. 3, Road No. 2, IT & Financial District, Gachibowli, Hyderabad - 32.

Monday - Saturday | between 9.00 am - 5.00 pm or Call 040 - 67 000 000 | Extn - 1467 for scheduling an interview

Continental Hospitals
A GLENEAGLES FACILITY
040-6700 0000 | www.continentalhospitals.com | 77 99 360 360
Financial Dist, Nanakramguda, Gachibowli, Hyderabad - 500032

THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
(A Government Company)
Registered Office: Kothagudem Collieries - 507 101

Employment Notification No. 01/2019

For Lateral entry to work at STPP, Jaipur, Mancherial Dist. Telangana State.
SCCL is looking for suitable / Experienced persons from Government / Public Sector / Private Sector for the following posts in its 2 X 600MW Thermal Power Project.

Name of the Post	No. of Posts
General Manager (Operations & Maintenance)	1
Deputy General Manager (Safety)	1
Deputy General Manager (Ash Handling Plant)	1
Superintendent (Analytical)	1

For Details, i.e., experience, age, qualifications, grade, scale of pay etc., please visit our SCCL Website http://www.scclmines.com;
"Careers" link available on Home page. Please Apply ONLINE w.e.f 07-06-2019. Contact No. 08744-249992
PR/2019-20/PER (CRP)/ARW/25 Chairman & Managing Director

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY KAKINADA
KAKINADA - 533 003, AP, INDIA
ADMISSION NOTIFICATION
Advt. No. JNTUK/International Collaborative Program/Admns/1/2019, Dt. 08.06.2019

Applications are invited for admissions into JNTUK-BTH 6 years International Collaborative Program (3+1+2) with exit option awarding of 4-Year B.Tech degree by JNTUK, India in collaboration with Belkinge Institute of Technology (BTH), Sweden, for the academic year 2019-20. Application forms and other details can be downloaded from JNTUK Kakinada website http://www.jntuk.edu.in. Filled in application form with required certificates and application fee of Rs.1500/- payable through SBI collect in favour of REGISTRAR JNTU Kakinada Admissions, should reach "The Director, Admissions, JNTUK, Kakinada-533 003" on or before 22.06.2019

Sd/- REGISTRAR

icmr | NIN
ICMR-NATIONAL INSTITUTE OF NUTRITION
Department of Health Research, Ministry of Health and Family Welfare, Government of India

No.NIN/Estt-1/Advt-Cancel/2019-20 Date: 21-05-2019

NOTIFICATION

Sub: Cancellation of Employment Notification Advertisement published in the employment news / other leading newspapers/ ICMR & NIN website dated 14-02-2019 and 24-11-2018 for various posts.

Ref: 1. Employment Notification: Advt.No. NIN/Tech/Emp/1/2018, dated 12-11-2018 (web-site)
2. Employment Notification: Advt.No. NIN/Tech/Emp/2/2018, dated 12-11-2018 (web-site)
3. Employment Notification: NIN/Rectt/Sci-Post/2018-19, dated 14-02-2019 (web-site)

The ICMR-NIN, Hyderabad has published two advertisements to fill up Scientific and Technical Cadre posts through Direct Recruitment vide Advt. No. NIN/Pers/Advt-Tech/2018-19, dated 12-11-2018 and Advt. No. NIN/Pers/Advt-Sci/2018-19, dated 14

సాక్షి
శుక్రవారం, జూన్, 7

ఆర్‌బీఐ లక్ష్యం సిద్ధిస్తుందా?

అటు ఆర్థిక వ్యవస్థలో చురుకుదనం తెచ్చేందుకు ప్రయత్నించడంతోపాటు ఇటు బ్యాంకు ఖాతాదార్లకు ఊరట కలిగించేలా గురువారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) తీసుకున్న నిర్ణయాలు ఉన్నంతలో మెచ్చదగినవే. కానీ దాన్నుంచి ఇంతకన్నా ఎక్కువ ఆశించినందువల్ల కావొచ్చు... మార్కెట్ల నుంచి పెద్దగా స్పందన లేదు. రెపో రేటును ఆర్‌బీఐ పావు శాతం తగ్గిస్తూ, దాన్ని 5.75 శాతానికి పరిమితం చేసింది. రివర్స్ రెపో రేటు 5.5 శాతంగా ఉంది. 2013 తర్వాత ఆర్‌బీఐ వరసగా మూడో దఫా రెపో రేటు తగ్గించడం ఇదే మొదటిసారి. అంతేకాదు... రెపో రేటు 5.75 శాతానికి పరిమితం కావడం తొమ్మిదేళ్ల కనిష్టం. అలాగే ద్రవ్య విధానాన్ని 'తటస్థత' నుంచి 'అవసరాలకు అనుగుణంగా సర్దుబాటు' చేసుకునే విధంగా మార్చింది. కనుక సమీప భవిష్యత్తులో రెపో రేటు పెరుగుదల ఉండదని భావించాలి. మన ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉండటం, చాన్నాళ్లుగా చెప్పుకోదగ్గ స్థాయిలో పెట్టుబడులు పెరగకపోవడం, ద్రవ్యకొరత ఏర్పడటం కనబడుతూనే ఉంది. పైగా రుతుపవనాలు ఆశించినంతగా ఉండబోవని వాతావరణ విభాగం ఇప్పటికే ప్రకటించింది. ముడి చమురు ధరలు ప్రస్తుతానికి తగ్గుముఖంలో ఉన్నా అంతర్జాతీయ పరిణామాలరీత్యా ఇదిలాగే కొనసాగుతుందన్న విశ్వాసం ఎవరికీ లేదు. ఫైనాన్షియల్ మార్కెట్లు సైతం ఒడిదుడుకుల్లో ఉన్నాయి. కనుకనే రెపో రేటు తగ్గినప్పుడు సాధారణంగా కనబడే ఉత్సాహం ఈసారి లేదు. మన ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులెలా ఉన్నాయో గతవారం వెల్లడైన అధికార గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పారిశ్రామిక ఉత్పత్తిలో వృద్ధి ధోరణి పూర్తిగా ఆగిపోయింది. మొన్న మార్చిలో ఇది క్షీణ దశకు కూడా పోయింది. ఈ ఆర్థిక సంవత్సరం దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి 6.8 శాతం మించలేదు. ఇది అయిదేళ్ల కనిష్టం. పైగా వచ్చే ఏడాది వృద్ధి రేటు గతంలో ప్రకటించినట్టు 7.2 శాతం కాక, 7 శాతమే ఉండొచ్చునని ఆర్‌బీఐ అంచనా వేస్తోంది. వినియోగం మందగించటం, ఎగుమతులు కూడా ఆశించినంతగా లేకపోవడం, నిరుద్యోగిత ఆందోళన కలిగించే అంశాలు. ఏతావాతా మన దేశాన్ని 'ప్రపంచంలో శరవేగంతో అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ'గా ఇప్పటికైతే ఎవరూ పరిగణించరు.

తన నియంత్రణలోలేని ఇతర అంశాల సంగతలా ఉంచి, ఏదోమేరకు చేయడానికి అవకాశమున్నచోట సైతం ఆర్‌బీఐ దృఢంగా వ్యవహరించలేకపోవడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని గుర్తించాలి. ఈ విషయంలో అది ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గిస్తున్నా దానికి అనుగుణంగా బ్యాంకులు స్పందించడం మానుకుని చాన్నాళ్లయింది. రెపో రేటు ఇలా తగ్గడం ఏడాదిలో ఇది మూడోసారి. ప్రతిసారీ ఈ తగ్గింపు వృద్ధికి ఊతమిస్తుందని గంభీరంగా ప్రకటించడం తప్ప బ్యాంకులు తమ వంతుగా వడ్డీ రేట్లు తగ్గించి ఆ ప్రయోజనాలను ఖాతాదార్లకు బదలాయించడం లేదు. అలా చేయమని కోరుతూ ఆర్‌బీఐ సూచనలిస్తున్నా వాటికి పట్టడం లేదు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకూ ఆర్‌బీఐ రెపో రేటును అరశాతం తగ్గించింది. ఖాతాదార్లకు అదే నిష్పత్తిలో అందాల్సిన ప్రయోజనానికి బ్యాంకులు గండికొట్టాయి. ఖాతాదార్లకు వడ్డీ రేట్లలో 0.21 శాతం మాత్రమే కోత పడిందని నిపుణులు చెబుతున్న మాట. పైగా ఈ తగ్గింపైనా కొత్త రుణ గ్రహీతలకు వర్తింపజేస్తున్నారు తప్ప పాతవారికి అందజేయడం లేదు. వాస్తవానికి ఖాతాదార్లకు ఇలా ప్రయోజనాన్ని బదలాయిస్తే వచ్చే ఫలితాలు బహుముఖంగా ఉంటాయి. అది వస్తు వినిమయాన్ని పెంచుతుంది. అందువల్ల తయారీ రంగం మెరుగవుతుంది. గృహ కొనుగోళ్లు పెరిగి రియాలిటీ రంగం ఊపందుకుంటుంది. వాహన కొనుగోళ్లకు డిమాండ్ ఉంటుంది.

ఆర్‌బీఐ నేరుగా బ్యాంకు ఖాతాదార్లకు ప్రయోజనం చేకూర్చే మరో కీలక నిర్ణయం తీసుకుంది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడం కోసం ఆర్‌టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ(నెఫ్ట్)ల ద్వారా జరిపే ఆన్‌లైన్ లావాదేవీలకు వసూలు చేస్తున్న చార్జీలను తొలగించాలన్న నందన్ నిలేకని నేతృత్వంలోని నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులను ఆమోదించింది. రూ. 2 లక్షల వరకూ నగదును బదిలీ చేయడానికి వినియోగించే నెఫ్ట్, అంతకు పైబడిన లావాదేవీలకు వినియోగించే ఆర్‌టీజీఎస్‌లపై వసూలు చేసే చార్జీలు ఇకపై ఉండవు. వాస్తవానికి ఆన్‌లైన్ లావాదేవీల సదుపాయం ఖాతాదార్లకు 24 గంటలూ అందుబాటులో ఉంచాలని కూడా నిలేకని కమిటీ సూచించింది. కానీ ఆ విషయంలో ఆర్‌బీఐ ఎందుకనో మౌనంగా ఉండిపోయింది. డిజిటల్ లావాదేవీలపై వసూలు చేస్తున్న చార్జీల తొలగింపు నిర్ణయాన్ని బ్యాంకులు వెనువెంటనే అమలు చేస్తాయా అన్నది చూడాల్సి ఉంది. డిజిటల్ లావాదేవీలతోపాటు సాధారణ జనం సైతం గణనీయంగా వినియోగిస్తున్న ఏటీఎంల విషయంలోనూ ఆర్‌బీఐ సరైన విధానాన్ని ప్రకటించాలన్న డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. అటు డిజిటల్ లావాదేవీలైనా, ఇటు ఏటీఎం వినియోగమైనా బ్యాంకులపై ఒత్తిళ్లను గణనీయంగా తగ్గిస్తున్నాయన్నది కాదనలేని సత్యం. ఈ వెసులుబాటు వల్ల అవి సిబ్బందిని తగ్గించుకోగలిగాయి. ఆ మేరకు బ్యాంకుల వ్యయం సైతం తగ్గింది. ఏటీఎంలు వినియోగించకతప్పని స్థితిని ఆసరా చేసుకుని ఖాతాదార్లనుంచి బ్యాంకులు వసూలు చేస్తున్న చార్జీలు తక్కువేమీ కాదు. ఖాతా తెరిచేటపుడు ఇచ్చే డెబిట్ కార్డుకు రూ. 130 నుంచి 300 వరకూ బ్యాంకులు వసూలు చేస్తున్నాయి. పరిమితికి మించి లావాదేవీలు జరిపారని, మా బ్యాంకు ఏటీఎంను కాక, వేరే బ్యాంకు ఏటీఎంను లెక్కకు మించి ఉపయోగించారని బ్యాంకులు ఖాతాదార్లను ఉసురుపెడుతున్నాయి. అసలు లావాదేవీలు జరపకపోయినా తప్పుగా పరిగణించి సర్‌చార్జీల మోతమోగిస్తున్నాయి. ఇన్ని రూపాల్లో వాటికొస్తున్న వార్షికాదాయం వేల కోట్లలో ఉంటోంది. కనుక ఏటీఎం లావాదేవీల విషయంలోనూ ఆర్‌బీఐ సానుకూల నిర్ణయం తీసుకోవాలి. తన చర్యల వల్ల కలిగే ఏ ప్రయోజనమైనా అంతిమంగా ఖాతాదారుకు చేర్చగలిగినప్పుడే దానివల్ల సత్ఫలితాలు వస్తాయని రిజర్వ్‌బ్యాంక్ గ్రహించాలి.

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారి నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు జ్యేష్ఠ మాసం, తిథి శు.చవితి ఉ.9.31 వరకు, తదుపరి పంచమి నక్షత్రం పుష్యమి రా.9.07 వరకు, తదుపరి ఆశ్లేష, వర్జ్యం ఉ.6.01 నుంచి 7.33 వరకు, దుర్ముహూర్తం ఉ.8.03 నుంచి 8.55 వరకు, తదుపరి ప.12.22 నుంచి 1.14 వరకు అమృతఘడియలు... ప.3.04 నుంచి 4.32 వరకు.

సూర్యోదయం : 5.28
సూర్యాస్తమయం: 6.26
రాహుకాలం : ఉ. 10.30 నుంచి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుంచి 4.30 వరకు

త్రిభాషా శిరోభారం ఇంకెన్నాళ్లు?

విశ్లేషణ

ప్రొ॥ కంచ ఐలయ్య షెఫర్డ్

విద్యను సంపూర్ణంగా హిందీలో లేక భారతీయ భాషల్లోనే బోధించాలని చెబుతున్న లోహియా వంచనాత్మక సోషలిస్టు విద్యావిధానంతో పోలిస్తే బీజేపీ ప్రకటించిన నూతన విద్యా విధానం.. ఖచ్చితంగానే మెరుగైనది. సంపన్నులు కార్పొరేట్ బిజినెస్ స్కూళ్లలో చదువుతూ ప్రపంచ స్థాయిలో ఉద్యోగాలు కైవసం చేసుకోవడం, సాధారణ ప్రజలు హిందీ, తదితర ప్రాంతీయ పాఠశాలలు, కాలేజీల్లో చదువుతూ చౌకీదారులుగా, ఛాయ్‌వాలాలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇకనైనా మారాలంటే ఇంగ్లిష్‌ను భారత జాతీయ భాషగా గుర్తించి దానిలో బోధన చేస్తూ దాంతో పాటు ఒక ప్రాంతీయ భాషలో బోధించే తరహా విధానం అమలు చేయాల్సి ఉంటుంది. ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలన్నింట్లోనూ ఇంగ్లిష్‌ను ప్రవేశపెడతానని ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన హామీని నెరవేర్చితే ఆంధ్రప్రదేశ్ ఈ అంశంలో దేశానికే నమూనా రాష్ట్రంగా మారుతుంది.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విద్యా విధానం భారతదేశ భాషా విధానం గురించి విస్పష్టంగా ప్రకటించింది. మొట్టమొదటగా ఈ విధానం జాతి మొత్తాన్ని హిందీ మాట్లాడే జాతిగా మార్చాలని ఆశించింది. అయితే దక్షిణ భారతదేశంలో తీవ్ర నిరసనల తర్వాత తమకు హిందీ వద్దంటున్న రాష్ట్రాలపై హిందీని రుద్దకుండా కేంద్రం తన భాషా విధానాన్ని త్రిభాషా విధానంగా సవరించింది. ఏదేమైనా, దేశంలోని పిల్లలందరూ ఇప్పుడు మూడు భాషలు నేర్చుకోవాల్సి ఉంటుంది. ఇంగ్లిష్, తాము పుట్టిన రాష్ట్రానికి చెందిన భాష, ఇతర రాష్ట్రాలకు చెందిన మరొక భాష. హిందీ మాట్లాడే రాష్ట్రాల కంటే ఎక్కువగా హిందీ మాట్లాడని రాష్ట్రాలు ఉంటున్నందున మొట్టమొదటిసారిగా హిందీతో పాటు హిందీ యేతర భాషను కూడా పిల్లలు నేర్చుకోవలసి ఉంటుందని ఈ విధానం తేల్చి చెబుతోంది. ఈ విధానంలో భాగంగా దక్షిణ భారత రాష్ట్రమైన తమిళనాడు కూడా ఇంగ్లిష్, తమిళంతోపాటు మరొక రాష్ట్రానికి చెందిన భాషను (దక్షిణభారత్‌కి చెందిన మలయాళం, కన్నడ లేక తెలుగు లేదా హిందీనికూడా) నేర్చుకోవలసి ఉంటుంది.

దక్షిణ భారత్ నుంచి తమ ప్రభుత్వంలోకి తీసుకున్న సొంత పార్టీ మంత్రులు కూడా హిందీ పెద్దగా మాట్లాడలేకపోవడంపై బీజేపీ, ఆరెస్సెస్ నాయకులు కలవరపడ్డారు. 2019 సార్వత్రిక ఎన్నికల తర్వాత ఎంపికైన మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భాన్ని పరిశీలించండి. దక్షిణాదికి చెందిన నిర్మలా సీతారామన్, సదానంద గౌడ ఇంగ్లిష్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. అందుకే దేశంలోని అన్ని రాష్ట్రాలపైనా హిందీని రుద్దేందుకు పథకం రచించారు. కానీ కొంతకాలం వరకు ఈ విధానానికి కొన్ని ఆటంకాలు తప్పేటట్టు లేవు. కాబట్టి, వీరు హిందీని బలవంతంగా రుద్దే కార్యక్రమం నుంచి వెనక్కు మళ్లారు కానీ భాషా విధానం మాత్రం త్రిభాషా సూత్రంగానే కొనసాగనుంది.

బీజేపీ విద్యా విధానం మొట్టమొదటి సారిగా ఇంగ్లిష్‌ను దేశంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బోధించే విషయంపై అంగీకారం తెలిపింది. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా మాత్రమే ఉంటుంది కానీ బోధనా మాధ్యమంగా ఆ రాష్ట్రానికి చెందిన భాషే కొనసాగుతుంది. ప్రైవేట్ పాఠశాలల్లో బోధనా భాషగా ఇంగ్లిషే ఉంటుంది. అదే సమయంలో రెండు భారతీయ భాషలను బోధించే విధానం అమలులోకి వస్తుంది. అంటే ప్రైవేట్ కంపెనీలకు చెందిన 'ఖాన్ మార్కెట్ గ్యాంగ్స్' (క్లాస్ స్కూళ్లు) నిర్వహించే పాఠశాలలు గతంలో ఇంగ్లిష్‌తో పాటు ఫ్రెంచ్, జర్మన్, ఇటాలియన్ వగైరా విదేశీ భాషలను ఒక సబ్జెక్టుగా బోధించడానికి బదులుగా ఇకనుంచి రెండు ఇతర భారతీయ భాషలను బోధించాల్సి ఉంటుంది.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనాకాలంలో విద్యా విధానం విదేశీ భాషలను నేర్చుకునే అవకాశాన్ని ఖాన్ మార్కెట్ గ్యాంగ్స్ (సంపన్నుల పిల్లలు చదివే) పాఠశాలలకు మాత్రమే కల్పించింది. కానీ మండీ బజార్ (మాస్) పాఠశాలలు హిందీ లేదా మరొక ప్రాంతీయ భాషా మాధ్యమంలోనే బోధించవలసి వచ్చేది. సారాంశంలో కేంద్రప్రభుత్వం ఇప్పుడు ఇంగ్లిష్‌ను బోధించవలసిన అవసరమున్న ప్రధాన భాషగా గుర్తించింది. అయితే ఇంగ్లిష్‌ను ప్రైవేట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో మంచి నాణ్యతతో సంపూర్ణంగా బోధించనున్నారు. అదే ప్రైవేట్ స్కూళ్లలో ఇంగ్లిష్‌ను భాషా సబ్జెక్టుల్లో ఒక భాషగా బోధించనున్నారు. అయితే

నిస్సందేహంగానే బీజేపీ ఒక ప్రగతిశీలమైన చర్యను చేపట్టింది. అదేమిటంటే భారతీయ పాఠశాలల్లో ఇంగ్లిష్‌ను బోధించడాన్ని అనుమతించడమే. విద్యను హిందీలో లేక భారతీయ భాషల్లోనే బోధించాలని చెబుతున్న లోహియా వంచనాత్మక సోషలిస్టు విద్యావిధానంతో పోలిస్తే బీజేపీ నూతన విద్యా విధానం.. ఖచ్చితంగానే మెరుగైనది. లోహియా సోషలిజం ప్రకారం పేదపిల్లలు ప్రాంతీయ భాషా మీడియంకే పరిమితం కావాలి, సంపన్నుల పిల్లలకు కోరినంత డబ్బు ఉంటుంది కాబట్టి వారు మంచి ఇంగ్లిష్ మీడియం స్కూల్స్‌లో చదువుకోవచ్చు.

భారతీయ కమ్యూనిస్టులు తాము పాలించిన రాష్ట్రాలన్నింటిలో ఉప- జాతీయ సెంటిమెంటును మిళితం చేసి మరీ ఈ రకమైన భాషా విధానాన్ని అమలు చేస్తూ వచ్చారు. దీనికి చక్కటి ఉదాహరణ 40 లక్షల జనాభా కలిగిన త్రిపుర రాష్ట్రం. ధారాళంగా ఇంగ్లిష్‌లో మాట్లాడగలిగే కామ్రేడ్ మాణిక్ సర్కార్ భారతదేశంలోనే కాకుండా, ప్రపంచమంతటా కూడా ఉద్యోగాలు కైవసం చేసుకోగలిగిన సంపన్నులకు ప్రైవేట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలల్లో చదువుకునే అవకాశాన్ని కల్పించారు. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలలు త్రిపురి మీడియంలో బోధన జరిపేలా చేశారు. అంటే ఈ పాఠశాలల్లో చదువుకున్నవారు 40 లక్షల జనాభాతో కూడిన పారిశ్రామికేతర అర్థ-గిరిజన ఆర్థిక వ్యవస్థలో వేతన జీవులుగా మాత్రమే అవకాశాలు సాధించుకునేవారు. మాణిక్ సర్కార్ పాతికేళ్ల పాలన పొడవునా ఇలాగే జరుగుతూ వచ్చింది.

ఈ తరహా విధానంతో త్రిపురలో గిరిజనులెవ్వరూ చక్కటి ఇంగ్లీషును మాట్లాడటం, మార్క్స్, లెనిన్ గురించి మాట్లాడటం చేయలేకపోయారు. దీనివల్లే 34 శాతం గిరిజన జనాభా ఉన్న త్రిపురలో ఒక్క గిరిజనుడు కూడా సీపీఎంలో పాలిట్ బ్యూరో సభ్యుడు కాలేకపోయారు. అలాగే పశ్చిమబెంగాల్‌లో కూడా శ్రామిక ప్రజానీకాన్ని 34 ఏళ్లపాటు ఇంగ్లిష్ విద్యకు దూరం చేసిన తరహా విద్యావిధానాన్ని సీపీఎం కొనసాగించింది. ఇప్పుడు బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడటానికి వీరికి ఏం మిగిలిందో మరి! మరోవైపున సంపన్నులైన భద్రలోక్ కామ్రేడ్లు ప్రైవేట్ ఇంగ్లిష్ మీడియం స్కూళ్లలో చదువుకోగలిగారు. వీరివద్ద ప్రైవేట్ విద్యకు చెల్లించేటంత డబ్బు ఉంది మరి. అదేసమయంలో బెంగాలీ మీడియంతోపాటు ఒక ఇంగ్లిష్ సబ్జెక్టుతో కూడిన భాషా విధానాన్ని రుద్దడం ద్వారా పశ్చిమ బెంగాల్‌లోని గ్రామీణ ప్రాంతం మొత్తాన్ని వీరు వెనుకబాటుతనంలో ముంచెత్తారు. ఈ రాష్ట్రంలోనూ జనాభాలో 65 శాతం మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు చెందినవారే ఉంటున్నారు. వీరిలో ఎవరికీ ఇంగ్లిష్‌లో మాట్లాడే ప్రతిభ లేదు కాబట్టే వీరినుంచి ఒక్క కమ్యూనిస్టు నేత కూడా సీపీఎం పాలిట్‌బ్యూరోలోకి ప్రవేశించలేకపోయారు. సెయింట్ స్టీఫెన్ కాలేజీలో చదువుకుని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడైన రాహుల్ కూడా ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ఏకీకృత బోధనా భాషను ప్రవేశపెడతానని హామీ ఇవ్వలేకపోయారు. ప్రైవేట్ రంగంలో ఇంగ్లిష్ మీడియం నమూనాను, ప్రభుత్వ రంగంలో ప్రాంతీయ భాషా మీడియంను ప్రవేశపెట్టటం నెహ్రూ పాలనా విధానాల్లో భాగమే కదా.

మన దేశంలోని ఘనతవహించిన సెక్యులర్, ఉదారవాద కమ్యూనిస్టు మేధావులు సంపూర్ణంగా ఈ ద్విభాషా విధానాన్ని ఆమోదించేశారని మనం మర్చిపోకూడదు. నరేంద్రమోదీ అభిప్రాయంలో ఖాన్ మార్కెట్, మండీ బజార్ విద్యావిధానం రెండూ ప్రత్యేకమైనవి. బడా బిజినెస్ స్కూళ్ల నుంచి ఇటలీ, ఫ్రెంచ్ భాషలను తొలగించి మరొక ప్రాంతీయ భాషలో బోధించాలని చెప్పడం ద్వారా ఇప్పుడు బీజేపీ కూడా అదే విధానాన్ని కాస్త ఎక్కువగానో లేక తక్కువగానో ఆమోదించేసింది. ఇంతకు ముందు నెహ్రూవియన్ విద్యావిధానాన్ని మనం చూశాం. ఈ విధానం ప్రకారం ఖాన్ మార్కెట్ సంపన్నులు ఇంగ్లిష్ మీడియంలోనూ, మండీ బజార్ సాధారణ ప్రజలు హిందీ మీడియంలోనూ చదువుకునేవారు. ఇప్పుడు మనకు భారత మాత స్మృతి ఇరానీ విద్యా విధానం ఉంది. దీని ప్రకారం కూడా స్మృతి పిల్లలు, ఆమె ప్రత్యర్థి ప్రియాంకా గాంధీ పిల్లలు ఖాన్ మార్కెట్ కాలేజ్ అయిన సెయింట్ స్టీఫెన్స్‌లో చదువుకుంటూ ఉంటారు, ఇకపోతే మండీబజార్ మాస్ పిల్లలు ప్రభుత్వ హిందీ మీడియం కాలేజీల్లోనే చదువుకుంటూ చౌకీదార్‌లుగా, ఛాయ్‌వాలాలుగా అవతరిస్తుంటారు.

ఇప్పుడు మనకెదురవుతున్న ప్రాథమిక ప్రశ్న ఏమిటంటే, ఇంగ్లిష్ భారతదేశమంతటా అమలులో ఉన్న భాషగా ఉంటున్నప్పుడు, దాన్ని భారత జాతీయ భాషగా గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని సబ్జెక్టులలో ఇంగ్లిష్ బోధనను ఎందుకు విస్తరించకూడదన్నదే. ఇంగ్లిష్‌తో పోలిస్తే మన ప్రాంతీయ భాషలు పొలాల్లో పనిచేసే కూలీల మాతృభాషగా మాత్రమే ఉంటున్నాయి. ఇప్పుడు సంఘ్ పరివార్‌కి చెందినవారు అత్యధిక సంఖ్యలో విమాన ప్రయాణీకులుగా ఉంటున్నారు. వీరి పిల్లలందరూ ఇంగ్లిష్ మీడియం ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. క్షేత్రస్థాయిలో ఇలాంటి పరిస్థితి ఉంటున్నప్పుడు, మనం ద్విభాషా విధానాన్ని (ఇంగ్లిష్ ఒక ప్రాంతీయ భాష) ఎందుకు చేపట్టకూడదు? ఇంగ్లిష్‌ను గిరిజన ప్రాంతాల్లోని పిల్లలకు కూడా విస్తృతస్థాయిలో ఎందుకు బోధించకూడదు? అలాగే ప్రైవేటు పాఠశాలలన్నింట్లో సమాన స్థాయిలో ఈ రెండు భాషలను ఎందుకు బోధించకూడదు?

ఇది సాకారమైనప్పుడు భారతదేశవ్యాప్తంగా మన ప్రజలు భవిష్యత్తులో పరస్పరం ఇంగ్లిష్‌లో మాట్లాడుకోగలరు, తమ రాష్ట్రం పరిధిలో వీరు అటు ఇంగ్లిష్‌లో, ఇటు ప్రాంతీయ భాషలో మాట్లాడుకోవచ్చు. తమిళనాడు చేస్తున్నది ఇదే మరి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇప్పటికే గ్రామీణ ప్రజానీకానికి వాగ్దానం చేసి ఉన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఇంగ్లిష్ మీడియంలోకి మారుస్తాననీ, ఒక సబ్జెక్టును తప్పకుండా తెలుగులో బోధించేలా చేస్తానని ఆయన నొక్కి చెప్పారు. ఈ హామీని ఆయన నెరవేర్చిన రోజున ఆంధ్రప్రదేశ్ దేశానికే నమూనా రాష్ట్రంగా మారుతుంది.

వ్యాసకర్త డైరెక్టర్, సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ అండ్ ఇంక్లూజివ్ పాలసీ

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

సొంతిల్లు

"ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గారికి చంద్రబాబునాయుడు రాసే మొదటి లేఖ ప్రజా సమస్యలపైన ఉంటుందనుకున్నాం. 40 ఏళ్ల అనుభవానికి తను ఉండే విలాసవంతమైన నివాసం ఉంటుందా, పోతుందా అనే సంశయం తప్ప ఇంకేమీ కనిపించడం లేనట్టుంది. ప్రపంచం మొత్తాన్ని అమరావతికి రప్పిస్తా అన్న వ్యక్తికి సొంత ఇల్లు కట్టుకునే ఆలోచన లేనట్టేగా?"

– విజయసాయిరెడ్డి
వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

క్షమించు

"నన్ను క్షమించు, నిన్ను కాపాడుకోవడంలో మేమంతా విఫలమయ్యాం. రెండున్నరేళ్ల ట్వింకిల్ శర్మ హత్య దారుణం. దీనికి ప్రత్యామ్నాయంగా నిన్ను దారుణంగా హతమార్చిన వాడిని తీవ్రంగా శిక్షించడం మాత్రమే మేము నీకు చేయగలిగింది. త్వరగా న్యాయం జరగాలి. నీ కుటుంబానికి నా సానుభూతి"

– శృతిసేత్, నటి

ఇక బెంగాల్

"పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రాబల్యం పెరుగుతుండటంతో సీఎం మమతా బెనర్జీ ఎన్నికల నిపుణుడు ప్రశాంత్ కిషోర్‌ను రంగంలోకి దించబోతున్నారని భావిస్తున్నారు. కోల్‌కతలో ఆయనతో ఆమె 2 గంటలపాటు సమావేశమయ్యారు. ఏపీ అనంతరం బెంగాల్ ప్రశాంత్ కిషోర్ తర్వాతి ప్రాజెక్టు కావచ్చు"

– శివమ్ విజ్, జర్నలిస్ట్

గౌరవం

"నా సినిమా భరత్‌కు నా కెరీర్‌లో ఎప్పుడూ లేనంత భారీ ఓపెనింగ్స్ ఇచ్చిన మీ అందరికీ కృతజ్ఞతలు. నా సినిమాలోని ఓ సన్నివేశంలో జాతీయ గీతం వినిపించినప్పుడు ప్రతి ఒక్కరూ గౌరవంతో లేచి నిలబడటం నాకు మరింత గర్వాన్ని, సంతోషాన్ని కలిగించింది. ఇంతకంటే మన దేశానికి ఇవ్వగలిగే గౌరవం ఏమీలేదు. జై హింద్"

– సల్మాన్ ఖాన్, హీరో

సమయం



"రామజన్మభూమి న్యాస్ సమితి లేదంటే వీహెచ్‌పీ ద్వారా రామమందిర నిర్మాణం ప్రారంభిస్తున్నట్టు నమో ప్రభుత్వం ప్రకటించడానికి సమయం ఆసన్నమయ్యింది. మొత్తం 67.703 ఎకరాల భూమి కేంద్ర ప్రభుత్వానికే చెందుతుందని సుప్రీంకోర్టు నిర్ణయించినప్పుడు కేసుల్లో గెలిచినవారికి నష్టపరిహారం ఇస్తామందిగానీ, భూమి కాదు. నిర్మాణం కూడా ప్రారంభించుకోవచ్చని చెప్పింది"

– సుబ్రమణ్యస్వామి, బీజేపీ నేత

కొత్త ప్రభుత్వాలపై కోటి ఆశలు

ఉత్సవాల మాట ఎలా ఉన్నా మన దేశం పిల్లల అభ్యున్నతి, పిల్ల సర్వతోముఖాభివృద్ధి గురించి మాట్లాడుకుంటే, ఇటీవల జరిగిన సర్వేల ప్రకారం ప్రపంచ దేశాల్లో మన దేశం పిల్లల హక్కుల అమలులో 117వ స్థానం, జీవన ప్రమాణంలో 125వ స్థానంలో ఉంది. పుట్టిన పిల్లల్లో ఏటా 12 లక్షల మంది వారికి ఐదేళ్ల నిండక ముందే చనిపోతున్నారు. ప్రతి వెయ్యి జనాలకు దాదాపు 48 మంది చిన్నారులు పురిటిలోనే అసువులు బాస్తున్నారు. పిల్లల హక్కుల అమలులో 117వ స్థానంలో నిలిచిన మనం వారి హక్కులను ఏమాత్రం పట్టించుకోకుండా బాల కార్మికులుగా పౌష్టికాహార లోపం, కనీస రక్షిత మంచినీరు కూడా ఇవ్వలేక, పిల్లలు బతికే హక్కు దగ్గర నుండి విద్యా హక్కు గౌరవంగా బతికే హక్కు కోల్పోయి వ్యభిచార ముఠాల పంచన, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ముఠాల పంచన, బిచ్చగాళ్ల మాఫియా ముఠాల పంచన చావలేక బతుకీడుస్తున్నారని ప్రఖ్యాత వైద్య పత్రికా లాన్సెట్ తేల్చి చెప్పింది.

వైద్యంలో 153వ స్థానం విద్యలో 120వ స్థానం రక్షణలో 94వ స్థానంలో ఉన్నామని అంతర్జాతీయ సర్వేలు కుండబద్దలు కొడుతున్నా, ఈ సర్వేలు చూసిన పాపాన పోలేదు మన ఏలికలు. పిల్లల భద్రతకు అస్సలు అనువు కానీ బహుళ అంతస్తుల చదువులు సాగడం గుజరాత్‌లోని సూరత్ పట్టణంలోని బహుళ అంతస్తులో ఉన్న ఓ కోచింగ్ సెంటర్‌లో అగ్ని ప్రమాదం జరిగితే 25 మంది పిల్లలు మాడి బూడిదైపోయారు. ఇక స్కూల్ బస్ ఆక్సిడెంట్లు, ఒక్కోసారి ప్రాణాలుపోయేలా అయ్యవార్లు బాదడం, మార్కులు, ర్యాంకుల కోసం పిల్లల్ని చదువు యంత్రాలుగా తీర్చిదిద్ది వారిని నిద్రకు, ఆట, పాటలకు దూరంచేసి నిస్సత్తువ పారులుగా రూపొందించ పూనుకున్న విద్యా సంస్థలు, వాటికీ సర్కారీ వారి అండ దండలు వంటి వాటికి లెక్కలేదు. ఇంటర్ ఫలితాల్లో అవకతవకలు జరిగి తెలంగాణలో 25 మంది పిల్లలు చనిపోతే పలకరించిన నాథుడు లేడు, హైకోర్టు చీవాట్లు పెడితే తప్ప యంత్రాంగం కదలలేదు.

పిల్లల బాధామయ గాథలు భారతంకన్నా రెండు పర్వాలు ఎక్కువే. మనం ఎప్పటికీ ఆశావాదులం, పిల్లలు ఎప్పుడు ఆశగానే చూస్తుంటారు, రెండు తెలుగు రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు, కేంద్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. కోటి ఆశలతో ఎదురు చూస్తున్న పిల్లలకు మంచి చేస్తున్నారనే భావిద్దాం.

అచ్యుతరావు, గౌరవ అధ్యక్షులు,
బాలల హక్కుల సంఘం
మొబైల్ : 93910 24242

ప్రజాప్రయోజనాలు రహస్యమా?

విశ్లేషణ

మాడభూషి శ్రీధర్

ఎన్నికల ప్రచారం ఒక రణరంగం వంటిదే. అందులో అధికారంలో ఉన్న పార్టీకి పైచేయి ఉంటుంది. పాలక పార్టీ చేతిలో చతురంగబలాలు, ప్రజల డబ్బు, విపరీతమైన అధికారం ఉంటాయి. వాటిని ప్రచారానికి ఉపయోగించుకోవాలనే తపన ఉంటుంది. ప్రతిపక్షాలకు ఆ లాభం ఉండదు. ఈ అసమానత తొలగించడానికే అధికార ప

సాక్షి స్పోర్ట్స్
శుక్రవారం
7-6-2019

ఇదేం అంపైరింగ్ గురూ?

ఔట్ కాదని సాధారణ ప్రేక్షకుడూ చెప్పగలిగే బంతులకూ ఔటివ్వడం ద్వారా ఆసీస్-వెస్టిండీస్ మ్యాచ్‌లో అంపైరింగ్ నిర్ణయాలు పలుసార్లు ప్రశ్నార్థకంగా నిలిచాయి. స్టార్క్ వేసిన మూడో ఓవర్లో రెండు వరుస బంతుల్లో గేల్‌ను అంపైర్ క్రిస్ గఫానీ (న్యూజిలాండ్) ఎల్బీగా ప్రకటించాడు. ఈ నిర్ణయాలు తప్పని భావించాడో ఏమో గేల్ తడుము కోకుండా వెంటనే రివ్యూలు కోరి బయటపడ్డాడు. గేల్ ఔటైన బంతి కంటే ముందు స్టార్క్ వేసిన బంతి నోబాల్ అయినప్పటికీ అంపైర్ గుర్తించలేదు. లేదంటే గేల్ ఔటైన బంతి ఫ్రీ హిట్ అయ్యేది. మ్యాక్స్‌వెల్ వేసిన 30వ ఓవర్ ఐదో బంతికి, జంపా వేసిన 36వ ఓవర్ మూడో బంతికి హోల్డర్‌కూ ఇలాంటి అనుభవమే ఎదురైంది. అంపైర్ రుచిర పల్లియగురుగె (శ్రీలంక) నిర్ణయాలపై రివ్యూకు వెళ్లి హోల్డర్ వికెట్ కాపాడుకున్నాడు. ఇలా వరుసగా నాలుగు రివ్యూలూ విజయవంతమైన సందర్భాలు అరుదని; ఒకవేళ 'ఈ మ్యాచ్‌లో విండీస్ గెలిస్తే మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ డీఆర్ఎస్‌కు ఇవ్వాలి' అంటూ జోకులు వినిపించాయి.

ఆసీస్...ఆసీసే!

ఎంతైనా ఆస్ట్రేలియా... ఆస్ట్రేలియానే! మొదట వెస్టిండీస్ పేసర్ల దెబ్బకు కుదేలైనా గొప్పగా తేరుకుంది. అనంతరం కీలక సమయంలో కరీబియన్లకు ముకుతాడు వేసి మ్యాచ్‌ను వశం చేసుకుంది. మొత్తంగా తమనెందుకు ప్రొఫెషనల్ జట్టు అంటారో చాటింది. తామెంత బలంగా ఉన్నామో చాటుతూ పరోక్షంగా ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపిందీ డిఫెండింగ్ చాంపియన్. మ్యాచ్‌లో 8వ నంబరు బ్యాట్స్‌మన్ కూల్టర్ నైల్ (60 బంతుల్లో 92; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు) అసాధారణ ఇన్నింగ్స్ ఓ విశేషమైతే... స్టీవ్ స్మిత్ సాధికారిక ఇన్నింగ్స్... పేసర్ మిచెల్ స్టార్క్ (5/46) ఐదు వికెట్ల గణాంకాలు మరో మెరుపు ప్రదర్శన. పాపం... వెస్టిండీస్! అటు బౌలింగ్‌లో ఇటు బ్యాటింగ్‌లో పైచేయి సాధించినట్లే సాధించి పట్టు విడిచిపెట్టి పరాజయం పాలైంది. వారి పేసర్ల ప్రతాపం మరుగున పడిపోయింది.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	నె.ర.రే.	పా
న్యూజిలాండ్	2	2	0	+2.279	4
ఆస్ట్రేలియా	2	2	0	+1.059	4
వెస్టిండీస్	2	1	1	+2.054	2
ఇంగ్లండ్	2	1	1	+0.900	2
భారత్	1	1	0	+0.302	2
బంగ్లాదేశ్	2	1	1	+0.008	2
శ్రీలంక	2	1	1	-1.517	2
పాకిస్తాన్	2	1	1	-2.412	2
దక్షిణాఫ్రికా	3	0	3	-0.952	0
అఫ్గానిస్తాన్	2	0	2	-1.264	0

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, నె.ర.రే-నెట్ రన్‌రేట్, పా-పాయింట్లు

కూల్టర్ నైల్

స్టార్క్

చేజారుతున్న మ్యాచ్‌ను ఒడిసిపట్టిన కంగారూలు

- వెస్టిండీస్‌పై 15 పరుగులతో గెలుపు
- కూల్టర్ నైల్ అసాధారణ బ్యాటింగ్
- స్టీవ్ స్మిత్ సాధికారిక ఇన్నింగ్స్
- బంతితో మెరిసిన స్టార్క్

నాటింగ్‌హామ్: మ్యాచ్‌ను అదుపులోకి తెచ్చుకోవడం ఎలాగో, ప్రత్యర్థికి కళ్లెం వేయడం ఎలాగో చూపుతూ వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. ప్రపంచ కప్‌లో భాగంగా గురువారం రెండు జట్ల మధ్య ఇక్కడ జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ 15 పరుగుల తేడాతో గెలిచింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 49 ఓవర్లలో 288 పరుగులకు ఆలౌటైంది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' కూల్టర్ నైల్, మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్ (103 బంతుల్లో 73; 7 ఫోర్లు), వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ (55 బంతుల్లో 45; 7 ఫోర్లు) రాణించారు. కార్లోస్ బ్రాత్‌వైట్ (3/67) మూడు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో కీపర్ షై హోప్ (105 బంతుల్లో 68; 7 ఫోర్లు), నికొలస్ పూరన్ (36 బంతుల్లో 40; 5 ఫోర్లు, సిక్స్), కెప్టెన్ హోల్డర్ (57 బంతుల్లో 51; 7 ఫోర్లు, సిక్స్) రాణించినా... మిగతా బ్యాట్స్‌మెన్ వైఫల్యం... ఆసీస్ బౌలర్లు స్టార్క్, కమిన్స్ (2/41) పదునైన బంతులకు విండీస్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 273 పరుగులే చేయగలిగింది.

చెదిరిన ఇన్నింగ్స్‌ను నిలిపారు...

థామస్ లయ తప్పడంతో తొలి ఓవర్లోనే ఆసీస్‌కు 10 పరుగులొచ్చాయి. ఈ ఆనందం కాసేపే. భీకర వేగంతో మరుసటి ఓవర్లో థామస్ ప్రతాపం చూపాడు. గుడ్ లెంగ్త్‌లో ఆఫ్ స్టంప్‌పై వేసిన రెండో బంతికి కెప్టెన్ ఫించ్ (6) వెనుదిరగ్గా, కాట్రెల్ బౌన్సర్‌ను స్క్వేర్ డ్రైవ్ ఆడబోయి మరో ఓపెనర్ వార్నర్ (3) వెనుదిరిగాడు. రసెల్... ఖాజా పనిపట్టాడు. మ్యాక్స్‌వెల్ (0)ను ఖాతా తెరవకుండానే కాట్రెల్ ఔట్ చేశాడు. అప్పటికి స్కోరు 38/4. ఈ దశలో స్మిత్, స్టాయినిస్ (19; 4 ఫోర్లు) నిలిచి 41 పరుగులు జోడించారు. స్టాయినిస్‌ను హోల్డర్ పెవిలియన్ చేర్చడంతో కంగారూలు మళ్లీ ఇబ్బందుల్లో పడ్డారు. ఈ దశలో స్మిత్, క్యారీ బాధ్యతాయుతంగా ఆడి ఇన్నింగ్స్‌ను నిర్మించారు. స్కోరు పైకి వెళ్తున్న క్రమంలో క్యారీని ఔట్ చేసి 68 పరుగుల ఆరో వికెట్ భాగస్వామ్యానికి రసెల్ ముగింపు పలికాడు.

కథ మార్చిన కూల్టర్ నైల్...

ఈ దశలో ఆసీస్ 200 చేసినా గొప్పే అనుకుంటుండగా ఉరుము లేని పిడుగులా వచ్చి పడ్డాడు కూల్టర్ నైల్. తొలి రెండు బంతులకు దాదాపు ఔటయ్యే ప్రమాదం తప్పించుకున్న అతడు అనంతరం గేరు మార్చుకుంటూ పోయాడు. అంతకుముందు తమ బ్యాటింగ్ లైనప్‌ను కూల్చిన బౌలర్లలో ఎవరినీ లెక్కచేయకుండా షాట్లు కొట్టాడు. అవతలి ఎండ్‌లో 77 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసుకున్న స్మిత్... కూల్టర్ నైల్‌కు ఎక్కువగా స్ట్రయికింగ్ వచ్చేలా చూశాడు. 41 బంతుల్లో కూల్టర్ కెరీర్ తొలి అర్ధ సెంచరీ అందుకున్నాడు. సెంచరీ ఖాయమనుకుంటుండగా 49వ ఓవర్లో భారీషాట్‌కు యత్నించి లాంగాఫ్‌లో క్యాచ్ ఇచ్చాడు. ఇదే ఓవర్లో స్టార్క్ (8) కూడా ఔటవడంతో ఆసీస్ ఇన్నింగ్స్ ముగిసింది.

కాట్రెల్... ఓ అద్భుత క్యాచ్

ఆసీస్ ఇన్నింగ్స్‌లో కాట్రెల్ పట్టిన స్మిత్ క్యాచ్ అద్భుతం అని చెప్పాలి. 44వ ఓవర్ రెండో బంతిని థామస్ ఫుల్ లెంగ్త్‌లో వికెట్లకు దూరంగా వేయగా స్మిత్ తనదైన శైలిలో లాంగ్ లెగ్‌లోకి షాట్ ఆడాడు. అంతా అది సిక్స్ అని భావించారు. కానీ, 20 గజాల దూరం నుంచి పరిగెత్తుకు వచ్చిన కాట్రెల్ ఎడమ చేతితో బంతిని మెరుపులా అందుకున్నాడు. రోప్‌కు అతి సమీపంలో ఉండటంతో గాల్లోకి ఎగరేశాడు. అనంతరం లైన్ దాటి వచ్చి క్యాచ్ పట్టాడు.

స్మిత్

విండీస్ ఆడినట్లే...ఆడి!

విండీస్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లలో లూయిస్ (1), గేల్ (21; 4 ఫోర్లు) త్వరగానే ఔటయ్యారు. హోప్ మూడో వికెట్‌కు పూరన్ తో 68 పరుగులు, నాలుగో వికెట్‌కు హెట్‌మైర్ (21; 3 ఫోర్లు)తో 50 పరుగులు జోడించి కరీబియన్లను పోటీలోకి తెచ్చాడు. సమన్వయం కొరవడి హెట్‌మైర్ రనౌటవడం దెబ్బకొట్టింది. హోల్డర్, హోప్ 46 బంతుల్లో 41 పరుగులు జత చేసి ఆశలు రేపారు. 90 బంతుల్లో 99 చేయాల్సిన స్థితిలో హోప్ ఔటయ్యాడు. రసెల్ (11 బంతుల్లో 15; 2 ఫోర్లు, సిక్స్) రెచ్చిపోతున్నాడనగా స్టార్క్ యార్కర్ లెంగ్త్ బంతితో బలిగొన్నాడు. ఈ క్యాచ్‌ను మ్యాక్స్‌వెల్ చక్కగా అందుకున్నాడు. 46వ ఓవర్ చివరి బంతికి హోల్డర్ ఔటవడంతో విండీస్ పోరాటం ఓటమిలో పరుగుల అంతరాన్ని తగ్గించేందుకే అన్నట్లయింది.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: వార్నర్ (సి) హెట్‌మైర్ (బి) కాట్రెల్ 3; ఫించ్ (సి) హోప్ (బి) థామస్ 6; ఖాజా (సి) హోప్ (బి) రసెల్ 13; స్మిత్ (సి) కాట్రెల్ (బి) థామస్ 73; మ్యాక్స్‌వెల్ (సి) హోప్ (బి) కాట్రెల్ 0; స్టాయినిస్ (సి) పూరన్ (బి) హోల్డర్ 19; క్యారీ (సి) హోప్ (బి) రసెల్ 45; కూల్టర్ నైల్ (సి) హోల్డర్ (బి) బ్రాత్‌వైట్ 92; కమిన్స్ (సి) కాట్రెల్ (బి) బ్రాత్‌వైట్ 2; స్టార్క్ (సి) హోల్డర్ (బి) బ్రాత్‌వైట్ 8; జంపా (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 27; **మొత్తం (49 ఓవర్లలో ఆలౌట్) 288.** **వికెట్ల పతనం:** 1-15, 2-26, 3-36, 4-38, 5-79, 6-147, 7-249, 8-268, 9-284, 10-288. **బౌలింగ్:** థామస్ 10-0-63-2, షెల్డన్ కాట్రెల్ 9-0-56-2, రసెల్ 8-0-41-2, బ్రాత్‌వైట్ 10-0-67-3, హోల్డర్ 7-2-28-1, ఆష్లే నర్స్ 5-0-31-0.

వెస్టిండీస్ ఇన్నింగ్స్: గేల్ (ఎల్బీడబ్ల్యూ) (బి) స్టార్క్ 21; లూయిస్ (సి) స్మిత్ (బి) కమిన్స్ 1; హోప్ (సి) ఖాజా (బి) కమిన్స్ 68; పూరన్ (సి) ఫించ్ (బి) జంపా 40; హెట్‌మైర్ (రనౌట్) 21; హోల్డర్ (సి) జంపా (బి) స్టార్క్ 51; రసెల్ (సి) మ్యాక్స్‌వెల్ (బి) స్టార్క్ 15; బ్రాత్‌వైట్ (సి) ఫించ్ (బి) స్టార్క్ 16; ఆష్లే నర్స్ (నాటౌట్) 19; కాట్రెల్ (బి) స్టార్క్ 1; థామస్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 20; **మొత్తం (50 ఓవర్లలో 9 వికెట్లకు) 273.**

వికెట్ల పతనం: 1-7, 2-31, 3-99, 4-149, 5-190, 6-216, 7-252, 8-252, 9-256.

బౌలింగ్: స్టార్క్ 10-1-46-5, కమిన్స్ 10-3-41-2, కూల్టర్ నైల్ 10-0-70-0, మ్యాక్స్‌వెల్ 6-1-31-0, జంపా 10-0-58-1, స్టాయినిస్ 4-0-18-0.

అనిసిమోవా సంచలనం

- డిఫెండింగ్ చాంపియన్ హాలెప్‌పై విజయం
- సెమీస్‌లో యాష్లే బార్టీతో 'ఢీ'

అనిసిమోవా

హాలెప్

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్‌లో ఈసారి మహిళల సింగిల్స్ విభాగంలో కొత్త చాంపియన్ కనిపించనుంది. గురువారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్, మూడో సీడ్ సిమోనా హాలెప్ (రొమేనియా) ఇంటిముఖం పట్టింది. అమెరికాకు చెందిన 17 ఏళ్ల టీనేజర్ అమండ అనిసిమోవా తన అద్వితీయ ప్రదర్శన కొనసాగిస్తూ క్వార్టర్ ఫైనల్లో 6-2, 6-4తో హాలెప్‌ను బోల్తా కొట్టించింది. తన కెరీర్‌లో తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీఫైనల్లో అడుగు పెట్టింది. అంతేకాకుండా నికోల్ వైదిసోవా (చెక్ రిపబ్లిక్-2007 ఆస్ట్రేలియన్ ఓపెన్) తర్వాత ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీస్ చేరిన పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందింది. 1990లో జెన్నిఫర్ కాప్రియాటి తర్వాత అమెరికా తరపున ఫ్రెంచ్ ఓపెన్‌లో సెమీస్ చేరిన పిన్న వయస్కురాలిగా... 1997లో వీనస్ విలియమ్స్ తర్వాత ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీస్ చేరిన పిన్న వయస్కురాలిగా అనిసిమోవా ఘనత వహించింది. మరో క్వార్టర్ ఫైనల్లో 14వ సీడ్ యాష్లే బార్టీ (ఆస్ట్రేలియా) 6-3, 7-5తో మాడిసన్ కీస్ (అమెరికా)పై గెలిచింది. నేడు జరిగే సెమీఫైనల్లో 14వ సీడ్ యాష్లే బార్టీ (ఆస్ట్రేలియా)తో అనిసిమోవా; మర్కెటా వొండ్రుసోవా (చెక్ రిపబ్లిక్)తో జొహనా కొంటా (బ్రిటన్) తలపడతారు.

సెమీస్‌లో జొకోవిచ్, థీమ్

పురుషుల సింగిల్స్ విభాగం క్వార్టర్ ఫైనల్స్‌లో టాప్ సీడ్ జొకోవిచ్ (సెర్బియా) 7-5, 6-2, 6-2తో ఐదో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్ (జర్మనీ)పై, నాలుగో సీడ్ డొమినిక్ థీమ్ (ఆస్ట్రియా) 6-2, 6-4, 6-2తో పదో సీడ్ ఖచనోవ్ (రష్యా)పై గెలిచి సెమీఫైనల్లోకి ప్రవేశించారు. నేడు జరిగే సెమీఫైనల్స్‌లో రాఫెల్ నాదల్ (స్పెయిన్)తో ఫెడరర్ (స్విట్జర్లాండ్); జొకోవిచ్‌తో థీమ్ ఆడతారు.

భారత్ శుభారంభం

10-0తో రష్యాపై ఘన విజయం

భువనేశ్వర్: అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) సిరీస్ ఫైనల్స్ టోర్నమెంట్‌లో టీమిండియా అద్భుత విజయంతో బోణీ చేసింది. గురువారం పూల్ 'ఎ' లీగ్ మ్యాచ్‌లో భారత్ 10-0 గోల్స్‌తో రష్యాను చిత్తుగా ఓడించింది. భారత్ తరపున హర్మన్‌ప్రీత్ సింగ్ (32వ, 48వ ని.లో), ఆకాశ్‌దీప్ సింగ్ (41వ, 55వ ని.లో) రెండేసి గోల్స్ చేశారు. నీలకంఠ శర్మ (13వ ని.లో), సిమ్రన్‌జీత్ సింగ్ (19వ ని.లో), అమిత్ రోహిదాస్ (20వ ని.లో), వరుణ్ కుమార్ (33వ ని.లో), గురుసాహెబ్‌జిత్ సింగ్ (38వ ని.లో), వివేక్ సాగర్ (45వ ని.లో) తలా ఓ గోల్ సాధించారు. ఇతర లీగ్ మ్యాచ్‌ల్లో అమెరికా 2-0తో దక్షిణాఫ్రికాపై, పోలాండ్ 4-0తో ఉజ్బెకిస్తాన్‌పై గెలిచాయి. నేడు జరిగే మ్యాచ్‌ల్లో పోలాండ్‌తో భారత్; జపాన్‌తో మెక్సికో; రష్యాతో ఉజ్బెకిస్తాన్ ఆడతాయి.

బాధ్యతగా ఆడాలి: విలియమ్సన్

టేలర్

లండన్: బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో స్వల్ప వ్యవధిలో కోల్పోయిన వికెట్లతో ఇబ్బందులెదుర్కొన్నామని న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ చెప్పాడు. బ్యాట్స్‌మెన్ మరింత బాధ్యతగా ఆడాల్సి వుందని అన్నాడు. 'ఈ మ్యాచ్‌లో ఇరు జట్ల ఫీల్డింగ్ అద్భుతం. మొదట బంగ్లా చక్కగా బ్యాటింగ్ చేసింది. పిచ్ పరిస్థితుల దృష్ట్యా 250 మెరుగైన స్కోరే! దీంతో ఛేదనలో వికెట్లు కాపాడుకుంటే మంచిదని భావించాం. బ్యాటింగ్‌లో కష్టపడితేనే విజయం దక్కుతుంది. అయితే రెండు సార్లు స్వల్పవ్యవధిలో కోల్పోయిన వికెట్లతో కష్టాల్లో పడ్డాం. చివరకు విజయం సాధించినందుకు ఆనందంగా ఉంది' అని విలియమ్సన్ అన్నాడు. బంగ్లాదేశ్‌తో బుధవారం అర్ధరాత్రి దాటాక ముగిసిన ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ 2 వికెట్ల తేడాతో గట్టెక్కింది. మొదట బంగ్లాదేశ్ 49.2 ఓవర్లలో 244 పరుగులు చేసింది. న్యూజిలాండ్ 47.1 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 248 పరుగులు చేసి గెలిచింది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' రాస్ టేలర్ (91 బంతుల్లో 82; 9 ఫోర్లు) కివీస్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. పది ఓవర్లలోపే ఓపెనర్లు గప్టిల్ (25), మున్రో (24) వికెట్లను కివీస్ కోల్పోయింది. ఆ తర్వాత విలియమ్సన్ (40; 1 ఫోర్), టేలర్ మూడో వికెట్‌కు 105 పరుగులు జోడించారు. ఆ తర్వాత కివీస్ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయినా... చివర్లో టెయిలెండర్ సాన్‌ట్నర్ (17 నాటౌట్; 2 ఫోర్లు) పట్టుదలగా ఆడటంతో న్యూజిలాండ్ గట్టెక్కింది.

వస్తానంటే... వద్దన్నారు

డివిలియర్స్ పునరాగమనాన్ని వ్యతిరేకించిన దక్షిణాఫ్రికా

జొహన్నెస్‌బర్గ్: ఈ ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికా దయనీయ పరిస్థితిని చూసి జాలిపడని వారు లేరు. ప్రధాన పేసర్లు స్టెయిన్, ఇన్‌గిడి గాయాలతో దూరం కావడం, బ్యాట్స్‌మెన్ వైఫల్యాలతో ఆ జట్టు వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడింది. ఈ నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు సహా ప్రతి ఒక్కరూ అంటున్న మాట... 'ఏబీ డివిలియర్స్ (ఏబీడీ) ఉంటే ఇలా జరిగేదా?' అని. తనదైన శైలిలో విరుచుకుపడి ఆడే డివిలియర్స్ అవసరమైతే ఇన్నింగ్స్‌లనూ నిర్మించగలడు. అలాంటి ఆటగాడు 2018 మేలో సామాజిక మాధ్యమం ద్వారా సందేశం పంపించి ఉన్నపళంగా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అలసిపోవడంతో పాటు తనలో తపన లేదంటూ ఈ సందర్భంగా ఏబీడీ పేర్కొన్నాడు. నాడు ఈ పరిణామం అందరినీ ఆశ్చర్యపర్చింది. కనీసం అతడు ప్రపంచ కప్ వరకైనా కొనసాగి ఉండాల్సిందన్న వ్యాఖ్యలు వచ్చాయి. అయితే, తర్వాత ఏమనుకున్నాడో ఏమో... పునరాగమనం చేయాలని డివిలియర్స్ భావించాడు. సరిగ్గా ఏప్రిల్ 18న ప్రస్తుత కప్‌నకు 15 మంది సభ్యుల జట్టును ప్రకటించే సమయానికి కెప్టెన్ డు ప్లెసిస్, ప్రధాన కోచ్ ఒటిస్ గిబ్సన్, సెలక్షన్ కమిటీ కన్వీనర్ లిండా జొండిలతో కూడిన జట్టు యాజమాన్యాన్ని కలిసి తన అభిమతం వెల్లడించాడు. కానీ, గత ఏడాది కాలంగా ఎంపిక ప్రక్రియకు ప్రామాణికమైన దేశవాళీ, అంతర్జాతీయ క్రికెట్ ఆడకపోవడంతో వారు ఏబీ ప్రతిపాదనను కనీసం పరిగణించలేదు. అతడిని తిరిగి తీసుకోవడం భావ్యంగా ఉండదని, ముఖ్యంగా నిలకడగా ఆడుతున్న డసెన్ వంటి ఆటగాళ్ల అవకాశాలను దెబ్బతీసినట్లు అవుతుందని కూడా భావించారు. దక్షిణాఫ్రికా జట్టు ప్రపంచ కప్ సన్నాహాల్లో ఉంటే, డివిలియర్స్ ఐపీఎల్ ఆడిన వైనాన్నీ వారు దృష్టిలో పెట్టుకున్నారు. ఇటీవల భారత్‌లో మీడియాతో మాట్లాడిన సందర్భంలోనూ తాను ప్రపంచ కప్ బృందంలో ఉండాల్సిందన్న ఆకాంక్షను వ్యక్తం చేశాడు. మరోవైపు... కప్‌లో దెబ్బతిని ఉన్న తమ జట్టుకు ట్విట్టర్ ద్వారా డివిలియర్స్ ధైర్యం చెప్పాడు. 'మనం జట్టుకు అండగా నిలవడంపై దృష్టిపెట్టడం ముఖ్యం. ఇంకా చాలా దూరం వెళ్లాల్సి ఉంది. కుర్రాళ్లు ఆ పని చేస్తారని విశ్వసిస్తున్నా' అని ట్వీట్ చేశాడు.

మా నిర్ణయం సరైనదే: జొండి

ఈ మొత్తం వ్యవహారంపై సెలక్షన్ కమిటీ కన్వీనర్ లిండా జొండి స్పందిస్తూ... 'రిటైర్ కావొద్దంటూ గతేడాది ఏబీడీని నేను బతిమాలాను. అప్పటికీ ప్రపంచ కప్‌నకు తాజాగా ఉండేలా రాబోయే సీజన్‌ను ప్లాన్ చేసుకోమని అవకాశం కూడా ఇచ్చాను. కప్ కోసం పరిగణనలో ఉండాలంటే స్వదేశంలో శ్రీలంక, పాకిస్తాన్‌తో సిరీస్‌లు ఆడాలనీ చెప్పాం. అతడు వాటిని పట్టించుకోలేదు. రిటైర్మెంట్ ప్రకటనతో తాను ప్రశాంతంగా ఉన్నట్లు చెప్పాడు. తీరా ఏప్రిల్ 18న డివిలియర్స్ ఆలోచన చెప్పేసరికి మేం షాక్ అయ్యాం. అతడి లోటు తీర్చలేనిదే. కానీ, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు కొందరు కుర్రాళ్లు తీవ్రంగా శ్రమించారు. వారికి అవకాశం ఇవ్వాల్సిందే. ఏదేమైనా మా నిర్ణయం విధానాల ప్రకారమే తీసుకున్నాం' అని వివరించాడు.

ధోనితో ఆ లోగో తీయించండి

బీసీసీఐని కోరిన ఐసీసీ

న్యూఢిల్లీ: టీమిండియా మాజీ కెప్టెన్ ధోనికి భారత ఆర్మీ అంటే అభిమానం, గౌరవం. ఇది ఎన్నో సార్లు నిరూపితమైంది. గౌరవ లెఫ్టినెంట్ కర్నల్ హోదా ఉన్న ధోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన పద్మ అవార్డుల కార్యక్రమంలో ఆర్మీ కవాతుతో పురస్కారాన్ని స్వీకరించాడు. పుల్వామా దాడిని తీవ్రంగా ఖండించడమే కాదు... వారిని స్మరిస్తూ ఆసీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో జట్టు మొత్తం ఆర్మీ క్యాపులతో బరిలోకి దిగేలా చేశాడు. తనకు ఆర్మీలో చేరాలనే కోరిక ఉందని చాలాసార్లు చెప్పాడు కూడా. ఇప్పుడు వన్డే ప్రపంచకప్‌లో ధోని కీపింగ్ గ్లౌజ్‌పై 'బలిదాన్ బ్యాడ్జ్' (ఆర్మీకి చెందిన ప్రత్యేకమైన లోగో) వేయించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో ఫెలుక్‌వాయెను స్టంపౌట్ చేయడం ద్వారా ఈ గ్లౌజ్‌పై ఉన్న లోగో అందరికంటా పడింది. అతని దేశభక్తి ఉన్నతమైనదే అయినా... దీనిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ధోనితో ఆ లోగోను తీయించాల్సిందిగా భారత క్రికెట్ నియంత్రణ మండలికి విజ్ఞప్తి చేసింది. ఐసీసీ నిబంధనల ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల్లో ఆటగాళ్ల దుస్తులు, కిట్ సామాగ్రిపై జాతి, మత, రాజకీయ సందేశాత్మక గుర్తులు ఉండరాదు. ఈ నేపథ్యంలో బీసీసీఐని ఆ గుర్తు తీయించాలని కోరామని ఐసీసీ జనరల్ మేనేజర్ (కమ్యూనికేషన్స్) ఫర్లాంగ్ వెల్లడించారు.

మాజీ చాంపియన్ల సమరం

పాక్‌తో తలపడనున్న శ్రీలంక • బ్యాటింగ్‌పై లంక ఆందోళన

మధ్యాహ్నం 3 గంటల నుంచి స్టార్‌స్పోర్ట్స్-1లో ప్రత్యక్ష ప్రసారం

సర్ఫరాజ్

బ్రిస్టల్: వరుస ప్రపంచకప్‌ల చాంపియన్లు పాకిస్తాన్ (1992), శ్రీలంక (1996) జట్లు నేడు 'ఢీ'కొనేందుకు సిద్ధమయ్యాయి. ఇరు జట్లు తొలి మ్యాచ్‌లో చేతులెత్తేసినా... రెండో మ్యాచ్‌లో విజయం సాధించాయి. అయితే శ్రీలంక కంటే పాకిస్తానే కాస్త పటిష్టంగా కనిపిస్తోంది. గత మ్యాచ్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌కు గట్టి షాక్ ఇచ్చిన పాక్ ఇపుడు రెండో విజయంపై కన్నేసింది. బ్యాటింగ్ కూడా బలపడటంతో శ్రీలంకకు కష్టాలు తప్పేలాలేవు. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌తో పాకిస్తాన్ టాపార్డర్ బ్యాట్స్‌మెన్ ఫామ్‌లోకి వచ్చారు. బాబర్ ఆజమ్, హఫీజ్, కెప్టెన్ సర్ఫరాజ్ అర్ధసెంచరీలతో ఊపు మీదున్నారు. బౌలింగ్‌లో వాహబ్ రియాజ్, షాదాబ్ ఖాన్, ఆమిర్‌లు నిలకడగా వికెట్ తీస్తున్నారు. మరోవైపు కరుణరత్నె సారథ్యంలోని లంక మాత్రం రెండు మ్యాచ్‌ల్లోనూ ఇంకా బ్యాటింగ్‌లో సత్తా చాటలేకపోయింది. రెండు మ్యాచ్‌ల్లో 50 ఓవర్ల కోట పూర్తిగా ఆడనేలేదు. మొదటి మ్యాచ్‌లో కివీస్ ధాటికి బ్యాట్లెత్తిన లంక బ్యాట్స్‌మెన్... తర్వాత క్రికెట్ కూన అఫ్గానిస్తాన్‌పై కూడా జోరు కనబర్చలేకపోయారు. చచీ చెడి 201 పరుగులు చేశారు. అఫ్గాన్ బ్యాటింగ్ వైఫల్యంతో మూల్యం చెల్లించుకుంది కానీ లేదంటే లంక రెండో మ్యాచ్ కూడా ఓడిపోయేది. వరల్డ్‌కప్‌లో లంకపై పాకిస్తాన్‌కు ఘనమైన రికార్డు ఉంది. ఇప్పటిదాకా ఏ ప్రపంచకప్‌లోనూ పాక్‌పై లంక గెలవలేకపోయింది. ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ ఓటమినే మూటగట్టుకుంది. ఇపుడు ఈ మరక చెరిపేసుకోవాలంటే లంక ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాలి.

కరుణరత్నె

రుతురాజ్ 187 నాటౌట్

శ్రీలంక 'ఎ'పై భారత్ 'ఎ' విజయం

బెల్గామ్: ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ (136 బంతుల్లో 187 నాటౌట్; 26 ఫోర్లు, 2 సిక్స్‌లు) తన కెరీర్‌లోనే గొప్ప ఇన్నింగ్స్ ఆడటంతో... శ్రీలంక 'ఎ'తో గురువారం జరిగిన తొలి అనధికారిక వన్డే మ్యాచ్‌లో భారత్ 'ఎ' 48 పరుగుల తేడాతో గెలిచింది. వర్షం కారణంగా 42 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్ 'ఎ' నాలుగు వికెట్లకు 317 పరుగులు చేసింది. రుతురాజ్ రెండో వికెట్‌కు అన్‌మోల్‌ప్రీత్ సింగ్ (67 బంతుల్లో 65; 6 ఫోర్లు)తో కలిసి 163 పరుగులు... మూడో వికెట్‌కు ఇషాన్ కిషన్ (34 బంతుల్లో 45; 4 ఫోర్లు, సిక్స్)తో కలిసి 99 పరుగులు జోడించాడు. అనంతరం 318 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక 'ఎ' 42 ఓవర్లలో ఆరు వికెట్లకు 269 పరుగులు చేసి ఓడిపోయింది. షెహాన్ జయసూర్య (120 బంతుల్లో 108 నాటౌట్; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ సెంచరీ చేసినా ఫలితం లేకపోయింది. భారత 'ఎ' బౌలర్లలో మయాంక్ మార్కండే రె

ఆ ఆటోడ్రైవర్ క్షేమం..!

- వారసత్వ భూమికోసం పోరాటం...
- రెవెన్యూ అధికారులు అన్యాయం చేశారంటూ సీఎంకు లేఖ..సెల్ఫీ వీడియో
- అనంతరం ముగ్గురు పిల్లలతో సహా అదృశ్యం
- రంగంలోకి పోలీసులు...ప్రత్యేక బృందాల ఏర్పాటు
- నాలుగు గంటల్లోనే కేసును ఛేదించిన ఓయూ పోలీసులు

పిల్లలతో పాటు భువనగిరి వద్ద పోలీసులకు చిక్కిన మల్లారెడ్డి

హైదరాబాద్ : తనకు వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరుమీదకు మార్చాలంటూ అధికారులను వేడుకున్నా పట్టించుకోక పోవడంతో తన పిల్లలతో సహా ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మల్లారెడ్డి అనే ఆటో డ్రైవర్ ఎట్టకేలకు సురక్షితంగా పోలీసులకు చిక్కాడు. ఓయూ పోలీసుల కథనం మేరకు నగరానికి చెందిన మల్లారెడ్డి అనే ఆటోడ్రైవర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖరాసి, సెల్ఫీవీడియో తీసి గురువారం తన ముగ్గురి పిల్లలతో సహా అదృశ్యమయ్యాడు. ఆ వీడియో వైరల్‌గా మారడం, ఆయన భార్య సరిత ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు బాధితుని ఆచూకీకోసం రంగంలోకి దిగి అదృశ్యమైన నాలుగు గంటల్లోనే అతన్ని పట్టుకుని చావు ముప్పునుంచి తప్పించారు.

పట్టా ఇవ్వడం లేదనే...

పెద్దపల్లి జిల్లా పెగడపల్లికి చెందిన మల్లారెడ్డి కొన్నేళ్ల క్రితం బతుకుదెరువుకోసం తన కుటుంబీకులతో నగరానికి వచ్చి తార్నాకలో ఉంటూ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా, మల్లారెడ్డి తండ్రి నారాయణరెడ్డి మరణించడంతో ఆయనపేరు మీద ఉన్న భూమి విరాసత్ కావాలంటూ రెవెన్యూ మండలంలో దరఖాస్తు చేసుకున్నాడు. సర్వేలో తనపేరు మీద విరాసత్‌వచ్చినా వీఆర్ఓ,వీఏఓలు పట్టా ఇవ్వకుండా అతడిని గతమూడేళ్లుగా తిప్పుతున్నారు. దీంతో మానసిక వేదనకు గురైన మల్లారెడ్డి తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశాడు. అధికారుల తీరుతో మానసిక వేదనకు గురయ్యానని, తన చావు తరువాతనైనా తన తండ్రిపేరున ఉన్న భూమిని తన తల్లిపేరు మీదకు మార్చాలని ఆ లేఖలో కోరాడు. అలాగే సెల్ఫీ వీడియో తీసి వాట్సప్ గ్రూపుల్లో పోస్టుచేశాడు. తన ముగ్గురు పిల్లలు ప్రశాంతి(10), శ్రీవాణి(8), మణికంఠ జ్ఞానేశ్వర్‌రెడ్డి(6)లను తీసుకుని వారికి చెప్పులు కొనిస్తానని భార్యకు చెప్పి గురువారం ఉదయం 10 గంటలకు తన ఆటోలో బయలుదేరాడు. ఆటోను తార్నాక సండే మార్కెట్‌లో నిలిపి తన ముగ్గురుపిల్లలను తీసుకుని కనిపించకుండా పోయాడు. వాట్సాప్ గ్రూపుల్లో వైరల్‌గా మారిన సెల్ఫీ వీడియో విషయం తెలుసుకున్న మల్లారెడ్డి భార్య సరిత అప్రమత్తమై ఓయూ పోలీసులకు ఫిర్యాదుచేసింది. ఓయూ పోలీసులు మల్లారెడ్డి ఆచూకీ ప్రయత్నాలు చేపట్టారు. సీసీకెమెరాల ఫుటేజ్ ఆధారంగా ఆటోను ట్రేస్‌చేసినా ఫలితం కనిపించలేదు. దీంతో మల్లారెడ్డి సెల్‌ఫోన్‌కు ప్రయత్నించినా కాల్ కలవలేదు. అయితే పోలీసులు మల్లారెడ్డి వరంగల్‌వైపు వెళ్లే బస్సెక్కినట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే మల్లారెడ్డి ఫోన్ అందుబాటులోకి రావడంతో ఫోన్ సిగ్నల్ టవర్ ద్వారా ట్రేస్ చేసిన పోలీసులు అతను తన ముగ్గురు పిల్లలతో కలిసి భువనగిరి ఎల్లమ్మగుడి వద్ద తిరుగుతున్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడకువెళ్లి పట్టుకున్న పోలీసులు వారిని క్షేమంగా ఇంటికి చేర్చారు. దీన్ని మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి చెప్పారు.

చందూరు ఎంపీపీ ఎన్నిక నిర్వహించేదెలా?

విచిత్ర పరిస్థితిపై స్పష్టతనివ్వాలని ఈసీకి లేఖ

సాక్షి ప్రతినిధి, నిజామాబాద్: నిజామాబాద్ జిల్లా చందూరు మండలం ఎంపీపీ ఎన్నిక విషయంలో విచిత్ర పరిస్థితి నెలకొంది. ఈ మండలంలో మొత్తం మూడు ఎంపీటీసీ స్థానాలుండగా, కాంగ్రెస్ పార్టీ రెండు ఎంపీటీసీ స్థానాలను గెలుచుకుంది. ఒక స్థానంలో టీఆర్ఎస్ విజయం సాధించింది. ఎంపీపీ ఎన్నిక జరగాలంటే నామినేషన్ వేసే అభ్యర్థి (ఎంపీటీసీ)కి మరో ఎంపీటీసీ ప్రతిపాదించాల్సి ఉండగా, ఇంకో ఎంపీటీసీ బలపర్చాలనే నిబంధన చట్టంలో ఉంది. ఇప్పుడు కాంగ్రెస్‌కు ఇద్దరే ఎంపీటీసీలుండటంతో వీరిలో ఎంపీపీ అభ్యర్థి మినహాయిస్తే ప్రతిపాదించేందుకు ఒక్క ఎంపీటీసీ మాత్రమే మిగులుతారు. బలపరిచే మరో ఎంపీటీసీ కాంగ్రెస్‌కు లేరు. మూడో ఎంపీటీసీ స్థానాన్ని టీఆర్ఎస్ గెలుచుకుంది. దీంతో ఈ మండల ఎంపీపీ ఎన్నిక ఎలా నిర్వహించాలో తెలియక జిల్లా అధికారులు తలలు పట్టుకుంటున్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. గురువారం రాత్రి వరకు ఈ అంశంపై ఎలాంటి ఆదేశాలు అందలేదని, శుక్రవారం ఉదయం 10 గంటలలోపు ఆదేశాలు వస్తే ఎంపీపీ ఎన్నిక ఉంటుందని, లేనిపక్షంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముందుకెళతామని చందూరు ఇన్‌చార్జి ఎంపీడీఓ వేణుగోపాల్ 'సాక్షి'ప్రతినిధితో పేర్కొన్నారు.

వరంగల్‌లో యాంటీ పాల్యూషన్ ఆర్మీ

వరంగల్ న్యాయసేవా సంస్థ కార్యదర్శి జి.విక్రమ్ వెల్లడి

వరంగల్ లీగల్: వరంగల్ జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో 'ఏపీఎన్ఏ(అప్నా) యాంటీ పొల్యూషన్ ఆర్మీ'ని ఏర్పాటు చేసినట్లు సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.విక్రమ్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఉందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించడానికి దీనిని ఏర్పాటు చేశామని చెప్పారు. వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ సామాజిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలకునే వ్యక్తులు, సంస్థలు, అసోసియేషన్‌లు స్వచ్ఛందంగా ప్రమాణపత్రంపై సంతకం చేయడంతో పాటు ఆచరణాత్మకంగా ఉండడం మొదటి షరతుగా ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా పరిధిలో రోజువారీగా తలెత్తే పర్యావరణ సమస్యల పరిష్కారానికి ఈ ఆర్మీ స్వచ్ఛందంగా పనిచేస్తుందని, న్యాయసేవా సంస్థ యాంటీ పొల్యూషన్ ఆర్మీకి నేతృత్వం వహిస్తుందని, ఆయా ప్రభుత్వ శాఖలను సైతం భాగస్వాములను చేస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు వ్యక్తులు, అపార్ట్‌మెంటు అసోసియేషన్లు, కాలనీ అభివృద్ధి కమిటీలు, స్వచ్ఛంద సంస్థలకు చెందిన 1,300 మంది 'ఆర్మీ' సభ్యులుగా చేరారన్నారు. వారికి పర్యావరణంపై సంపూర్ణ అవగాహన కల్పించిన తరువాత ప్రజలను చైతన్యపరిచే విధంగా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఆర్మీ సభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పని ప్రదేశంలో ఏదైనా ఒకచోట మొక్కనాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని, అలాగే ప్లాస్టిక్ వాడకం అపివేసి ఇతరులకు ఆ విషయం చెప్పాలని పేర్కొన్నారు. యాంటీ పొల్యూషన్ ఆర్మీ కార్యాచరణ నిరంతరం యజ్ఞంలా కొనసాగుతుందని జడ్జి విక్రమ్ వివరించారు.

పాకాలలో ఫ్యాన్ త్రోటెడ్ లిజర్డ్



ఖానాపురం : వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురంలోని పాకాల సరస్సు, అటవీ ప్రాంతంలో అనేక జీవరాశులు మనుగడ సాగిస్తుంటాయి. అరుదైన జాతులు పాకాలలో అదర్శనమిస్తుంటాయి. తాజాగా పాకాల, పందెం అడవుల్లో ఫ్యాన్ త్రోటెడ్ లిజర్డ్(తొండ మాదిరిగా ఉండేది) కనిపించడం విశేషం. వర్షాకాలానికి ముందు మాత్రమే దీని మెడ భాగంలో ఉబ్బుగా వస్తూ ఉంటుంది. ఇది ఫ్యాన్ మాదిరిగా ఉండి దానితో ఊపిరి లోపలకు తీసుకుంటుంది. కాగా, ఆ తర్వాత సీజన్‌లో ఇది కనిపించడం అరుదే. ఈ లిజర్డ్ ఉనికి కేరళ రాష్ట్రంలో మాత్రమే ఉండగా ప్రస్తుతం పాకాల, పందెం అడవుల్లో గుర్తించినట్లు ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ, వైల్డ్ ఫొటోగ్రాఫర్ శ్యాంసుందర్, డీఎఫ్ఓ పురుషోత్తం తెలిపారు.

నౌకాదళ ఉద్యోగి ఆత్మహత్య

కుభీర్ (ముధోల్): నౌకాదళంలో సెయిలర్‌గా పనిచేస్తున్న నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పార్డి(బీ) గ్రామానికి చెందిన కన్నాల ఆకాశ్ (22) ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల కథకం ప్రకారం.. ఆకాశ్ తొమ్మిది నెలల క్రితం నౌకాదళంలో చేరాడు. మహారాష్ట్రలోని పుణే జిల్లా లోనోవాల ప్రాంతంలో ఉంటున్నాడు. బుధవారం తెల్లవారుజామున నాలుగు గంటలప్రాంతంలో అతను గదిలో ఫ్యాన్‌కు దుప్పటితో ఉరేసుకున్నట్లు నౌకాదళ అధికారులు గమనించారు. వెంటనే పార్డి(బి)లోని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. గురువారం పోస్‌మార్టం అయ్యాక మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. ఆకాశ్ మృతికి గల కారణాలు తెలియరాలేదు. నౌకాదళ అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.

గ్రామంలో విషాదం

ఆకాశ్ మృతితో గ్రామంలో విషాదం అలుముకుంది. నౌకాదళంలో చేరి దేశసేవ చేస్తారని అనుకున్న గ్రామస్తులకు అతని మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసింది. మృతుడి కుటుంబసభ్యుల రోదనలు కలచివేశాయి. ఆకాశ్ అంత్యక్రియల్లో స్నేహితులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మృతుడికి తల్లిదండ్రులతోపాటు చెల్లెలు, తమ్ముడు ఉన్నారు.

వడదెబ్బకు 5 వేల కోడి పిల్లలు మృతి

సుమారు రూ.5 లక్షల నష్టం

చనిపోయిన కోడి పిల్లలను ట్రాక్టర్‌తో తరలిస్తున్న దృశ్యం

బచ్చన్నపేట : జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో వడదెబ్బకు భారీ సంఖ్యలో కోడి పిల్లలు మృతి చెందాయి. నూకల రమేశ్‌రెడ్డి అనే వ్యక్తి తన వ్యవసాయ క్షేత్రంలో కోళ్ల ఫారం నడిపిస్తున్నాడు. ఇటీవలే 10 వేల కోడి పిల్లలను తీసుకొచ్చి పెంచుతున్నాడు. ఎండల తీవ్రత, వడగాడ్పులకు గురువారం కోడిపిల్లలన్నీ సొమ్మసిల్లిపోవడంతో గమనించిన యజమాని రక్షణ చర్యలు చేపట్టినా ఐదు వేల పిల్లలు చనిపోయాయి. సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లినట్లు రమేశ్‌రెడ్డి తెలిపారు. ఒక్కో కోడి పిల్ల ఖరీదు రూ.46 ఉంటుందని, వాటికి దాణా పెడుతూ 15 రోజులుగా పెంపకానికి ఒక్కోదానికి ఇప్పటి వరకు రూ.100 వెచ్చించినట్లు పేర్కొన్నాడు. మండల పశువైద్యాధికారి రమేశ్, వీఆర్వో కనుకరాజు చనిపోయిన కోడి పిల్లలను పరిశీలించగా, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని బాధితుడు వినతిపత్రం అందజేశాడు.

పిచ్చికుక్క స్వైర విహారం

40 మందికి గాయాలు

పిచ్చి కుక్క కాటుకు గాయాలపాలైన బాధితులు

ఇల్లెందు: భద్రాద్రి జిల్లా ఇల్లెందులో పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు బుగ్గవాగు, ఎల్‌బీఎస్ నగర్, నంబర్ 2 బస్తీ, బర్లపెంట, ముకుందాపురం, రేపల్లెవాడ, ములుగు, సత్యనారాయణపురం ఏరియాలో ఒకే కుక్క సుమారు 40 మందిని కరిచింది. వీరిలో ఎల్లమ్మ, జె.శారద, బక్కయ్య, సత్తి, వినోద్, పాషా, జి. వెంకన్న, జె.లింగయ్య, రవీందర్, పిచ్చిరెడ్డి, ప్రసాద్, మంగమ్మ, వెంకటేష్, సంతోష్‌బాబు, ఆంజనేయులు, ఖాజా, రాములు, కిషోర్, తారక్, ప్రణయ్, పాండు, రాజు, వెంకట్, లింగయ్య, ఎల్లయ్య, వెంకన్న తదితరులు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని మొదట ఇల్లెందు ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లి, మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి కాటు వేసిన కుక్కను హతమార్చాలని పట్టణ ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రేమ్‌కుమార్ హత్య హేయం

- హత్యా రాజకీయాలను నిలువరిస్తాం: కె.లక్ష్మణ్
- బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేకపోతున్న టీఆర్ఎస్
- బీజేపీ కార్యకర్తలపై ఈగ కూడా వాలనివ్వం: డీకే అరుణ

విలేకరులతో మాట్లాడుతున్న కె.లక్ష్మణ్. చిత్రంలో డీకే అరుణ, జితేందర్‌రెడ్డి తదితరులు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: దేవరకద్ర మండలం డోకూరులో బీజేపీ కార్యకర్త ప్రేమ్‌కుమార్ హత్య హేయమైనదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు బీజేపీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాజ్యాంగబద్ధంగా నిలువరించేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. గురువారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం డోకూరులో ప్రేమ్‌కుమార్ కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నమ్మిన సిద్ధాంతాల కోసం ఎంపీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పనిచేసిన ప్రేమ్‌కుమార్‌ను అధికార పార్టీ నాయకులు వేట కొడవళ్లతో నరికి చంపారని, దీన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పెరిగిన ఓటు బ్యాంకు, ఫలితాలు టీఆర్ఎస్ నాయకులకు మింగుడు పడటం లేదన్నారు. పశ్చిమ బెంగాల్ తరహాలో సీఎం కేసీఆర్ బీజేపీని టార్గెట్ చేశారని, బీజేపీ కార్యకర్తలపై కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ కుమార్తె కవిత, సన్నిహితుడు వినోద్ ఓడిపోవడం, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణను జీర్ణించుకోలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. దొడ్డిదారిన గ్రామాల్లోని బీజేపీ కార్యకర్తలను అణచివేస్తామంటే అది టీఆర్ఎస్ పార్టీ నాయకుల అవివేకమేనన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కితే తిరుగుబాటు తప్పదని, తాటాకు చప్పుళ్లకు బీజేపీ భయపడదన్నారు.

ప్రేమ్‌కుమార్ కుటుంబాన్ని ఆదుకుంటాం...

ప్రేమ్‌కుమార్ కుటుంబాన్ని బీజేపీ ఆదుకుంటుందని, ఇకపై ఆ కుటుంబ బాధ్యతను పార్టీయే తీసుకుంటుందని లక్ష్మణ్ తెలిపారు. అతడి త్యాగం వృథా కానివ్వమని, కల్వకుంట్ల కుటుంబ కబంద హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడేందుకు బీజేపీ ప్రజల పక్షాన పోరాటాలు చేస్తుందన్నారు. దేశ స్థాయిలో ప్రేమ్‌కుమార్ హత్యపై బీజేపీ అధిష్టానం, కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ప్రేమ్‌కుమార్ మృతిపట్ల తీవ్ర సంతాపాన్ని తెలిపారన్నారు. మాజీ మంత్రి డీకే అరుణ మాట్లాడుతూ.. జిల్లాలో బీజేపీ కార్యకర్తలు గత పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో చిత్తశుద్ధితో పనిచేశారని, దీన్ని జీర్ణించుకోలేని అధికార పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు బీజేపీ కార్యకర్తలను టార్గెట్ చేశారని ఆరోపించారు. తాము చూస్తూ ఊరుకునేది లేదని, బీజేపీ కార్యకర్తలపై ఈగ కూడా వాలకుండా కాపాడుకుంటామన్నారు. మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో టీఆర్ఎస్ పతనం ప్రారంభమైందని అన్నారు. సమావేశంలో మాజీ మంత్రి విజయరామారావు, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, నాయకులు పడాకుల బాల్‌రాజ్, శ్రీవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లోకి సీతక్క?

- ములుగు ఎమ్మెల్యే చేరికపై రెండు రోజులుగా ప్రచారం
- కాంగ్రెస్‌ను వీడేది లేదని స్పష్టం చేసిన ఎమ్మెల్యే
- తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెల్లడి

ములుగు

కాంగ్రెస్ తరపున ములుగు ఎమ్మెల్యేగా గెలిచిన ధనసరి అనసూయ(సీతక్క) టీఆర్ఎస్‌లో చేరనున్నారనే ప్రచారం స్థానికంగా సాగుతోంది. ఈ విషయం రెండు రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనికి తోడు గురువారం ఓ ప్రధాన టీవీ చానల్‌లో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో పాటు సీతక్క సైతం కారు ఎక్కనున్నట్లు స్క్రోలింగ్ రావడంతో పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు హన్మకొండలోని సీతక్క నివాసానికి వెళ్లారు. మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఘోర పరాజయం పాలు కావడంతోనే ఆమె టీఆర్ఎస్‌లోరకి చేరాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతుండగా, అధికార పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది.

పార్టీలో చేరగానే పదవి.. ఆపై ఎమ్మెల్యే

టీడీపీలో ఉన్న సీతక్క గత ఏడాది అక్టోబర్‌లో కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఆమెకు ఏఐసీసీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా పదవి ఇవ్వడంతో పాటు ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న పొదెం వీరయ్యను కాదని ఆమెకు అసెంబ్లీ టికెట్ కూడా ఇచ్చారు. ఆ ఎన్నికల్లో సీతక్క భారీ మెజార్టీతో గెలిచారు. ఆ తర్వాత కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరినా సీతక్క మాత్రం అలాగే కొనసాగుతున్నారు. ప్రస్తుతం ములుగు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతుండటంతో సీతక్క మరో వారం రోజుల్లో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకుంటారని ప్రచారం సాగుతోంది.

అదంతా తప్పుడు ప్రచారమే..

కొంతమంది నాయకులు గతంలోనే టీఆర్ఎస్‌లో చేరాలని కోరినా తాను వెళ్లలేదని సీతక్క స్పష్టం చేశారు. ఇప్పుడు మళ్లీ టీఆర్ఎస్ నాయకులు ఇదే విషయంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో నిజం లేదని, కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు.

స్నేహితులు కొట్టారని..

- రైలుకు ఎదురుగా వెళ్లి యువకుడి ఆత్మహత్య
- జనగామలో ఘటన

ఆందోళన చేస్తున్న యువకులకు నచ్చజెపుతున్న పోలీసులు

జనగామ : జనగామ జిల్లా కేంద్రం వీవర్స్‌కాలనీకి చెందిన బోగ సాయిప్రసాద్(21) అనే యువకుడు స్నేహితులు కొట్టారని మనస్తాపంతో రైలుకు ఎదురుగా వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో సమాచారం రావడంతో రైల్వే పోలీసులు అక్కడికి వెళ్లి రైలు పట్టాలపై ఉన్న మృతదేహాన్ని జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. మృతుడి వద్ద దొరికిన ఆధారాలతో పోలీసులు అతడి ఇంటికి వెళ్లి ఆరాతీశారు. ఈ సందర్భంగా సూసైడ్ నోట్.. స్నేహితులు కొట్టిన వీడియో పుటేజీలను స్వాధీనం చేసుకున్నారు. బీ ఫార్మసీ చేసిన సాయిప్రసాద్.. 'నా చావుకు ఇద్దరు స్నేహితులు కారణం'అంటూ ఐదు పేజీల సూసైడ్ నోట్ రాసి పెట్టాడు. వరుణ్, పవన్ అనే స్నేహితులు తనను ఫంక్షన్ హాల్ వద్దకు తీసుకెళ్లి విచక్షణారహితంగా కొట్టారని, వారికి శిక్షపడేలా చూడాలని అందులో పేర్కొన్నాడు.

స్నేహితుల ఇంటి వద్ద ధర్నా

సాయిప్రసాద్ మృతికి ఆ ఇద్దరు స్నేహితులే కారణమంటూ.. కుటుంబసభ్యులతో పాటు మిత్రులు, బంధువులు వారి ఇళ్ల ఎదుట మృతదేహంతో ధర్నాకు దిగారు. పవన్ ఇంటి తలుపులు బద్దలు కొట్టి లోనికి వెళ్లే ప్రయత్నం చేశారు. ఏసీపీ వినోద్ కుమార్, సీఐ సంతోష్ సిబ్బందితో అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటు చేసుకోవడంతో పోలీసులు స్వల్పంగా లాఠీ చార్జి చేశారు. సాయిప్రసాద్ ఆత్మహత్యకు కారణమైన వారిని అదుపులోకి తీసుకుని.. విచారణ చేపట్టి న్యాయం చేస్తామని ఏసీపీ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రైల్వే పోలీసుల నుంచి కేసును తమ పరిధిలోకి తీసుకుంటామని చెప్పారు.

సౌదీలో రాష్ట్ర యువకుడి కష్టాలు

ఆదుకోవాలని కోరుతూ సోషల్ మీడియాలో పోస్టు

బాధితుడు కృష్ణ

మేడిపెల్లి(వేములవాడ): ఉన్న ఊరిలో ఉపాధి కరువై ఎడారి దేశాలకు వెళ్తే.. ఏజెంట్ చేసిన మోసంతో నరకయాతన అనుభవిస్తున్నాడో యువకుడు. జగిత్యాల జిల్లా మేడిపెల్లి మండలంలోని వల్లంపెల్లి గ్రామానికి చెందిన ఎల్ల కృష్ణ పదిరోజుల క్రితం సౌదీకి వెళ్లాడు. వెళ్లే సమయంలో ఏజెంట్ చెప్పిన పనికి అక్కడ వెళ్లాక చేస్తున్న పనికి పొంతన లేకపోవడం.. అది కష్టంగా ఉండడంతో నరకం అనుభ విస్తున్నాడు. దీనిపై కృష్ణ.. సోషల్ మీడియాలో చేసిన పోస్టు వైరల్ అయింది. కృష్ణకు భార్య కల్యాణి, ఇద్దరు కుమారులు. వీరితో పాటు తండ్రి గంగారాం, తల్లి లక్ష్మి ఉన్నారు. వీరు ముంబైలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. కాగా ఐదు నెలల క్రితం కృష్ణ, భార్యతో సహా వల్లంపెల్లికి వచ్చాడు. ఊరిలో పనిలేకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారింది. దీంతో గల్ఫ్ వెళ్లాలన్న ఆశతో ఊరిలోనే ఉన్న మిత్రుడు జీవన్‌రెడ్డికి చెప్పాడు. అతని సలహాతో హైదరాబాద్‌లోని ఓ కంపెనీ నుంచి సౌదీకి వీసా తెప్పించుకున్నాడు. సౌదీలోని ధమామ్‌లో ఓ హోటల్‌లో సర్వర్ పని అని చెప్పి రూ.లక్ష వరకు తీసుకొని మే 28న సౌదీకి పంపారు. అక్కడ ఉన్న కంపెనీ కృష్ణను ఎడారిలో గొర్ల కాపరిగా పనిలో పెట్టుకుంది. కంగుతిన్న కృష్ణ తనకు హైదరాబాద్‌లో చెప్పింది ఒకటని ఇక్కడికొచ్చాక మరొక పని చెబుతున్నారని.. తిండితిప్పలు లేవని కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పాడు. తనను ఇంటికి రప్పించాలని కోరుతున్నాడు.

నా కొడుకును ఇంటికి రప్పించండి..

గ్రామానికి చెందిన జీవన్‌రెడ్డి నా కొడుకును సౌదీ పంపిండు. అక్కడ తిండితిప్పలు లేక కాలం గడుపుతుండు. నా కొడుకు ఇంటికొచ్చేలా చేయండి.

– లక్ష్మి, కృష్ణ తల్లి

ఫోన్ నంబర్ మాత్రమే ఇచ్చాను

కృష్ణ నా ఫ్రెండ్. తనకు బాకీలు అయ్యాయని ఏదైన పనిచూపాలని అడిగితే హైదరాబాద్‌లో నాకు తెలిసిన కన్సల్టింగ్ కంపెనీ ఫోన్ నంబర్ ఇచ్చిన. కృష్ణ వారితోనే మాట్లాడుకుని సౌదీ వెళ్లాడు. దీంట్లో నాకు ఎలాంటి సంబంధం లేదు.

– జీవన్‌రెడ్డి, ఏజెంటు

ఈదురుగాలుల బీభత్సం!

- పలు చోట్ల నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు
- శిథిలావస్థలోని కోళ్లఫారం కూలి ఒకరు మృతి

భువనగిరి జిల్లా ఆత్మకూర్.ఎం మండలం కప్రాయిపల్లిలో నేలకూలిన స్తంభాలు

నల్లగొండ జిల్లా మునుగోడులోని రామాలయంలో కూలిపోయిన ధ్వజస్తంభం

సాక్షి నెట్‌వర్క్: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్, ముప్కాల్ మండలాల్లో గురువారం ఈదురుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. దీంతో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్.ఎం మండలంలోని తుక్కాపురం రహీంఖాన్‌పేట, కూరెళ్ల, రాఘవాపురం, కప్రాయిపల్లి, తీరెపాక తదితర గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. యాదగిరిగుట్ట మండలంలోని దాతరుపల్లిలో గొర్రెల కాపరి గొర్ల శ్రీనివాస్ (35) శిథిలావస్థలో ఉన్న కోళ్లఫారంలోకి తలదాచుకునేందుకు వెళ్లడంతో ఈదురుగాలుల ధాటికి కూలిపోవడంతో అతను అక్కడికక్కడే మృతిచెందాడు. మోత్కూరు మండలంలో 57కుపైగా విద్యుత్ స్తంభాలు నేలకూలినట్లు అధికారులు తెలిపారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలం కొరటికల్ గ్రామంలోని పెద్ద నర్సింహ అనే రైతు పశువుల కొట్టంపై పిడుగు పడి అందులోని వ్యవసాయ పనిముట్లు, నాలుగు మేకలు, ఎడ్ల బండి కాలిపోయాయి. సింగారం, ఊకొండి, మునుగోడు, చీకటిమామిడి తదితర గ

జిన్‌పింగ్‌తో సై.. ఇమ్రాన్‌కు నై

- కిర్గిజిస్తాన్‌లో జూన్ 12 నుంచి ఎస్‌సీవో సమావేశం
- చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ కానున్న మోదీ

జిన్‌పింగ్ ఇమ్రాన్

బీజింగ్/న్యూఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీకి మరోసారి ముహూర్తం ఖరారైంది. కిర్గిజిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో జూన్ 12-14 మధ్య జరిగే షాంఘై సహకార సదస్సు(ఎస్‌సీవో) సందర్భంగా వీరిద్దరూ సమావేశమవుతారని చైనాలో భారత రాయబారి విక్రమ్ మిస్రి తెలిపారు. షాన్‌డాంగ్ ప్రావిన్సులో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మిస్రి మాట్లాడుతూ..'ఇటీవలికాలంలో భారత్, చైనాలు సుస్థిరమైన సంబంధాలను ఏర్పాటు చేసుకోవడంలో సఫలమయ్యాయి. గతేడాది మోదీ, షీ జిన్‌పింగ్‌లు నాలుగుసార్లు సమావేశమయ్యారు. వుహాన్‌లో 2018లో జరిగిన చరిత్రాత్మక భేటీతో ఇరుదేశాల మధ్య సంబంధాలు సరికొత్త ఎత్తుకు చేరుకున్నాయి. భారత్-చైనాల మధ్య గతేడాది ద్వైపాక్షిక వాణిజ్యం రూ.6.57 లక్షల కోట్ల(95 బిలియన్ డాలర్లు)కు నమోదుకాగా, ఈ ఏడాది రూ.6.92 లక్షల కోట్ల(100 బిలియన్ డాలర్లు)కు చేరుకోనుంది' అని పేర్కొన్నారు.

ఇమ్రాన్‌తో భేటీకి నో..

షాంఘై సదస్సు సందర్భంగా పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌తో మోదీ సమావేశం కాబోరని భారత విదేశాంగ శాఖ తెలిపింది. పాక్ విదేశాంగ కార్యదర్శి సోహైల్ మహమూద్ ఇటీవల భారత్‌లో ప్రైవేటుగా పర్యటించిన నేపథ్యంలో మోదీ-ఇమ్రాన్ సమావేశమవుతారని వార్తలు వచ్చాయి. దీంతో ఈ విషయమై భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి కుమార్ స్పందిస్తూ.. 'ఇమ్రాన్, మోదీల మధ్య ఎలాంటి భేటీ ఖరారు కాలేదు. పాక్ కార్యదర్శి సోహైల్ తన వ్యక్తిగత హోదాలో మూడ్రోజుల భారత పర్యటనకు వచ్చారు. ఆయన పర్యటనకు, ఇరుదేశాల ప్రధానుల మధ్య భేటీకి ఎలాంటి సంబంధం లేదు' అని స్పష్టం చేశారు. పుల్వామా ఉగ్రదాడి, ప్రతీకారంగా భారత్ చేసిన వైమానిక దాడులతో పాక్-ఇండియాల మధ్య సంబంధాలు తీవ్రంగా దిగజారిన సంగతి తెలిసిందే. ఇటీవల రెండోసారి ప్రధానిగా మోదీ ఎన్నికైన అనంతరం ఫోన్‌చేసిన ఇమ్రాన్‌ఖాన్ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు.

నంబర్ 2



- అన్ని మంత్రివర్గ సంఘాల్లోనూ ఆయనకు చోటు
- నీతి ఆయోగ్‌లోఎక్స్ అఫిషియో సభ్యుడిగా నియామకం
- నిర్మలా సీతారామన్‌కు ఏడు కమిటీల్లో స్థానం
- రాజ్‌నాథ్‌కు ఆరు కమిటీల్లో చోటు

కేంద్రంలో ప్రధాని మోదీ తర్వాత స్థానం అమిత్ షాదేనని 'సాధికారికం'గా నిరూపణ అయింది. ప్రభుత్వంలో ఆయన అత్యంత శక్తిమంతమైన వ్యక్తి అవుతారన్న రాజకీయ పరిశీలకుల అంచనాలు నిజమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎనిమిది కీలక మంత్రివర్గ సంఘాల్లో (కేబినెట్ కమిటీ)నూ అమిత్ షా ఉండటమే దీనికి నిదర్శనం. నీతి అయోగ్‌లో ఎక్స్ అఫిషియో సభ్యుడిగా కూడా షాను నియమించారు. ఈ కమిటీల్లో కొన్నిటికి మోదీ, మరికొన్నిటికి అమిత్‌షా అధ్యక్షులుగా ఉన్నారు. దీన్నిబట్టి హోం మంత్రి అమిత్ షాకు మోదీ ఎంత ప్రాధాన్యత ఇచ్చిందీ తెలుస్తోంది. అయితే బుధవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌ను కేవలం రెండు కమిటీలకు పరిమితం చేసినప్పటికీ గురువారం మరికొన్ని కమిటీల్లో స్థానం కల్పించింది. పార్లమెంటరీ వ్యవహారాల కమిటీకి అధ్యక్షుడిగా కూడా కేంద్రం నియమించింది. గత ప్రభుత్వంలో ఆరు కమిటీల్లో ఉన్న రాజ్‌నాథ్ సింగ్ ఈ సారి కూడా ఆరు కమిటీల్లో ఉన్నారు. తాజాగా గురువారం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఏడు కమిటీల్లో చోటు లభించింది. గత ప్రభుత్వంలో ఏర్పాటయిన ఆరు మంత్రివర్గ సంఘాలను ఇప్పుడు పునర్వ్యవస్థీకరించారు. వీటితో పాటు పెట్టుబడి, ఆర్థిక వృద్ధి, ఉపాధి, నైపుణ్యాభివృద్ధిలపై కొత్తగా రెండు కమిటీలను ఏర్పాటు చేశారు. సీనియర్ ప్రభుత్వాధికారుల నియామకాలు, రాజ్యాంగ సంస్థల ఏర్పాటు వ్యవహారాలు చూసే కేబినెట్ కమిటీలో మోదీ, అమిత్ షాలు మాత్రమే ఉన్నారు. రాజ్‌నాథ్ సింగ్ ఆర్థిక వ్యవహారాలు, భద్రత వ్యవహారాలు, కీలకమైన రాజకీయ వ్యవహారాలు తదితర కమిటీల్లో ఉన్నారు. ప్రధాని మోదీ అమిత్ షాను మంత్రివర్గంలోకి తీసుకోవడంతో భవిష్యత్తులో ఆయనే చక్రం తిప్పుతారన్న వార్తలు వినవచ్చాయి. దానికి అనుగుణంగానే ముడిచమురు విషయమై రెండు రోజుల క్రితం జయశంకర్, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, నిర్మలా సీతారామన్ సహా వివిధ కేంద్ర మంత్రులు నిర్వహించిన సమావేశాలకు అమిత్ షా అధ్యక్షత వహించారు.

జైట్లీ మాదిరిగానే సీతారామన్‌కు..

ఆరు కమిటీల పునర్వ్యవస్థీకరణలో ప్రభుత్వం గతంలో మంత్రిత్వ శాఖలకు ఇచ్చిన ప్రాధాన్యతనే ఇప్పుడూ ఇచ్చిందని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. గత ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఉన్న అరుణ్‌జైట్లీ అన్ని కమిటీల్లోనూ ఉన్నారు. ఇప్పుడా పదవి చేపట్టిన నిర్మల సీతారామన్‌కు కూడా అన్ని కమిటీల్లో స్థానం కల్పించారు. కొత్తగా ఏర్పాటు చేసిన రెండు కమిటీలకు ప్రధాని మోదీ అధ్యక్షుడిగా ఉన్నారు. నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్‌లకు కూడా పలు కమిటీల్లో స్థానం లభించింది. ప్రభుత్వ విధానాన్ని నిర్దేశించే రాజకీయ వ్యవహారాల కమిటీలో అమిత్‌షా, నితిన్ గడ్కరీ, నిర్మలా సీతారామన్, నరేంద్ర తోమర్, రవిశంకర్ ప్రసాద్, రామ్ విలాస్ పాస్వాన్ తదితరులు ఉన్నారు. ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీకి ప్రధాని మోదీ అధ్యక్షుడిగా ఉన్నారు. ప్రధాన మంత్రి తర్వాత ప్రమాణ స్వీకారం చేసే వ్యక్తి ప్రభుత్వంలో నెంబర్ టూగా వ్యవహరించడం సంప్రదాయంగా వస్తోంది. ఈ సారి ప్రధాని తర్వాత ప్రమాణ స్వీకారం చేసిన రాజ్‌నాథ్ సింగ్‌కు అమిత్ షాతో పోలిస్తే ఎక్కువ కమిటీల్లో చోటు దక్కక పోవడం విశేషం.

నీతి ఆయోగ్ పునర్వ్యవస్థీకరణ

రాజీవ్‌కుమార్ ఉపాధ్యక్షుడిగా నీతి ఆయోగ్ పునర్వ్యవస్థీకరణకు ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆమోదం తెలిపారు. హోం మంత్రి అమిత్ షాను నీతి ఆయోగ్‌లో ఎక్స్ అఫీషియో సభ్యునిగా నియమించారు. అయితే అమిత్ షాతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, వ్యవసాయ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌లను సైతం ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమించినట్టు అధికార వర్గాలు తెలిపాయి. కాగా, నితిన్ గడ్కరీ, పీయూష్ గోయల్, తవార్‌చంద్ గెహ్లోట్, ఇంద్రజిత్ సింగ్‌లను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు. నీతి ఆయోగ్‌లో ప్రస్తుతం శాశ్వత సభ్యులుగా ఉన్న వీకే సారస్వత్, రమేష్ చంద్, వీకే పాల్‌లు కొనసాగనున్నారు. అయితే, 2015 సంవత్సరంలో నీతి ఆయోగ్ ఏర్పాటైనప్పుడు శాశ్వత సభ్యుడిగా ఉన్న వివేక్ దెబ్రోయ్‌కు ఉద్వాసన పలికారు.

అమిత్ షాకు వాజ్‌పేయి ఇల్లు

హోం మంత్రి అమిత్ షాకు గతంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి నివసించిన సెంట్రల్ ఢిల్లీ క్రిష్ణ మీనన్ మార్గ్‌లోని ఇంటిని కేటాయించే చాన్సుంది. 2014లో తమ ప్రభుత్వ ఓటమి అనంతరం వాజ్‌పేయి క్రిష్ణ మీనన్ మార్గ్‌లోని బంగళాలో కుటుంబంతో కలసి ఉన్నారు. వాజ్‌పేయి చనిపోవడంతో నవంబర్‌లో ఆయన కుటుంబం ఆ ఇంటిని ఖాళీ చేసింది.

అక్బర్ మహిళల్ని వేధించేవాడు

రాజస్థాన్ బీజేపీ చీఫ్ సైనీ వివాదాస్పద వ్యాఖ్యలు

జైపూర్: రాజస్థాన్ బీజేపీ చీఫ్ మదన్‌లాల్ సైనీ సరికొత్త వివాదానికి తెరలేపారు. మొఘల్ చక్రవర్తి అక్బర్ మారువేషంలో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించేవాడని ఆయన ఆరోపించారు. మేవార్ రాజు మహారాణా ప్రతాప్ జయంతి సందర్భంగా గురువారం జైపూర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..'అక్బర్ మహిళలు మాత్రమే పనిచేసే మీనా బజార్లను ఏర్పాటు చేశాడని ప్రపంచమంతటికీ తెలుసు. అందులోకి పురుషులకు ప్రవేశం నిషిద్ధం. కానీ అక్బర్ మాత్రం మారువేషంలో మీనాబజార్లలోకి ప్రవేశించి మహిళలతో అసభ్యంగా ప్రవర్తించేవాడు. ఈ క్రమంలోనే బికనీర్ రాణి కిరణ్‌దేవిని కూడా వేధించడంతో ఆమె అక్బర్ గుండెలపైకి కత్తి దూసింది. వెంటనే అక్బర్ తన ప్రాణాల కోసం వేడుకున్నాడు. అక్బర్ కంటే మహారాణా ప్రతాప్ చాలా గొప్పవాడు. ఎందుకంటే ఆయన తన మతం, సంస్కృతి, గౌరవం కోసం పోరాడాడు. ఇతరుల భూములను లాక్కోలేదు' అని వ్యాఖ్యానించారు. కాగా, సైనీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత అర్చనా శర్మ తీవ్రంగా మండిపడ్డారు. సైనీ చేసిన వ్యాఖ్యలు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాణా ప్రతాప్ ధైర్యసాహసాలను దేశమంతా గౌరవిస్తోందనీ, కానీ చరిత్రకు ఇలాంటి తప్పుడు వక్రీకరణల కారణంగా సమాజంలో విద్వేషాలు వేళ్లూనుకుంటాయనీ, అంతిమంగా దేశసమగ్రతకు నష్టం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

స్థానిక సంస్థల మంత్రిగా సిద్ధూ ఔట్

- పునరుత్పాదక ఇంధన మంత్రిగా నియమించిన సీఎం అమరీందర్
- పంజాబ్‌లో ఎన్నికల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని మండిపాటు

చండీగఢ్: పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ తన కేబినెట్ సహచరుడు నవజ్యోత్‌సింగ్ సిద్ధూపై కొరడా ఝుళిపించారు. చండీగఢ్‌లో గురువారం కేబినెట్ పునర్వ్యవస్థీకరణ చేపట్టిన పంజాబ్ సీఎం స్థానిక సంస్థలు, టూరిజం, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి బాధ్యతల నుంచి సిద్ధూను తప్పించారు. అనంతరం విద్యుత్, పునరుత్పాదక ఇంధనవనరుల మంత్రిత్వశాఖను సిద్ధూకు అప్పగించారు. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో పంజాబ్‌లోని పట్టణ, నగర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రదర్శనపై సీఎం అమరీందర్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా సిద్ధూ సరిగ్గా వ్యవహరించలేదనీ, అందువల్లే కాంగ్రెస్ నిరాశాజనక ప్రదర్శన చేసిందని అభిప్రాయపడ్డారు. తన అనాలోచిత చర్యలతో కాంగ్రెస్ లక్ష్యాలను దెబ్బతీశారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో చండీగఢ్‌లో గురువారం నిర్వహించిన కేబినెట్ భేటీకి సిద్ధూ గైర్హాజరయ్యారు. మరోవైపు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టిన అనంతరం సీఎం అమరీందర్ మాట్లాడుతూ.. తాజా మార్పుల వల్ల పాలనలో మరింత పారదర్శకతతో పాటు ప్రభుత్వ విభాగాలను మరింత సమర్థవంతంగా నడపడం వీలవుతుందని అభిప్రాయపడ్డారు. కాగా, ఇప్పటివరకూ సిద్ధూ నిర్వహించిన స్థానిక సంస్థలు టూరిజం శాఖను ఛత్రంజి సింగ్‌కు అమరీందర్ అప్పగించారు. ఆరోగ్యం-కుటుంబ సంక్షేమ శాఖను బల్బీర్ సిద్ధూకు, త్రిప్త్ బజ్వాకు ఉన్నత విద్య, పశుపోషణ-డైరీ, చేపల పెంపకం మంత్రిత్వశాఖలను కేటాయించారు. గుర్‌ప్రీత్ సింగ్‌కు రెవెన్యూశాఖను, విజయేందర్ సింగ్లాకు పాఠశాల విద్య, రవాణా శాఖను రజియా సుల్తాన్‌కు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖను అరుణా చౌదరికి సీఎం అప్పగించారు.

నన్ను బలిపశువును చేశారు: సిద్ధూ

సీఎం అమరీందర్ సింగ్ విమర్శలను మంత్రి సిద్ధూ తిప్పికొట్టారు. 'పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో నేను కీలక పాత్ర పోషించా. నాకు కష్టపడకుండా ఏదీ రాలేదు. గత 40 ఏళ్లుగా నేను అంతర్జాతీయ క్రికెటర్‌గా, క్రికెట్ వ్యాఖ్యాతగా, టీవీ కార్యక్రమాల్లో రాణిస్తున్నా. అలాగే యువతలో స్ఫూర్తి పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా 1300కుపైగా మోటివేషనల్ కార్యక్రమాల్లో ప్రసంగించాను. పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి కోసం రూ.10,000 కోట్లు కేటాయించాం. దీంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పంజాబ్‌లోని అమృత్‌సర్, జలంధర్, పటియాలా, ఎస్ఏఎస్‌నగర్ సహా పలు పట్టణాల్లో గెలిచింది. కానీ సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ప్రదర్శనకు అందరూ నా శాఖనే బాధ్యులుగా చేశారు. నేను అమరీందర్‌ను నా పెద్దన్నగా భావిస్తాను. ఆయన మాటలను ఎల్లప్పుడూ గౌరవించాను. ఏదైనా విషయముంటే నన్ను వ్యక్తిగతంగా పిలిచి అమరీందర్ మాట్లాడాల్సింది. కానీ ఆయన తీరు నాకు బాధ కలిగించింది. ఇప్పుడు మంత్రిమండలి సమిష్టి బాధ్యత ఏమైంది? సీఎం కుర్చీ నా కుర్చీకి 3 అంగుళాల దూరంలోనే ఉన్నప్పటికీ నాపై అమరీందర్‌కు విశ్వాసం లేదు. నా పేరు, విశ్వసనీయత, పనితీరుపై వచ్చే విమర్శలను దీటుగా తిప్పికొడతా. నేను ఎప్పటికీ కాంగ్రెస్‌వాదినే' అని సిద్ధూ స్పష్టం చేశారు.

బిమ్స్‌టెక్‌తో ముందుకు!

సీఐఐ సదస్సులో విదేశాంగ మంత్రి జైశంకర్ ● గత ఐదేళ్లలో భారత్ స్థాయి పెరిగినట్లు ప్రజలు గుర్తించారని వ్యాఖ్య

ఢిల్లీలో సదస్సులో మాట్లాడుతున్న జైశంకర్

న్యూఢిల్లీ: దక్షిణాసియా దేశాల ప్రాంతీయ సహకార సంఘం(సార్క్)తో కొన్ని సమస్యలున్న నేపథ్యంలో బిమ్స్‌టెక్ దేశాల సాయంతో ప్రాంతీయ సహకారాన్ని మెరుగుపరుచుకునేందుకు భారత్ కృషి చేస్తుందని విదేశాంగ మంత్రి జై శంకర్ తెలిపారు. గడిచిన ఐదేళ్లలో అంతర్జాతీయంగా భారత్ స్థాయి పెరిగిందని ప్రజలు గుర్తించారని, అందుకే ఎన్‌డీఏ ప్రభుత్వానికి మరోసారి అధికారమిచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. అంతర్జాతీయంగా సంభవించిన పరిణామాలు మారిన సమీకరణాలతో చైనా ప్రాముఖ్యం పెరిగిందని, అదేవిధంగా భారత్ పలుకుబడి కూడా విస్తరించిందని అన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) గురువారం ఇక్కడ నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. 'ప్రాంతీయ అనుసంధానతకే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. అయితే, సార్క్‌తో సమస్యలున్నాయి. అదే మిటో మనందరికీ తెలుసు. ఉగ్రవాద అంశాన్ని పక్కన పెట్టినప్పటికీ అనుసంధానత, వాణిజ్యం వంటి వాటిల్లోనూ ఇబ్బందులున్నాయి. అందుకే ఆర్థిక అభివృద్ధికి, ప్రాంతీయ సమగ్రతకు సార్క్ కంటే బిమ్స్‌టెక్‌నే కీలకంగా భావిస్తున్నాం' అని తెలిపారు. డబ్ల్యుటీవో ఆశించిన ఫలితాలను ఇవ్వనందునే పలు దేశాలు స్వేచ్ఛావాణిజ్య ఒప్పందా(ఎఫ్‌టీఏ)లను కుదుర్చుకునేందుకు చొరవచూపుతున్నాయని తెలిపారు. బిమ్స్‌టెక్‌లో బంగ్లాదేశ్, భారత్, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, నేపాల్, భూటాన్ ఉన్నాయి.

రేపటి నుంచి మోదీ యాత్ర

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం నుంచి శ్రీలంక, మాల్దీవుల్లో పర్యటించనున్నారు. పొరుగు దేశాలతో సంబంధాల బలోపేతమే మొదటి ప్రాధాన్యమన్న ప్రభుత్వ విధానానికి ఇది కొనసాగింపు అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. జూన్ 8వ తేదీన మొదటగా మాల్దీవులు వెళ్లనున్న ప్రధాని ఆ దేశ పార్లమెంట్‌లో ప్రసంగించనున్నారు. రెండు దేశాలు పరస్పర సహకారం పెంచుకునేందుకు పలు ఒప్పందాలు కుదుర్చుకుంటాయి. అనంతరం 9వ తేదీన ప్రధాని శ్రీలంక వెళతారు. ఈస్టర్ పేలుళ్ల అనంతరం ద్వీపదేశంలో పర్యటించనున్న మొదటి ప్రధాని మోదీయే. ఆ దేశానికి సంఘీభావం ప్రకటిస్తారని తెలపడమే ఈ పర్యటన ఉద్దేశమని గోఖలే అన్నారు. ఇందులో భాగంగా శ్రీలంక అధ్యక్షుడు, ప్రధానమంత్రి, ఇతర ముఖ్య నేతలతో మోదీ భేటీ అవుతారు.

ప్రధాని మోదీ దక్షిణాది తీర్థయాత్ర

కోచి/తిరుపతి: ఈ వారాంతంలో గురువాయూరు, తిరుమల ఆలయాలను సందర్శించుకోనున్నారు. శనివారం కేరళలోని గురువాయూరులో ఉన్న శ్రీకృష్ణుని ఆలయం, ఆదివారం ఏపీలోని తిరుమల వేంకటేశ్వరుని ఆలయంలో ప్రధాని పూజలు చేయనున్నారు. ఆదివారం సాయంత్రం విమానంలో కొలంబో నుంచి తిరుమల దగ్గర్లోని రేణిగుంటకు చేరుకుంటారు. అక్కడి నుంచి తిరుమల వెళ్లి, పూజల అనంతరం రాత్రికి తిరిగి ఢిల్లీ వెళతారని అధికారులు తెలిపారు. ప్రధాని వెంట ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్ కూడా ఉంటారని భావిస్తున్నారు. రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టాక ఆయన సందర్శించే మొదటి ఆలయం తిరుమల కావడం గమనార్హం.

మమతతో ప్రశాంత్ కిశోర్ భేటీ

కోల్‌కతా: టీఎంసీ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని గురువారం ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కలిశారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, బీజేపీ దూకుడును నిలువరించడమే లక్ష్యంగా ఈ భేటీ జరిగిందని ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి. సెక్రటేరియట్‌లో మమతో ప్రశాంత్ కిశోర్ రెండున్నర గంటల పాటు చర్చలు జరిపారు. ఈ చర్చల్లో మమత మేనల్లుడు, ఎంపీ అభిషేక్ పాల్గొన్నారు. మమతతో కలిసి పనిచేసేందుకు కిశోర్ సంసిద్ధత వ్యక్తం చేశారని తెలుస్తోంది. టీఎంసీ నేతలెవరూ ఈ విషయమై స్పందించలేదు.

'డిప్యూటీ స్పీకర్ పదవి మాకివ్వాలి'

ముంబై: లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని తమ పార్టీకి ఇవ్వాలని శివసేన డిమాండ్ చేసింది. డిప్యూటీ స్పీకర్ పదవిని కోరడం తమ పార్టీ హక్కు అని శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్ ఠాక్రే గురువారం కోల్హాపూర్‌లో మీడియాతో అన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవి కోరుతున్నంత మాత్రాన తాము మోదీ ప్రభుత్వం పట్ల అసంతృప్తితో ఉన్నట్టు అర్థం కాదన్నారు. తమ డిమాండ్ కారణంగా రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-శివసేన పొత్తుపై ఎలాంటి ప్రభావం ఉండదన్నారు. లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ పదవిని మేం కోరుతున్నాం. ఈ విషయాన్ని బీజేపీకి చేరవేశాం'అని శివసేన రాజ్యసభ సభ్యుడు సంజయ్‌రౌత్ చెప్పారు.

విమానంలో భర్త.. ఏటీసీలో భార్య!

ఏఎన్-32 అదృశ్యంలో విధి వైచిత్రి

గల్లంతైందని తెలిసింది మొదట ఆమెకే

ఆశిష్ తన్వర్, సంధ్య (ఫైల్)

న్యూఢిల్లీ/ఇటానగర్: 12 మందితో ప్రయాణిస్తున్న ఆ విమానానికి భర్త పైలెట్ కాగా, భార్య ఏటీసీలో విధి నిర్వహణలో ఉన్నారు. ఆ విమానం(ఏఎన్-32) ఆచూకీ తెలియకుండా పోయిన విషయం మొదటగా తెలుసుకుంది ఆమెనే. వివాహమైన ఏడాదికే భర్త అనుకోని ప్రమాదంలో చిక్కుకోవడం..అందుకు భార్య ప్రత్యక్ష సాక్షి కావడం విధి ఆడిన వింత నాటకం! సోమవారం భారత్, చైనా సరిహద్దుల్లో ఆచూకీ తెలియకుండా పోయిన ఏఎన్-32 విమానం పైలెట్ ఆశిష్ తన్వర్(29)కాగా ఆయన భార్య సంధ్యా తన్వర్ ఆరోజు ఏటీసీ విధుల్లో ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం 12.27 గంటలకు అరుణాచల్ ప్రదేశ్‌లోని మెచుకాలోని వైమానిక స్థావరం నుంచి ఏఎన్-32 రకం విమానం 12 మందితో బయలుదేరింది. ఒంటి గంట సమయంలో కంట్రోల్ రూంతో ప్రత్యక్ష సంబంధాలు తెగిపోయాయి. భర్త నడుపుతున్న విమానం కంట్రోల్ రూంతో సంబంధాలు తెగిపోయిన విషయాన్ని అందరికంటే ముందుగా జోర్హాట్‌లో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీసీ) అధికారిగా ఉన్న సంధ్య గ్రహించారు. మిగతా వారిని అప్రమత్తం చేశారు. ఆశిష్ తన్వర్, సంధ్య వివాహం 2018లో కాగా, ఇద్దరూ ఫ్లైట్ లెఫ్టినెంట్ హోదా అధికారులే. పెళ్లయిన ఏడాదికే ఇలాంటి అనుభవం ఎదుర్కోవాల్సి వస్తుందని సంధ్యా కలలోనైనా ఊహించి ఉండకపోవచ్చు. విమానంతోపాటు ఆశిష్, తదితరుల జాడ తెలియక పోవడంతో వారి కుటుంబసభ్యుల వేదన వర్ణనాతీతంగా మారింది. హరియాణా రాష్ట్రంలోని పల్వాల్‌లోని దీఘోట్ గ్రామానికి చెందిన ఆశిష్ బీటెక్ పూర్తిచేశారు. ఆ తర్వాత ఆశిష్ 2013లో భారత వాయుసేనలో చేరారు.

దట్టమైన పొగ చూశాం: గ్రామస్తులు

సోమవారం మధ్యాహ్నం వైమానిక దళం విమానం కూలిన సమయంలో తమ సమీపంలోని పర్వత ప్రాంతంలో దట్టమైన పొగలు వ్యాపించడం గమనించినట్లు గ్రామీణులు చెప్పడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సియాంగ్, పశ్చిమ సియాంగ్ జిల్లాల్లోని ఎత్తైన పర్వత శ్రేణుల్లో అన్వేషణ ముమ్మరం చేశారు. సియాంగ్ జిల్లా తుంబిన్ గ్రామస్తులు చెప్పిన దానిని బట్టి ఆ ప్రాంతంలో గాలింపు వేగవంతం చేయాలని ఆదేశించినట్లు సీఎం పెమా ఖండు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం షి-యోమి, సియాంగ్ జిల్లాల పరిధిలో విమానం జాడ కోసం గాలింపు కొనసాగుతోందన్నారు.

పది ఆర్డినెన్స్‌లకు చట్ట రూపం!

న్యూఢిల్లీ: త్వరలో జరగనున్న 17వ లోక్‌సభ మొదటి సమావేశాల్లో గతంలో జారీ చేసిన 10 ఆర్డినెన్స్‌లకు చట్ట రూపం తీసుకు వచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. మోదీ ప్రభుత్వం ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో జారీ చేసిన ట్రిపుల్ తలాక్ ఆర్డినెన్స్ వంటి వాటిని పార్లమెంట్‌తో ఆమోదింపజేయనుంది. చట్టం ప్రకారం ప్రభుత్వం జారీ చేసే ఆర్డినెన్స్‌లు 45 రోజుల్లోగా పార్లమెంట్ ఆమోదం పొందకుంటే చట్టాలుగా చెల్లుబాటు కావు. ట్రిపుల్ తలాక్‌తోపాటు గత ప్రభుత్వం జారీ చేసిన వాటిల్లో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (అమెండ్‌మెంట్) ఆర్డినెన్స్, జమ్మూ కశ్మీర్ రిజర్వేషన్(అమెండ్‌మెంట్) ఆర్డినెన్స్ తదితరాలున్నాయి.

ఆరుగురికి 'నిఫా' సోకలేదు

కొచ్చి ఆస్పత్రిలో సిబ్బంది

కొచ్చి: పరీక్షలకు పంపించిన ఆరుగురి రక్త నమూనాల్లో నిఫా వైరస్ లేదని తేలిందని కేరళ ఆరోగ్య మంత్రి శైలజ ప్రకటించారు. గత ఏడాది 17 మందిని బలితీసుకున్న నిఫా వైరస్ ఈ ఏడాది కూడా వెలుగుచూడడంతో తీవ్ర ఆందోళన చెందిన కేరళ ప్రభుత్వానికి ఈ వార్త కాస్త ఊరట కలిగించింది. మూడు రోజులక్రితం నిఫా వైరస్‌తో ఆస్పత్రిలో చేరిన 23 ఏళ్ల విద్యార్థికి చికిత్స అందించిన నలుగురు నర్సులు, మరో ఇద్దరిలో నిఫా వైరస్ లక్షణాలు కనిపించడంతో వారి రక్త నమూనాలను లాబ్‌కు పంపించిన సంగతి తెలిసిందే. పొరుగు రాష్ట్రం కేరళలో నిఫా కలకలం నేపథ్యంలో తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాలు అప్రత్తమయ్యాయి.

మోదీ సర్కార్ మెగా సర్వే

- దేశ వాస్తవ ఆర్థిక స్థితి మదింపు
- అసంఘటిత రంగ కార్మికుల జోడింపు

దేశ వాస్తవిక ఆర్థిక సమర్థతపై మదింపు వేసేందుకు కేంద్రం తొలిసారిగా భారీ సర్వే నిర్వహించనుంది. ఈ ఆర్థిక సర్వేలో చిన్న దుకాణదారులు, వీధి వ్యాపారులు సహా అసంఘటిత రంగ కార్మికుల్ని జోడించనుంది. వివిధ అధ్యయనాలు పరిగణనలోకి తీసుకోని ఉద్యోగాలను ఇందులో కలపనుంది. భారీ ఎత్తున ప్రామాణిక ఆర్థిక సర్వే జరపడం వల్ల వ్యవస్థ పరిణామాలను మెరుగ్గా సమీక్షించేందుకు, వివిధ కార్యక్రమాలు, పథకాలు, విధాన సంబంధిత ప్రణాళికలపై సరైన అంచనా వేసే వీలుంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఈ మాసాంతంలో ఆరంభం

పాతిక కోట్లకు పైగా కుటుంబాలు, ఏడు కోట్ల వ్యాపార సంస్థలు ఈ సర్వే పరిధిలోకి రాగలవని అంచనా వేస్తున్నారు. జూన్ మాసాంతానికి ఈ ప్రక్రియ ప్రార

సాక్షి బిజినెస్
శుక్రవారం
7-6-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
554	178
39,530	11,844

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గంలకు)

నాస్‌డాక్	7,573	▼ 2
డోజోన్స్	25,632	▲ 92
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,260	▲ 40
డాక్స్	11,953	▼ 28
షాంఘై	2,828	▼ 34
నికాయ్	20,774	▼ 2

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎన్‌జీవ	68.65	70.29
£	బ్రిటన్ పౌండ్	ఎన్‌జీవ	86.60	89.73
€	యూరో	ఎన్‌జీవ	76.58	79.50
¥	జపాన్ ఎన్ (100)	ఎన్‌జీవ	62.99	65.42
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎన్‌జీవ	47.40	49.55
S$	సింగపూర్ డాలర్	ఎన్‌జీవ	50.00	51.76
SAR	సౌదీ రియాల్	భామస్‌కుక్	17.70	19.46
UAE D	యూఏఈ దిర్హామ్	భామస్‌కుక్	18.12	19.68
¥	చైనా యువాన్	భామస్‌కుక్	9.40	10.75



ఆర్‌బీఐ వరమిచ్చినా..

రెపో తగ్గింది.. మరి వడ్డీయో?

- రెపో రేటు పావు శాతం తగ్గించిన ఆర్‌బీఐ
- దీనితో తొమ్మిదేళ్ల కనిష్టం 5.75 శాతానికి
- ఆరుగురు బోర్డు సభ్యుల ఏకగ్రీవ నిర్ణయం
- గత ఆరునెలల్లో 0.75 శాతం తగ్గిన రెపో
- కానీ రుణాలపై ఆ మేరకు వడ్డీ తగ్గించని బ్యాంకులు
- డిపాజిట్లపై వడ్డీకి మాత్రం ఎప్పటికప్పుడు కోతలు
- ఇలాగైతే రుణాల్లో వృద్ధి ఉండదంటున్న రేటింగ్ సంస్థలు
- బ్యాంకర్లతో మాట్లాడతానన్న ఆర్‌బీఐ గవర్నర్

ముంబై: అంచనాలు, విశ్లేషణలకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును పావుశాతం తగ్గించింది. దీనితో ఈ రేటు 6% నుంచి 5.75%కి తగ్గింది. రెపో రేటు తగ్గించడం జనవరి నుంచీ ఇది మూడవసారి. రెండు నెలల కోసారి జరిగే సమీక్షలో గడిచిన ఆరు నెలల్లో మూడు సార్లు 0.25% చొప్పున రేటును ఆర్‌బీఐ తగ్గిస్తూ వస్తోంది. తాజా రేటు తగ్గింపుతో రెపో తొమ్మిదేళ్ల కనిష్ట స్థాయికి చేరినట్లయింది. గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) ఏకగ్రీవంగా రేటు కోత నిర్ణయం తీసుకుంది. ఇక ముందూ రేటు తగ్గిస్తామనే సంకేతాలను ఇస్తూ, పాలసీ విధానాన్ని 'తటస్థం' నుంచి 'మార్పునకు వీలైన సరళ వైఖరికి' మార్చింది.

ఏంటీ రెపో...

బ్యాంకులకు తానిచ్చే రుణాలపై ఆర్‌బీఐ వసూలు చేసే వడ్డీ రేటునే రెపోగా వ్యవహరిస్తారు. గడిచిన ఆరునెలల్లో ఇది ఏకంగా 0.75 శాతం తగ్గింది. ఇలా తగ్గటం వల్ల ఆర్‌బీఐ నుంచి బ్యాంకులకు చౌక వడ్డీకే నిధులు లభ్యమవుతాయి. అప్పుడు బ్యాంకులు కూడా తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించ వచ్చు. అలా చేసినా వాటి లాభాలపై ఎలాంటి ప్రతి కూల ప్రభావమూ పడదు. కానీ ఇక్కడే జరగాల్సింది సరిగా జరగడం లేదు. స్వయంగా ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ కూడా ఈ విషయంపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఏడాది జూన్ 5 వరకూ ఆర్‌బీఐ 0.50% రేటు తగ్గిస్తే, బ్యాంకులు 0.21 శాతం తగ్గింపును మాత్రమే కస్టమర్లకు బదలాయించాయి. అది కూడా కొత్తగా రుణాలు తీసుకునే వారికి మాత్రమే ఈ ప్రయోజనాన్ని అందజేశాయి. పాత రుణ గ్రహీతలకు ఒనగూరిన రేటు తగ్గింపు ప్రయోజనం కేవలం 0.04%. ఈ విషయంపై తాను బ్యాంకర్లతో మాట్లాడతానని కూడా ఆర్‌బీఐ గవర్నర్ పేర్కొన్నారు. రుణాల్లో వృద్ధే ప్రధాన లక్ష్యంగా తాజా పాలసీ సమీక్ష, నిర్ణయాలు జరిగినట్లు తెలిపారు.

రేటు తగ్గింపు పరిస్థితులు చూస్తే...

బ్యాంకులకు తగ్గించిన రేటు ప్రయోజనం... సాధారణ వినియోగదారు నుంచి పరిశ్రమల వరకూ అందినప్పుడు అది వ్యవస్థలో రుణ రేటు తగ్గుదలకు తోడ్పడుతుంది. రుణాలపై వడ్డీ తక్కువ కనక రుణాలు ఎక్కువ తీసుకుంటారు. ఇది వృద్ధి మెరుగుదలకు దోహదపడుతుందనేది క్లుప్తంగా ఆర్థిక విశ్లేషణ. ఆర్థిక వ్యవస్థలో క్రియాశీలత తగ్గిపోయింది. మందగమనం చోటు చేసుకుంటోంది. ఈ పరిణామాల నేపథ్యంలో... రెపో రేటు తగ్గింపునకు ఆర్‌బీఐ శ్రీకారం చుట్టింది. ఆ అంశాలను పరిశీలిస్తే...

- అటు వినియోగదారుల సూచీ ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం, ఇటు టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం ప్రభుత్వం, ఆర్‌బీఐ నిర్దేశిత శ్రేణి 2%కి అటు ఇటుగా 4 శాతం వద్దే కొనసాగుతున్నాయి.
- మరోవైపు పారిశ్రామిక ఉత్పత్తిలో వృద్ధి ధోరణి పూర్తిగా ఆగిపోయింది. ఇంకా చెప్పాలంటే మార్చిలో క్షీణతలోకి పారిశ్రామిక రంగం జారింది. తయారీ, సేవల రంగాలు మందగమనంలోకి జారిపోయాయి. వాహన రంగం రివర్స్‌గేర్‌లో ప్రయాణిస్తోంది.
- గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో (208-19, జనవరి-మార్చి) భారత్ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటు ఐదేళ్ల కనిష్టస్థాయి 5.8 శాతానికి పడిపోయింది.

పాలసీ ప్రధానాంశాలు...

- రెపో రేటును పావుశాతం తగ్గించడం వరుసగా ఇది మూడవసారి. ఇంతక్రితం వరుసగా రెండు దఫాలుగా తగ్గిన అరశాతంసహా తాజా పావుశాతం తగ్గింపుతో ఈ రేటు 5.75 శాతానికి దిగివచ్చింది. ఇది తొమ్మిదేళ్ల కనిష్ట స్థాయి.
- రివర్స్ రెపో రేటు 5.50 శాతంగా ఉంది.
- మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ 6%.
- పాలసీ వైఖరిని 'తటస్థం' నుంచి 'తగిన విధంగా మార్చుకునే సరళ విధానం' వైపు మార్పు.
- జీడీపీ వృద్ధి రేటు అంచనాలను 7.2 శాతం నుంచి 7 శాతానికి తగ్గింపు.
- ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య రిటైల్ ద్రవ్యోల్బణం 3 నుంచి 3.1 శాతం శ్రేణిలో ఉంటుంది. అక్టోబర్ నుంచి మార్చి మధ్య ఈ రేటు 3.4-3.7 శ్రేణిలో ఉంటుంది.
- వర్షపాతం విషయంలో అనిశ్చితి, క్రూడ్ ఆయిల్ ధరలు, ఫైనాన్షియల్ మార్కెట్లలో ఒడిదుడుకులు, ద్రవ్యలోటు తీవ్రత వంటి అంశాలు ద్రవ్యోల్బణానికి సవాళ్లను విసురుతాయి.
- డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహంలో భాగంగా ఆర్‌టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ చార్జీల రద్దు.
- బ్యాంకులు విధించే ఏటీఎం చార్జీలు, ఫీజుల సమీక్షకు కమిటీ నియామకం.
- నిర్దిష్టకాల పరిమితితో సంబంధం లేకుండా, ఎప్పటికప్పుడు చిన్న ఫైనాన్స్ బ్యాంకుల లైసెన్సుల జారీకి సంబంధించి ఆగస్టు నాటికి ముసాయిదా మార్గదర్శకాల జారీ.
- పెట్టుబడుల్లో తీవ్ర మందగమనం, ప్రైవేటు వినియోగ వృద్ధి నెమ్మదించడం వంటి అంశాలపై ఆందోళన.
- పావుశాతం రేటు తగ్గింపునకు సానుకూలంగా మొత్తం ఆరుగురు సభ్యుల ఏకగ్రీవ ఓటు.
- జూన్ ప్రారంభంనాటికి వ్యవస్థలో సగటు రోజువారీ ద్రవ్యలభ్యత రూ.66,000 కోట్లు.
- దేశంలో మే 31వ తేదీ నాటికి విదేశీ మారకద్రవ్య నిల్వలు 421.9 బిలియన్ డాలర్లు.
- మొండిబకాయిల పరిష్కారం దిశలో 3, 4 రోజుల్లో కొత్త నిబంధనలు
- ద్రవ్యలోటు కట్టుతప్పకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్న విశ్వాసం
- నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల సవాళ్లను ఎదుర్కొనడంలో సహకారం.
- తదుపరి విధాన సమీక్ష ఆగస్టు 7.

వాహన, ఆటో, గృహ రుణ రేట్లు తగ్గే చాన్స్...

బ్యాంకులు రెపో రేటు తగ్గింపు ప్రయోజనాన్ని గనక వినియోగదారులకు బదలాయిస్తే... దీనికి అనుసంధానమయ్యే వాహన, ఆటో, గృహ రుణాలపై కస్టమర్ నెలవారీ చెల్లించే వాయిదా మొత్తం (ఈఎంఐ) తగ్గుతుంది. కొత్త రుణాలకు సైతం వడ్డీ రేట్లు తగ్గుతాయి. మరోవంక డిపాజిట్లపై చెల్లించే వడ్డీని కూడా బ్యాంకులు తగ్గించేస్తాయి. అసంఘటిత రంగమే అత్యధికంగా ఉండే మన దేశంలో చాలామంది రిటైరైన తరవాత సరైన ఆదాయం కోసం వడ్డీపైనే ఆధారపడుతుంటారు. అలాంటి వారికి ఈ వడ్డీ తగ్గింపులు అశనిపాతం లాంటివే. కొన్నాళ్లుగా బ్యాంకులు ఏం చేస్తున్నాయంటే... ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన వెంటనే అవి డిపాజిట్లపై వడ్డీ రేటును తగ్గించేస్తున్నాయి. అదే స్పీడులో రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించటం లేదు. దీని వల్ల బ్యాంకుల లాభాలు పెరుగుతాయి తప్ప కస్టమర్లకు ఒరిగేదేమీ ఉండదు. బ్యాంకుల ఈ వైఖరి వల్ల వృద్ధి రేటు వచ్చే మూడేళ్లు కూడా పెద్దగా పెరిగేదేమీ ఉండకపోవచ్చనేది రేటింగ్ ఏజెన్సీల అంచనా.

బ్యాంకర్లూ... మీరెంతో చేయాలి!

ఆర్బీఐ రేటు తగ్గించినా... ఆ ప్రయోజనాన్ని బ్యాంకర్లు వ్యవస్థలోకి బదలాయించకపోవడంపట్ల గవర్నర్ శక్తికాంత్‌దాస్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో బ్యాంకర్లు మరెంతో చేయాల్సి ఉందని ఆయన సూచించారు. పాలసీ అనంతరం శక్తికాంతదాస్ పేర్కొన్న అంశాలను క్లుప్తంగా చూస్తే...

''గతంలో ఆర్‌బీఐ పాలసీ రేటు తగ్గింపు నిర్ణయం తీసుకుంటే, ఈ ప్రభావం వ్యవస్థలో ప్రతిబింబించడానికి నాలుగు నుంచి ఆరు నెలల కాలం పట్టేది. ఇప్పుడు ఈ పరిస్థితి మారింది. ఈ ఏడాది జూన్ 5 వరకూ ఆర్‌బీఐ 0.50 శాతం రేటు తగ్గిస్తే, బ్యాంకులు 0.21 శాతం కస్టమర్లకు బదలాయించాయి. కొత్త రుణ గ్రహీతలకే ఈ మొత్తం ప్రయోజనం దక్కింది. పాత రుణ గ్రహీతలకు ఒనగూరిన రేటు తగ్గింపు ప్రయోజనం కేవలం 0.04% మాత్రమే. రేటు తగ్గింపు ప్రయోజనం మరింతమేర, మరింత వేగంగా అందాలన్నది మా అభిప్రాయం. వినియోగదారులకు, ద్విచక్ర వాహన గ్రహీతలకు అందరికీ ఈ ప్రయోజనం అందాలి. రేటు ప్రయోజనం బదలాయింపు ఏ మేర జరుగుతోందన్న విషయాన్ని ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. రేటు ప్రయోజనం ఎంతో కీలకం. బ్యాంకులతో ఈ విషయంపై చర్చిస్తాం. చేయాల్సినదంతా చేస్తాం. ఏప్రిల్‌లో పావు శాతం రేటు తగ్గించాం. అయితే కొన్ని బ్యాంకులు కేవలం 5 నుంచి 10 బేసిస్ పాయింట్ల రేటు కోత నిర్ణయాన్ని తీసుకున్నాయి. అయితే మరింత రేటు ప్రయోజన బదలాయింపు జరగాలి. రుణ డిమాండ్, ఆర్థిక వ్యవస్థ క్రియాశీలతకు ఇది ఎంతో అవసరం''

– శక్తికాంత దాస్, ఆర్‌బీఐ గవర్నర్

బ్యాంకుల మొండిచేయి..!

ఆర్బీఐ రేటు కోత ప్రక్రియకు శ్రీకారం చుట్టినా, బ్యాంకులు మాత్రం భారీ రేటు తగ్గింపులకు ఎటువంటి హామీలూ ఇవ్వకపోతుండడం గమనించాల్సిన విషయం. ఆర్‌బీఐ రేటు తగ్గింపు వృద్ధికి ఊతం ఇస్తుందని ఒకపక్క పేర్కొంటున్న బ్యాంకులు, అయితే తాము ఏ మేరకు రేటు తగ్గింపును చేపడతాయన్న విషయాన్ని మాత్రం స్పష్టం చేయడం లేదు. తమకు అందివస్తున్న ప్రయోజనాన్ని కస్టమర్‌కు బదలాయించండంటూ స్వయంగా ఆర్‌బీఐ గవర్నర్ చేస్తున్న సూచనలను వాస్తవంలో అమలు చేయడంపై బ్యాంకులు పెద్దగా సానుకూలత చూపడంలేదనే భావించవచ్చు. జనవరి నుంచీ జూన్ 6వ తేదీ వరకూ ఆర్‌బీఐ అరశాతం రేటు తగ్గిస్తే, బ్యాంకింగ్ ఇందులో 0.21 శాతాన్నే కస్టమర్‌కు బదలాయించడం గమనార్హం. ఇదికూడా కొత్త రుణ గ్రహీతలకే వర్తిస్తున్నారు తప్ప, ఇప్పటికే రుణ మార్కెట్‌లో ఉన్న వారికి ఈ ప్రయోజనం అందడం లేదన్న విమర్శ ఉంది. ఆర్‌బీఐ నిర్ణయానికి సార్థకత చేకూరాలంటే, బ్యాంకింగ్ రేటు తగ్గింపు కీలకమని టాటా క్యాపిటల్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజీవ్ సబర్వాల్ పేర్కొన్నారు. వృద్ధి లక్ష్యంగా బ్యాంకులు తదుపరి రేటు తగ్గింపు నిర్ణయాలు తీసుకోవాలని ఇండస్ట్రీ లాబీ ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ చైర్మన్ సునిల్ మెహతా పేర్కొన్నారు. తాజా ఆర్‌బీఐ నిర్ణయంపై కొందరు బ్యాంకర్ల అభిప్రాయాలను చూస్తే....

ద్రవ్య వ్యవస్థకు సానుకూలం

ద్రవ్య విధానాన్ని 'తటస్థ' వైఖరి నుంచి 'తగిన విధంగా మార్చుకునే వెసులుబాటు'కు ఆర్‌బీఐ మార్చింది. ఫైనాన్షియల్ వ్యవస్థకు దోహదపడే అంశం ఇది. వడ్డీరేట్ల తగ్గింపునకు దోహదపడే నిర్ణయం కూడా. వృద్ధికి ఊపు నివ్వడం లక్ష్యంగా జరిగిన విధాన నిర్ణయాలు ఇవి. బ్యాంకులకు బాసెల్ 3 నిధుల అవసరాలను తగ్గించడం బ్యాంకులకు లిక్విడిటీ (ద్రవ్యలభ్యత) పెంచుతుంది. ఆర్‌టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ చార్జీల రద్దు డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తుంది.

– రజనీష్ కుమార్, ఎస్‌బీఐ చైర్మన్

సానుకూలత అపారం

ఆర్‌బీఐ విధానం ఎంతో సానుకూల చర్య. మరిన్ని దఫాలు రేటు తగ్గింపులకు అవకాశం ఉంది. వృద్ధికి దోహదపడుతుంది. ప్రైవేటు పెట్టుబడులను పెంచుతుంది. ఫైనాన్షియల్ స్థిరత్వానికి తగిన అన్ని చర్యలూ తీసుకుంటామని గవర్నర్ చేసిన ప్రకటన నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బీఎఫ్‌సీ) కోణంలో మేలు చేసే అంశం.

– పీ ప్రసన్న, గ్లోబల్ మర్కెట్స్ హెడ్, ఐసీఐసీఐ బ్యాంక్

ఆగస్టులో మరో దఫా కోత

ఆగస్టు సమీక్ష సందర్భంగా ఆర్‌బీఐ మరో దఫా రేటు కోతకు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అటు తర్వాత రేటు తగ్గింపు ప్రక్రియ కొనసాగే వీలుంది. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనడానికి ఈ చర్యలు తప్పవు.

– హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్



ఆర్‌టీజీఎస్, నెఫ్ట్ చార్జీల రద్దు

ముంబై: డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడంలో భాగంగా ఆర్‌టీజీఎస్, నెఫ్ట్‌పై చార్జీలను ఎత్తివేయాలంటూ నందన్ నీలేకని ఆధ్వర్యంలోని నిపుణుల కమిటీ ఇచ్చిన సిఫారసులను ఆర్‌బీఐ అమలుపరిచింది. ఆర్‌టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ (నెఫ్ట్) ద్వారా చేసే నగదు బదిలీలపై చార్జీలను తొలగిస్తూ, బ్యాంకులు సైతం కస్టమర్లకు దీన్ని బదలాయించాలని కోరింది. రూ.2 లక్షల వరకు నిధుల బదిలీకి నెఫ్ట్‌ను వినియోగిస్తుండగా, రూ.2 లక్షలకు పైన విలువైన లావాదేవీలకు ఆర్‌టీజీఎస్ వినియోగంలో ఉంది. దేశంలో అతి పెద్ద బ్యాంకు ఎస్‌బీఐ నెఫ్ట్ లావాదేవీలపై రూ.1-5 వరకు, ఆర్‌టీజీఎస్‌పై రూ.5-50 వరకు చార్జ్ చేస్తోంది. డిజిటల్ రూపంలో నిధుల బదిలీకి ప్రోత్సాహం ఇచ్చేందుకు చార్జీలను ఎత్తివేయాలని నిర్ణయించినట్టు ఆర్‌బీఐ పేర్కొంది. వాస్తవానికి ఆర్‌టీజీఎస్, నెఫ్ట్‌లపై చార్జీలను ఎత్తివేయడమే కాకుండా, రోజులో 24 గంటల పాటు ఈ సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, దిగుమతి చేసుకునే పీవోఎస్ మెషిన్లపై సుంకాలు ఎత్తివేయాలని, ఇలా ఎన్నో సూచనీలను నీలేకని కమిటీ సిఫారసు చేసింది. కానీ, ఇతర అంశాలపై ఆర్‌బీఐ స్పందించినట్టు లేదు.

ఏటీఎం చార్జీల సమీక్షపై కమిటీ

ఏటీఎంల వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో వీటి లావాదేవీల చార్జీలను సమీక్షించాలన్న బ్యాంకుల వినతులను మన్నిస్తూ ఓ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆర్‌బీఐ నిర్ణయించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ సీఈవో చైర్మన్‌గా, భాగస్వాములు అందరితో కలసి ఈ కమిటీ ఉంటుందని తెలిపింది. తొలిసారి భేటీ అయిన తేదీ నుంచి రెండు నెలల్లోపు ఈ కమిటీ నివేదికను సమర్పించాల్సిన ఉంటుందని పేర్కొంది.

విప్రో ప్రేమ్‌జీ రిటైర్మెంట్!!

- జూలై 30న చైర్మన్‌గా పదవీ విరమణ
- నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కొనసాగింపు
- కుమారుడు రిషద్‌కు చైర్మన్‌గా బాధ్యతలు

న్యూఢిల్లీ: చిన్న స్థాయి వంట నూనెల సంస్థను దేశంలోనే అతి పెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటిగా తీర్చిదిద్దిన ఐటీ దిగ్గజం, విప్రో వ్యవస్థాపకుడు అజీం హెచ్ ప్రేమ్‌జీ త్వరలో పదవీ విరమణ చేయనున్నారు. కుమారుడు రిషద్ ప్రేమ్‌జీ చేతికి పగ్గాలు అందించనున్నారు. వచ్చే నెల 74వ పడిలో అడుగుపెట్టనున్న అజీం ప్రేమ్‌జీ.. ఎగ్జిక్యూటివ్ చైర్మన్ హోదా నుంచి జూలై 30న రిటైరవుతున్నారు. ఆ తర్వాత నుంచి అజీం కుమారుడు, సంస్థ చీఫ్ స్ట్రాటెజీ ఆఫీసర్, బోర్డు సభ్యుడు అయిన రిషద్ ప్రేమ్‌జీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బాధ్యతలు చేపడతారు. రిటైరయ్యాక అజీం ప్రేమ్‌జీ అయిదేళ్ల పాటు 2024 దాకా విప్రో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా కొనసాగుతారు. ఆయన వ్యవస్థాపక చైర్మన్‌గా ఉంటారని విప్రో పేర్కొంది. 'దేశ టెక్నాలజీ పరిశ్రమ దిగ్గజాల్లో ఒకరు, విప్రో వ్యవస్థాపకులు అయిన అజీం ప్రేమ్‌జీ దాదాపు 53 ఏళ్లు కంపెనీకి సారథ్యం వహించిన తర్వాత జూలై 30న పదవీ విరమణ చేయనున్నారు. ఆ తర్వాత నుంచి ఆయన కంపెనీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, వ్యవస్థాపక చైర్మన్‌గా కొనసాగుతారు' అని స్టాక్ ఎక్స్ఛేంజీలకు విప్రో తెలియజేసింది. మరోవైపు చీఫ్ ఎగ్జిక్యూటివ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆబిదాలి జెడ్ నీముచ్‌వాలాను మరో విడత అయిదేళ్ల పాటు సీఈవో, ఎండీ హోదాల్లో కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. విప్రో ఎంటర్‌ప్రైజెస్, విప్రో-జీఈ హెల్త్‌కేర్ చైర్మన్‌గా అజీం ప్రేమ్‌జీ కొనసాగుతారు. షేర్‌హోల్డర్ల అనుమతుల మేరకు జూలై 31 నుంచి ఈ మార్పులు అమల్లోకి వస్తాయని విప్రో వివరించింది. 'ఇటు విప్రో, అటు టెక్నాలజీ పరిశ్రమ పెను మార్పులకు లోనవుతున్న తరుణంలో అన్ని వర్గాలకూ ప్రయోజనాలు చేకూర్చేలా కృషి చేసేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటాను' అని రిషద్ పేర్కొన్నారు.

ఇకపై పూర్తి స్థాయిలో సేవా కార్యక్రమాలు..

వంట నూనెల సంస్థగా మొదలైన విప్రోను 8.5 బిలియన్ డాలర్ల అంతర్జాతీయ టెక్ దిగ్గజంగా అజీం తీర్చిదిద్దారు. విప్రో ఎంటర్‌ప్రైజెస్‌ను అంతర్జాతీయ ఎఫ్ఎంసీజీ సంస్థగా నిలబెట్టారు. ఇన్‌ఫ్రా ఇంజినీరింగ్, మెడికల్ డివైజ్‌ల తయారీ తదితర రంగాల్లోకి వ్యాపారాన్ని విస్తరించారు. వీటి ఆదాయం దాదాపు 2 బిలియన్ డాలర్ల పైగా ఉంటుంది. ప్రతిష్టాత్మకమైన పద్మ భూషణ్, పద్మ విభూషణ్ పురస్కారాల గ్రహీత అయిన అజీం ప్రేమ్‌జీ రిటైర్మెంట్ తర్వాత దాతృత్వ కార్యకలాపాలు, సేవా కార్యక్రమాల్లో మరింతగా పాలుపంచుకోవాలని భావిస్తున్నారు. 'ఈ సుదీర్ఘ ప్రస్థానం ఎంతో సంతృప్తికరం. భవిష్యత్‌లో మా ఫౌండేషన్ సామాజిక సేవా కార్యకలాపాలకు మరింత సమయం వెచ్చించాలనుకుంటున్నాను. కంపెనీని అధిక వృద్ధి బాట పట్టించగలిగే సామర్థ్యాలు రిషద్‌కు ఉన్నాయని గట్టిగా విశ్వసిస్తున్నాను' అని ప్రేమ్‌జీ పేర్కొన్నారు. తన పేరిటే ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా ప్రేమ్‌జీ సేవా కార్యకలాపాల్లో ఉన్నారు. ఈ ట్రస్టుకు రూ. 52,750 కోట్ల విలువ చేసే విప్రో షేర్లను ఈ ఏడాది మార్చిలో ఆయన విరాళంగా ఇచ్చారు. ప్రేమ్‌జీ ఫౌండేషన్ విద్యా రంగంలో సేవలు అందించడంతో పాటు బడుగు వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న దాదాపు 150 పైగా స్వచ్ఛంద సేవా సంస్థలకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తోంది.

మార్కెట్లోకి టయోటా 'గ్లాంజా'

ప్రారంభ ధర రూ.7.22 లక్షలు

న్యూఢిల్లీ: ప్రముఖ వాహన తయారీ కంపెనీ టయోటా కిర్లోస్కర్ మోటార్.. మారుతి సుజుకి ఇండియా సోర్సింగ్‌తో ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ కారు 'గ్లాంజా'ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. మారుతి బాలెనో రీబ్రాండెడ్ వెర్షన్‌గా ఈ కారు అందుబాటులోకి వచ్చింది. బాలెనోలో బీటా, ఆల్ఫాలు ఉండగా.. వీటికి పలు కాస్మోటిక్ మార్పులుచేసి గ్లాంజా జీ, వీ ట్రిమ్స్‌ను టయోటా తెచ్చింది. బీఎస్-సిక్స్ ప్రమాణాలకు అనుగుణంగా రూపుదిద్దుకున్న ఈ మోడల్, 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లతో.. రెండు వేరియంట్లలో మాత్రమే లభ్యమవుతోంది. పాక్షిక హైబ్రిడ్ మోటార్ కలిగి.. వేరియంట్ ఆధారంగా ప్రతిలీటరుకు 19.56 కిలోమీటర్ల నుంచి 23.87 కి.మీ వరకు మైలేజీ ఇస్తుందని కంపెనీ పేర్కొంది. ధరల శ్రేణి రూ.7.22 లక్షల నుంచి రూ.8.9 లక్షలుగా ప్రకటించింది. ఫీచర్స్ విషయానికి వస్తే.. టయోటా స్మార్ట్ ప్లేకాస్ట్ పేరుతో ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్‌ప్లేలకు అనుసంధానమయ్యే 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్.. ఎల్‌ఈడీ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్స్, కీలెస్ ఎంట్రీ, 2 ఎయిర్‌బ్యాగ్‌లు, ఎలక్ట్రానిక్ బ్రేక్-ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్, సీట్ బెల్ట్ రిమైండర్, రియర్ పార్కింగ్ సెన్సర్స్, అంతర్జాతీయ ప్రమాణాల పిల్లల సీట్స్ భద్రత ఉన్నాయి. కారుకు మూడేళ్లు.. లేదా, లక్ష కిలోమీటర్ల వరకు వారంటీ లభిస్తోంది.

వాహన బీమా ప్రీమియం ప్రియం

- 21 శాతం దాకా పెంపు
- జూన్ 16 నుంచి అమల్లోకి

న్యూఢిల్లీ: కార్లు, ద్విచక్ర వాహనాల బీమా మరింత భారం చేసే నిబంధనలు జూన్ 16 నుంచి అమల్లోకి రానున్నాయి. బీమా రంగ నియంత్రణ, అభివృద్ధి సంస్థ ఐఆర్‌డీఏఐ ఆదేశాల ప్రకారం వివిధ రకాల వాహనాలకు తప్పనిసరైన థర్డ్ పార్టీ (టీపీ) మోటార్ ఇన్సూరెన్స్ ప్రీమియం 21 శాతం దాకా పెరగనుంది. సాదారణంగా టీపీ ఇన్సూరెన్స్ కవర్ రేట్లు ఏటా ఏప్రిల్ 1న సవరిస్తారు. కానీ ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రం జూన్ 16 నుంచి అమల్లోకి వస్తాయి. ఐఆర్‌డీఏఐ ఆదేశాల ప్రకారం చిన్న కార్లకు (1,000 సీసీ కన్నా తక్కువ సామర్థ్యం ఉన్నవి) టీపీ ఇకపై రూ. 2,072గా ఉంటుంది. ఇప్పుడున్న రూ. 1,850తో పోలిస్తే ఇది 12 శాతం అధికం. మరోవైపు, 1,000 సీసీ-1,500 సీసీ ఇంజిన్ సామర్థ్యం గల కార్లన్‌బీమా ప్రీమియం 12.5 శాతం పెరిగి రూ. 3,221కి చేరుతుంది. అయితే, అంతకు మించిన ఇంజిన్ సామర్థ్యం (1,500 సీసీకి మించి) గల కార్లపై టీపీ ప్రీమియం గతంలోలాగానే రూ. 7,890గా కొనసాగుతుంది.

ద్విచక్ర వాహనాలకు 13% పైగా పెంపు..: 75 సీసీ కన్నా తక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలకు టీపీ ప్రీమియం 12.88 శాతం పెరిగి రూ. 482గా ఉంటుంది. 75 సీసీ-150 సీసీ దాకా ఇంజిన్ సామర్థ్యం ఉన్న వాటిపై ప్రీమియం 752గా ఉంటుంది. 150-350 సీసీ దాకా సామర్థ్యం ఉన్న ద్విచక్ర వాహనాలపై అత్యధికంగా 21.11 శాతం మేర ప్రీమియం భారం కానుంది. ప్రస్తుతమున్న రూ. 985 ను

ఐఓసీ తమిళనాడు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పి.జయదేవన్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పి.జయదేవన్ నియమితులయ్యారు. చమురు రంగానికి ఈ ప్రాంతాల రాష్ట్రస్థాయి సమన్వయకర్తగా కూడా ఆయన వ్యవహరించనున్నారు. ఈడీ పదవికి ముందు సంస్థకు చెందిన ఎల్‌పీజీ విభాగంలో సేవలందించారు. సిద్ధార్థన్ స్థానంలో జయదేవన్ బాధ్యతలు చేపట్టారు.

రూ.100 కోట్లతో విశాక కొత్త ప్లాంటు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: నిర్మాణ రంగానికి అవసరమైన పలు ఉత్పత్తుల తయారీలో ఉన్న విశాక ఇండస్ట్రీస్ తమిళనాడులో కొత్తగా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. ఫైబర్ సిమెంట్ బోర్డులను ఉత్పత్తి చేసే ఈ ప్లాంటుపై కంపెనీ రూ.100 కోట్లు పెట్టుబడి పెడుతోంది. వీటిని అంతర్గత వనరుల ద్వారా సమకూరుస్తున్నారు. వార్షిక తయారీ సామర్థ్యం 50,000 టన్నులు. 15 నెలల్లో నిర్మాణం పూర్తవుతుంది. ఇప్పటికే సంస్థకు తెలంగాణలోని నల్గొండ జిల్లా మిర్యాలగూడ, మహారాష్ట్రలోని పుణే జిల్లాలో ఫైబర్ సిమెంటు బోర్డుల తయారీ కేంద్రాలున్నాయి.

సైలూస్‌లో సైయంట్ పెట్టుబడులు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సొల్యూషన్స్ కంపెనీ సైయంట్ ఇజ్రాయిల్‌కు చెందిన సైలూస్‌లో పెట్టుబడులు పెట్టింది. విలువ ఎంతనేది వెల్లడించలేదు. సైలూస్ రైల్వే పరిశ్రమలో సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ సేవల్ని అందిస్తోంది. దీంతో రైల్వేతో పాటూ ఇతర రంగంలో సైబర్ సెక్యూరిటీ సేవలందించే వీలు కలుగుతుందని సైయంట్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (రైల్ ట్రాన్స్‌పోర్టేషన్) ప్రభాకర్ అట్లా ఒక ప్రకటనలో తెలిపారు.

హైదరాబాద్‌లో స్టాంజా లివింగ్ విస్తరణ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: స్టూడెంట్ హౌసింగ్ బ్రాండ్ స్టాంజా లివింగ్ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను మరింత విస్తరించింది. కూకట్‌పల్లి, నిజాంపేట ప్రాంతాల్లో సుమారు 2 వేల స్టూడెంట్ బెడ్స్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. స్టాంజాకు ప్రస్తుతం దేశంలోని 9 నగరాల్లో 22 వేల పడకలున్నాయి.

సెన్సెక్స్ 554 పాయింట్లు డౌన్

- పావు శాతం తగ్గిన రెపో రేటు
- ఇప్పటికే దీన్ని డిస్కౌంట్ చేసుకున్న మార్కెట్
- ట్రంప్ తాజా సుంకాల బెదిరింపు
- దెబ్బతిన్న ఇన్వెస్టర్ల సెంటిమెంట్
- 40,000 పాయింట్ల దిగువకు సెన్సెక్స్
- 12,000 పాయింట్ల కిందకు నిఫ్టీ

అంచనాలకు అనుగుణంగానే ఆర్‌బీఐ రెపో రేటును పావు శాతం మేర తగ్గించింది. కానీ కష్టాల్లో ఉన్న ఎన్‌బీఎఫ్‌సీ రంగానికి ఎలాంటి ఊరటనిచ్చే నిర్ణయాలు ఆర్‌బీఐ పాలసీలో లేవు. పైగా జీడీపీ అంచనాలను తగ్గించడంతో ఆర్థిక వ్యవస్థలో మందగమనాన్ని ఆర్‌బీఐ అంగీకరించినట్లయింది. మరోవైపు చైనాపై మరింతగా సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఈ కారణాలన్నింటితో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిన్నది. దీంతో రంజాన్ కారణంగా బుధవారం సెలవు అనంతరం గురువారం ఆరంభమైన స్టాక్ మార్కెట్ భారీగా నష్టపోయింది. సెన్సెక్స్ 40,000 పాయింట్లు, నిఫ్టీ 12,000 పాయింట్లు దిగువకు పడిపోయాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 554 పాయింట్లు పతనమై 39,530 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 178 పాయింట్లు క్షీణించి 11,844 పాయింట్ల వద్ద ముగిశాయి. సెన్సెక్స్, నిఫ్టీలు ఒక్క రోజులో ఇన్ని పాయింట్లు పతనం కావడం ఈ ఏడాది ఇదే మొదటిసారి. వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ స్టాక్ మార్కెట్ నష్టపోయింది.

ఇంట్రాడేలో 602 పాయింట్లు డౌన్.....

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలను తగ్గించడం, లిక్విడిటీ సమస్య విషయమై సాధారణ అభయం మినహా మరేలాంటి నిర్మాణాత్మక చర్యలు లేకపోవడంతో అమ్మకాలు జోరుగా సాగాయని నిపుణులు పేర్కొన్నారు. సెన్సెక్స్ స్వల్ప లాభాల్లోనే ఆరంభమైంది. ఆ వెంటనే నష్టాల్లోకి జారిపోయింది. ఆర్‌బీఐ పాలసీ వెల్లడయ్యే దాకా ఒక మోస్తరు నష్టాల్లో సాగిన సూచీలు, ఆ తర్వాత భారీ నష్టాల దిశగా సాగాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 602 పాయింట్లు, నిఫ్టీ 191 పాయింట్ల వరకూ నష్టపోయాయి. ఇక మార్కెట్ దృష్టి నైరుతి రుతుపవనాల విస్తరణ, కేంద్ర బడ్జెట్‌పై ఉంటుందని నిపుణులంటున్నారు. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా, యూరప్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. రెపోరేటును ఆర్‌బీఐ పావు శాతం మేర తగ్గించినప్పటికీ, వడ్డీరేట్ల ప్రభావిత బ్యాంక్, రియల్టీ, వాహన షేర్లు 7 శాతం వరకూ నష్టపోయాయి. ఎన్నికల ఫలితాల అనంతరం ఈ షేర్లు బాగా పెరిగాయని, ఇప్పుడు లాభాల స్వీకరణ జరిగిందని నిపుణులంటున్నారు. పావు శాతం రేట్ల కోత ఉండొచ్చని ఇప్పటికే మార్కెట్ గ్రహించిందని, ఆ మేరకు పెరగటం కూడా జరిగిందని పేర్కొంటున్నారు. దీనితో ఈ ప్రభావం మార్కెట్‌పై కనబడలేదు.

రూ. 2 లక్షల కోట్లు సంపద ఆవిరి

స్టాక్ మార్కెట్ భారీ పతనం కారణంగా ఒక్క గురువారం రోజే ఇన్వెస్టర్ల సంపద రూ.2.22 లక్షల కోట్లు ఆవిరైంది. ఇన్వెస్టర్ల సంపదగా పరిగణించే బీఎస్ఈలో లిస్టైన మొత్తం కంపెనీల మార్కెట్ క్యాప్ రూ. 2.2 లక్షల కోట్లు పతనమై రూ.153.19 లక్షల కోట్లకు పడిపోయింది.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	2,650
ఎన్ఎస్ఈ	37,909
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	24,74,907
ఎఫ్ఐఐ	-1,449
డీఐఐ	-650

పతనానికి ప్రధాన కారణాలివే...

- అంచనాలకు అనుగుణంగానే ఆర్‌బీఐ పాలసీ....
- ఎన్‌బీఎఫ్‌సీ రంగానికి ఆర్‌బీఐ రిక్త హస్తం. దీంతో ఎన్‌బీఎఫ్‌సీ షేర్లు కుదేల్..
- జీడీపీ అంచనాల కోత....
- చైనాపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజా సుంకాల హుంకరింపు.
- సెన్సెక్స్, నిఫ్టీల్లో వెయిటేజీ బాగా ఉన్న ఆరు షేర్లు 4- 2% శ్రేణిలో నష్టం. వాటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్ అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్‌బీఐ. సెన్సెక్స్ నష్టంలో వీటి వాటానే 314 పాయింట్లు.

నిఫ్టీ 50

టాప్ 10 గెయినర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
COALINDIA	271.2	2.96
TITAN	1,270.00	1.76
HEROMOTOCO	2,793.90	1.5
NTPC	136.8	1.3
POWERGRID	195	1.06
HINDUNILVR	1,833.00	0.96
BHARTIARTL	354.65	0.64
ASIANPAINT	1,429.00	0.53
EICHERMOT	20,146.00	0.51
UPL	1,014.95	0.4

టాప్ 10 లూజర్స్ (రూపాయిల్లో)

Symbol	LTP	(%)Change
GAIL	317.1	-11.49
IBULHSGFIN	734.9	-7.73
INDUSINDBK	1,526.00	-6.84
YESBANK	143.85	-5.86
SBIN	336.3	-4.57
LT	1,519.45	-3.21
BPCL	395.9	-3.05
TATASTEEL	483.75	-2.79
ULTRACEMCO	4,568.75	-2.63
M&M	635	-2.42

నోకియా 2.2 ఏఐ మొబైల్

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హెచ్ఎండీ గ్లోబల్ ఫోన్ బ్రాండ్ నోకియా తాజాగా మార్కెట్లోకి ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సీ (ఏఐ) ఆధారిత నోకియా 2.2 మొబైల్‌ను విడుదల చేసింది. తక్కువ కాంతిలోనూ ఫొటోలు తీయటం, ఒక్క బటన్ ప్రెస్‌తో గూగుల్ అసిస్టెంట్, బయోమెట్రిక్ ఫేస్ అన్‌లాక్ కావటం వంటివి దీని ప్రత్యేకతలని కంపెనీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఆండ్రాయిడ్ వన్ ప్రోగ్రామ్ నుంచి నోకియా తొలి 2 సీరిస్ ఫోన్ ఇదేనని కంపెనీ వెల్లడించింది. రెండేళ్ల పాటు ఓఎస్ అప్‌డేషన్, మూడేళ్ల పాటు ప్రతి నెలా సెక్యూరిటీ అప్‌డేట్స్ కూడా అందిస్తామని తెలిపింది. ధరలు రూ.6,999 నుంచి ప్రారంభమవుతాయి.

పారదర్శక విధానాలు అమలు చేయండి

తయారీ రంగ వృద్ధిపై రాష్ట్రాలకు కేంద్ర మంత్రి గోయల్ సూచన

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో తయారీ రంగం వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు అవినీతికి తావులేని పారదర్శక విధానాలు అమలు చేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ సూచించారు. పరిశ్రమ ప్రతినిధులు, దేశీ తయారీ రంగ ఎగుమతుల సంస్థలు కేంద్రం ఇచ్చే గ్రాంట్స్, సబ్సిడీల మీద ఆధారపడుకుండా స్వీయ వృద్ధిపై దృష్టి సారించాలన్నారు. దేశంలో తయారీ రంగం వృద్ధి, అంతర్జాతీయంగా మేకిన్ ఇండియాకు ప్రాచుర్యం కల్పించడంపై నూతన విధానాల రూపకల్పనకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ, విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీలో ప్రత్యేక సమావేశం జరిగింది. దీనికి పరిశ్రమ ప్రతినిధులతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులూ హాజరయ్యారు. ఈ సందర్భంగా పియూష్ గోయల్ మాట్లాడుతూ.. పరిశ్రమ వర్గాలు గ్రాంట్స్ మీద ఆధారపడకుండా పోటీతత్వంతో స్వీయవృద్ధి మీద దృష్టి సారించాలన్నారు. ఉత్పాదకత పెంపు వల్లనే ఈ రోజు ఎల్ఈడీ బల్బులు ప్రజలకు అందుబాటు ధరలో ఉన్నాయని గుర్తు చేశారు. ప్రపంచంలో ఉన్న దేశాలన్నీ భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని, ఈ తరుణంలో ప్రపంచంతో అనుసంధానం ఏర్పచుకొనేందుకు అన్ని ప్రయత్నాలూ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీ నుంచి ముఖ్యమంత్రి కార్యదర్శి సాల్మన్ ఆరోక్యరాజ్, వాణిజ్య, పరిశ్రమల శాఖ కారద్యర్శి రజత్ భార్గవ్ పాల్గొన్నారు.

ఆగిపోయిన ఫియట్ క్రిస్లర్, రెనోల విలీనం

పారిస్: ప్రముఖ వాహన తయారీ కంపెనీలైన ఫియట్ క్రిస్లర్, రెనో సంస్థల మధ్య విలీన ఒప్పందం వీగిపోయింది. ఫ్రాన్స్‌లో నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వీలిన ప్రతిపాదనను తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు ఫియట్ క్రిస్లర్ గురువారం ప్రకటించింది. గతనెల్లో ఈ అంశంపై చర్చించేందుకు ఫ్రాన్స్‌లోని రెనో ప్రధానకార్యాలయంలో ఇరు కంపెనీల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు సమావేశమై.. తుది నిర్ణయాన్ని త్వరలోనే ప్రకటిస్తామని చెప్పిన విషయం తెలిసిందే. అయితే, రాజకీయ పరిస్థితులు ఇందుకు సహకరించడం లేదనే నేపంతో డీల్‌ను నిలిపివేశాయి.

బైజూస్ నుంచి ఎర్లీ లెర్న్‌యాప్

బెంగళూరు: ఆన్‌లైన్ విద్యలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన బైజూస్... తాజాగా ఎర్లీ లెర్న్ యాప్‌ను విడుదల చేసింది. 6-8 ఏళ్ల వయసు గ్రూపులోని (1-3 తరగతులు) వారి కోసం ఈ యాప్‌ను రూపొందించినట్టు థింక్ అండ్ లెర్న్ ప్రైవేటు లిమిటెడ్ (బైజూస్ మాతృ సంస్థ) తెలిపింది. డిస్నీ కథలు, క్యారక్టర్లతో అలరిస్తూ విద్యార్థుల కోసం ఉద్దేశించిన వ్యక్తిగత ప్రొగ్రామ్‌లను ఈ యాప్ ద్వారా ఆఫర్ చేస్తున్నట్టు పేర్కొంది. ఈ యాప్‌లో వేలాది యానిమేటెడ్ వీడియోలు, గేమ్‌లు, స్టోరీలు, క్విజ్‌లు, డిజిటల్ వర్క్ షీట్లను పొందుపరిచింది. తల్లిదండ్రులకు వారి పిల్లల సామర్థ్యాలను తెలియజేసే ఆప్షన్ కూడా ఇందులో ఉంది. ప్రస్తుతానికి ఇది ఆండ్రాయిడ్ ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంది. త్వరలో యాపిల్ యాప్ స్టోర్‌లోనూ తీసుకురానున్నట్టు సంస్థ తెలిపింది.

భారత్‌కు రూ. 90వేల కోట్ల నష్టం: ఇంటిగ్రిటీ సంస్థ

ఎగుమతులు, దిగుమతుల్లో తప్పుడు బిల్లింగ్‌లే కారణం

న్యూఢిల్లీ: ఎగుమతులు, దిగుమతుల వాణిజ్య లావాదేవీల్లో తప్పుడు ఇన్‌వాయిస్‌ల కారణంగా 2016లో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడింది. పన్ను ఆదాయాలపరంగా వాటిల్లిన ఈ నష్టం సుమారు రూ. 90,000 కోట్లు (13 బిలియన్ డాలర్లు) ఉంటుందని అమెరికాకు చెందిన గ్లోబల్ ఫైనాన్షియల్ ఇంటిగ్రిటీ (జీఎఫ్ఐ) సంస్థ ఒక నివేదికలో వెల్లడించింది. ఇది 2016లో వసూలైన మొత్తం ఆదాయంలో దాదాపు 5.5 శాతమని పేర్కొంది. ప్రధానంగా చైనా నుంచి జరిగిన దిగుమతుల్లో ఇలాంటి ధోరణులు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది. 2016లో భారత ద్వైపాక్షిక వాణిజ్యంపై ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన గణాంకాల ఆధారంగా జీఎఫ్ఐ ఈ నివేదిక రూపొందించింది. ఎగుమతులపరమైన తప్పుడు ఇన్‌వాయిసింగ్ వల్ల 4 బిలియన్ డాలర్లు, దిగుమతుల బిల్లింగ్ లోపాల కారణంగా 9 బిలియన్ డాలర్ల మేర పన్ను ఆదాయానికి గండిపడింది.

'వాణిజ్యంలో తప్పుడు ఇన్‌వాయిసింగ్ బెడద భారత్‌తో పాటు అన్ని దేశాలకూ ఉంది. నగదును విదేశాలకు మళ్లించే ఉద్దేశంతో దిగుమతులపై అసలు ధర కన్నా ఎక్కువ బిల్లింగ్ చూపే అవకాశాలు ఉన్నాయి. లేదా కస్టమ్స్ సుంకాల్లాంటివి ఎగవేసేందుకు ఇన్‌వాయిస్‌ను తక్కువ చూపించవచ్చు' అని జీఎఫ్ఐ పేర్కొంది. అలాగే, డబ్బును విదేశాలకు మళ్లించేందుకు ఎగుమతుల బిల్లింగ్‌ను తక్కువ చేసి చూపించడం లేదా విలువ ఆధారిత పన్నులు లాంటివి రీక్లెయిమ్ చేసుకునేందుకు ఎక్కువ చేసి చూపించడం వంటివి కూడా జరుగుతుంటాయని వివరించింది. ఏ రకంగా చూసినా.. అంతిమంగా ప్రభుత్వానికి దఖలుపడాల్సిన పన్ను ఆదాయాలు దక్కకుండా పోతున్నాయని తెలిపింది.

నాట్కో కొత్తూరు యూనిట్‌లో ఉల్లంఘనలు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఔషధ తయారీ కంపెనీ నాట్కో ఫార్మాకు చెందిన కొత్తూరులోని ఫార్ములేషన్ యూనిట్‌లో యూఎస్ఎఫ్‌డీఏ తనిఖీలు చేపట్టింది. మే 30 నుంచి జూన్ 5 వరకు జరిగిన ఈ తనిఖీల్లో తయారీ కేంద్రంలో పలు ఉల్లంఘనలు జరిగినట్టు ఎఫ్‌డీఏ అధికారులు గుర్తించారు. ఈ మేరకు తొమ్మిది అంశాలను లేవనెత్తుతూ ఫెడరల్ ఫుడ్, డ్రగ్, కాస్మెటిక్ యాక్టు కింద కంపెనీకి ఫామ్-483 జారీ చేశారు. ఎఫ్‌డీఏ లేవనెత్తిన అంశాలకు తాము 15 రోజుల్లోగా తగు సమాధానం ఇవ్వనున్నట్లు కంపెనీ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది. గురువారం కంపెనీ షేరు ధర క్రితం ముగింపుతో పోలిస్తే 2.13 శాతం తగ్గి రూ.535.30 వద్ద స్థిరపడింది.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	426.3	425.55
ASIAN PAINT	1428.55	1421.5
AXIS BANK	807.7	822.8
BAJAJ AUTO	2991.65	2983.9
BAJAJ FINSE	8125.2	8312.85
BAJAJ FINAN	3452.95	3531.15
BHARTI AIRTEL	353.8	352.4
BHARAT PETR	397.05	408.35
BRITANNIA I	2901.35	2963.1
CIPLA LTD	559.8	562.65
COAL INDIA	269.15	263.4
EICHER MOTO	20083.8	20043.45
GAIL (INDIA	316.3	358.25
GRASIM INDU	869.55	886.5
HCL TECHNOL	1079.2	1085.85
HDFC LTD	2183.45	2223.95
HDFC BANK L	2423.35	2452.3
HERO MOTOCO	2788.75	2752.7
HINDALCO	194.85	197.8
HUL	1837.75	1815.6
INDIABULLS	735.8	796.45
ICICI BANK	411.55	419.1
INDUSIND BANK	1522.65	1638
BHARTI INFR	273.5	274
INFOSYS LIM	735.6	735.3
INDIAN OIL	163.55	165.35
ITC LTD	275.75	279.25
JSW STEEL	266.7	274.2
KOTAK MAHIN	1514.25	1531.35
LARSEN & T	1515.9	1569.8
MAHINDRA &M	634.1	650.75
MARUTI SUZU	6988.7	7051.8
NTPC LTD	136.55	135.05
ONGC	169.4	170.6
POWER GRID	195.45	192.95
RIL	1327.35	1351.65
SBI	336.9	352.4
SUN PHARMA	404.15	411.15
TATA MOTORS	169.7	173.25
TATA STEEL	484.6	497.65
TCS	2166.1	2183.1
TECH MAHIND	738	748.3
TITAN COMPA	1269.45	1248
ULTRATECH C	4571.2	4692
UPL LIMITED	1012.2	1010.95
VEDANTA LIM	163.1	165.9
WIPRO LTD	291.5	293.75
YES BANK LI	143.4	152.8
ZEE ENTERTA	341.05	346.05

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1529.8	1561.65
ACC LIMITED	1592.15	1657.65
AMBUJA CEME	221.75	226.95
ASHOK LEYLA	91.3	93.05
BAJAJ HOLDI	3531.85	3503.35
BANDHAN BAN	582.1	592.1
BANK OF BAR	124.35	132.6
BHEL	68.55	70.9
BIOCON LIMI	544.5	540.65
BOSCH LIMIT	17268.45	17401.3
CADILA HEAL	245.7	257.3
COLGATE PAL	1159.75	1149.4
CONTAINER C	524.35	537.65
DABUR INDIA	402.95	405.55
DLF LIMITED	190.4	195.45
AVENUE SUPE	1317.65	1333.05
GENERAL INS	216.6	223.8
GODREJ CONS	700.25	700.4
HAVELLS IND	781.25	779.9
HDFC AMC LI	1807.3	1810.4
HDFC LIFE I	442.25	442.7
HINDUSTAN P	308.1	317.85
HINDUSTAN Zinc	243.4	246.65
ICICI LOMBA	1172.8	1243.85
ICICI PRU L	379	394.8
VODAFONE ID	13.45	13.85
INTERGLOBE	1670.85	1686.3
L&T FINANCE	126.6	136.4
LUPIN LIMIT	732.3	740.1
MARICO LIMI	374.85	376.65
UNITED SPIR	556.95	571.8
MOTHERSON S	114.1	114.85
MRF LTD	55805.8	57382.45
NHPC LTD	24.9	25
THE NEW IND	162.5	160.85
NMDC LTD.	103.7	103.6
ORACLE FIN	3338.9	3377.2
PAGE INDUST	19942.35	20115.3
PIRAMAL ENT	2065.1	2209.2
PETRONET LN	236.75	246.75
P&G HYGIENE	10735.6	10869.2
PIDILITE IN	1270.2	1279.5
STEEL AUTHO	48.7	50.5
SBI LIFE IN	696.35	698.4
SHREE CEMEN	20618.4	21200.5
SIEMENS LTD	1241.65	1267.25
SHRIRAM TRA	1065.5	1165.4
UNITED BREW	1315.75	1339.65

బీఎస్ఈలో ఏపీ,టీఎస్ స్టాక్స్

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
AditSpin	4.09	3.9
Alphageo	458.5	469.8
Alu Flouride	99.4	100.05
Amar Raja Bat	634.35	637.75
And Bank	24.25	24.8
And Cemen	4.45	4.56
And Paper	420.4	420.3
And Petro	54.2	55.75
Anjani Portl	170.2	178.45
Aries Agro Ltd	72.5	74.3
Aurobindo Ph	624.3	654.1
Avantel Soft	274	274
Avanti Feeds	364.65	368.25
AvonOrg	2.5	2.44
BN Rathi Sec	19.95	21.2
Balaji Amin	398.7	401.55
Bambino Agro	173.7	170
Bartronics	5.41	5.78
Bhagira Chem	502	512.9
Bhagya Nag	27	27.55
Bhagya Wood	18.55	18.55
Bhaskar Agro	17.5	17.5
Brilliant Sec	1.22	1.28
CIL Securi	14.45	14.55
Cont Coffee	261.85	263.4
CoroFert	428	432.45
Cosboard Ind	6.5	6.5
Country Club	6.93	7.29
Cubex Tub	12.89	12.4
Cybermate	2.1	2.19
DR Reddy	2657.35	2657.8
Danlaw Tec	89.5	90.4
DecCement	403.75	408.15
Divi's Lab	1576.9	1584.3
Divya Granit	85.5	80
Dolphin Medi	1.1	1.1
Dredgin Corp	402.95	408.4
Everest Org	174	179.9
Fortune Info	34.5	35.85
Four Soft	33.2	33.15
GMR Infra	14.9	15.3
GVK Power	6.93	6.77
Gati Corpn	72.55	75.2
Gayatri Bio	1.65	1.62
Gayatri Proj	179.5	180.95
Gayatri Sugrs	2.71	2.85
Gennex Lab	3.83	4.03
GodavDru	23.2	22.3
Goldstn Tele	209	205.85
Goldstone Tech	12.11	12.8
Granules (I)	108.15	109.8
HBL Nife Pow	24.4	24.55
HYDIndus	1690.2	1751.6
Heritage Food	420	404.15
HindFlurocarb	13.99	13.47
ICSA Ltd	1.08	1.13
IDL Industrs	275	276.8
IVRCL Infras	0.73	0.7
Incap	35	35.15
IndoNationl	475	480.3
Infotech En	563	560
Innaredy Com	1.08	1.13
JSTL	28	27.2
KCP LTD	89.55	88.95
KNR Constructio	275.45	287.25
Kabsons Indu	3	3
KakatiCem	200.75	202.2
KakatiTex	3.37	3.37
Kallam Spg	15.25	16.15
Kernex Micro	25.65	25.6
LGS Global	4.34	4.46
LancoIndus	180.65	184.9
Lotus Choc	19	20
MIC Elec	0.96	1
Madhucon Proje	8.07	8.49
Maytas Infra	6.54	6.68
Medinova Dia	15.51	16.03
Mold-tek	54.1	54.75
Moldtek Plastic	249.25	250.45
Moschip Semi	17.7	18.7
NCLInd	141.5	146.25
NETTLINX	35.4	36.7
NMDC Ltd	102.85	103.75
NagarAgrich	31.7	31.8
NagarConst	95.8	97.85
Natco Pharma	535.3	546.95
Nava Bh Ventur	92.1	92.05
Neha Inter	2.18	2.29
Neocure Ther	4.39	4.62
Neuland Lab	593.05	595.85
Nile	278.9	273.55
Northgate Tech	0.42	0.44
Oil Country	11.38	11.48
Ortin Lab	14.57	15.36
Padmalaya Tele	2.07	1.98
PennInd	38	38.25
Prism Cement	91.5	96.65
Ragsan Petro	82.3	85.9
Rain Industries	110.35	115
Raj Packagin	23.1	24.95
Ram Informat	39.75	40.65
RavilFin	8.95	8.95
Restile Cer	3.2	3.47
Sagar Cem	661	693.7
Sai Wires(I)	0.62	0.64
Samkrg Pist	156.65	153.7
Suven Pharma	269.6	273.7
Visakalnd	417	419.75
Vision Tech	0.78	0.82
Vista Pharma	15.05	14.65
Vivimed Labs	21.25	20.95
Vjil Consult	39.9	42
ZenoTech Lab	21.7	21.1

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	33,080	0
బంగారం (22 క్యారెట్లు)	31,500	0
వెండి (కిలో)	40,100	▲ 100
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	32,780	▲ 40
బంగారం (22 క్యారెట్లు)	31,220	▲ 60
వెండి (కిలో)	40,100	▲ 100
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	32,780	▲ 40
బంగారం (22 క్యారెట్లు)	31,220	▲ 60
వెండి (కిలో)	40,100	▲ 100
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	33,400	–
బంగారం (22 క్యారెట్లు)	30,820	–
వెండి (కిలో)	37,700	–
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	33,500	0
బంగారం (22 క్యారెట్లు)	31,160	0
వెండి (కిలో)	38,000	0
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	33,760	▲ 70
బంగారం (22 క్యారెట్లు)	31,220	▲ 60
వెండి (కిలో)	40,100	▲ 100

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	51.55 (రాత్రి 11.30కు)	$51.68 (బుధవారం ముగింపు)
బ్రెంట్	60.57 (రాత్రి 11.30కు)	$60.63 (బుధవారం ముగింపు)

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్/100కు రూ.లలో) 07-6-2019

విశాఖ	338-00
చిత్తూరు	388-00
వరంగల్	338-00
చెన్నై	395-00
ముంబై	390-00
విజయవాడ	328-00
నమక్కల్	385-00
గోదావరి	328-00
06-6-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	335-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.95

వారి జవాబు పత్రాలివ్వండి

- ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ విద్యార్థుల విషయంలో హైకోర్టు
- ఇంటర్ బోర్డును ఆదేశించిన ధర్మాసనం
- ఇప్పటికే వివరాలు ఇచ్చామన్న బోర్డు తరపు న్యాయవాది
- విచారణ 10వ తేదీకి వాయిదా



సాక్షి, హైదరాబాద్: ఆత్మహత్య చేసుకున్న ఇంటర్మీడియట్ విద్యార్థుల జవాబు పత్రాలు తమకు ఇవ్వాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డును హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 10కి వాయిదా వేసింది. ఇంటర్ బోర్డు నిర్లక్ష్యం కారణంగా 26 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారని, పిల్లల ఆత్మహత్యలకు ఇంటర్ బోర్డు అధికారులను బాధ్యులను చేసి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ బాలల హక్కుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పి.అచ్యుత్‌రావు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు పరిహారం ఇచ్చేలా చూడాలని పేర్కొన్నారు. ఈ వ్యాజ్యాన్ని గురువారం హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీం అక్తర్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. అఫిడవిట్ ద్వారా వివరాలను హైకోర్టుకు నివేదించామని, ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల జవాబు పత్రాల నకళ్లను కూడా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది సంజీవ్ కుమార్ చెప్పారు.

1.8 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారు

ఇంటర్ బోర్డు కారణంగానే 26 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని, వారి మార్కుల మెమోలు, రీవెరిఫికేషన్ తర్వాత వారి జవాబు పత్రాలను ప్రభుత్వం కోర్టుకు నివేదించేలా ఉత్తర్వులు ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది సి.దామోదర్‌రెడ్డి వాదించారు. వెబ్‌సైట్ నుంచి అభ్యర్థుల జవాబుపత్రాలు, మార్కుల జాబితాలు డౌన్‌లోడ్ కాలేదన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. ఈ వివరాలన్నింటినీ అఫిడవిట్ ద్వారా హైకోర్టుకు నివేదించాలని బోర్డును ఆదేశించింది. దీనిపై సంజీవ్ కుమార్ అభ్యంతరం చెబుతూ.. ఇంటర్ పరీక్షల్లో ఫెయిలైన 3,82,116 మంది అభ్యర్థుల జవాబు పత్రాలను రీవెరిఫికేషన్ చేసి గత నెల 27న వాటి నకళ్లను వెబ్‌సైట్‌లో పెట్టామని చెప్పారు. మొత్తం 9,24,290 జవాబు పత్రాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తే 1.8 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించారు.

ఆత్మహత్యలకు పాల్పడిన 23 మంది ఫలితాలు..

రీవెరిఫికేషన్‌లో 1,183 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారని, అందులో 582 మంది ఇంటర్ ద్వితీయ పరీక్షల్లోనూ, మిగిలిన 601 మంది ప్రథమ సంవత్సరంలోనూ ఉత్తీర్ణులయ్యారని సంజీవ్ కుమార్ చెప్పారు. ఆత్మహత్యకు పాల్పడిన 23 మంది విద్యార్థుల్లో ఇద్దరు అప్పటికే ఉత్తీర్ణులయ్యారని, ఒక విద్యార్థి మాత్రం మూడు సబ్జెక్టులకు పరీక్షలు రాసి మిగిలిన మూడు సబ్జెక్టులు రాయలేదని తెలిపారు. కాగా, ఇంటర్ తొలి, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు శుక్రవారం (జూన్ 7) నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి పేర్కొన్నారు. ఈ మేరకు హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. ఇప్పటికే ఈ పరీక్షల కోసం 4,63,236 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. విచారణకు ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ హాజరయ్యారు.

ఎంసెట్ ఫలితాలు మరింత ఆలస్యం

- నేటికీ ఇంటర్ ఫలితాల డేటా ఇవ్వని ఇంటర్ బోర్డు
- సమాచారం కోసం ఎంసెట్ కమిటీ ఎదురుచూపులు

సాక్షి, హైదరాబాద్: టీఎస్ ఎంసెట్-2019 ఫలితాలు మరింత ఆలస్యం కానున్నాయి. ఇంటర్ ఫలితాల సమాచారం కోసం ఎంసెట్ కమిటీ ఎదురుచూస్తోంది. ఎంసెట్-2019 నిర్వహించిన జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ-హైదరాబాద్‌కి ఇంటర్ ఫలితాల సమాచారాన్ని ఇవ్వడంలో ఇంటర్ బోర్డు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణం. ఇటీవల ఇంటర్ బోర్డు కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. 5వ తేదీన ఎంసెట్ కమిటీకి ఇంటర్ ఫలితాల డేటాను అందిస్తామని తెలిపారు. 5వ తేదీకి డేటాను ఇస్తే రెండు, మూడు రోజుల్లో 25 శాతం వెయిటేజీ ఇచ్చి ఎంసెట్ ఫలితాలు ప్రకటించవచ్చని అంతా అనుకున్నారు. కానీ బోర్డు గురువారం సాయంత్రానికి కూడా డేటా ఇవ్వకపోవడంతో ఎంసెట్ ర్యాంకుల ప్రకటన ఆలస్యం కానుంది. ఇంటర్ ఫలితాల ప్రకటనలో వివాదం నెలకొనడంతో తెలంగాణ ప్రభుత్వం రీవెరిఫికేషన్, రీవ్యాలిడేషన్‌కు ఆదేశించిన విషయం తెలిసిందే. మే నెల చివరన హైకోర్టు ఆదేశాల మేరకు ఆ ఫలితాలను ప్రకటించిన బోర్డు ముందుగా 1,137 మంది విద్యార్థులు పాసైనట్లు ఫలితాలు వెల్లడించింది. కానీ రీవెరిఫికేషన్, రీవ్యాలిడేషన్ పూర్తి కాకపోవడంతోనే ఇంటర్ బోర్డు ఆలస్యానికి మరో కారణమని తెలుస్తోంది.



సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ ॥ శుక్రవారం
7-6-2019

బతుకు చెట్టుకు తల్లి వేర్లు

తుల్జమ్మ, కనకమ్మ, సునందమ్మ, అనసూయమ్మ, రత్నమ్మ, అంజమ్మ (ఎడమ నుంచి కుడి) : పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఐదవ తేదీన మెదక్ జిల్లా పస్తాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో 'ఈక్వేటర్ ప్రైజ్' విజేతలు

ఆరుగురు మహిళలు. ఆరుగురూ సామాన్యులు.
సామాన్యులే కానీ..
వీళ్ల చేతుల్లో బంజరు భూమి బంగారమైంది.
వీళ్లు వేసిన విత్తనం అడవై మొలకెత్తింది.
వీళ్లు నాటిన మొక్క డాక్టర్ అయి ప్రాక్టీస్ పెట్టింది.
వీళ్లు నూర్పిన సిరిధాన్యాలు..
ఆధునిక మానవుడికి తినడమెలాగో నేర్పాయి.
మనం నరుక్కుంటున్న కొమ్మల్ని తిరిగి
భూమాతకు అంటుకడుతున్న ఈ తల్లులకు..
సహస్ర ప్రణామాలు. శతకోటి వందనాలు.

విశ్వ విజేతలు

వెనుకటి మనిషి 'చెట్టు నరికి గోడ కట్టకూడదు' అని చెబితే అతడిని వెనుకబడిన మనిషిగా చూసింది మోడరన్ సొసైటీ. అభివృద్ధి పేరుతో అడవులను విచక్షణా రహితంగా నరికేసింది కూడా అప్పుడే. అడవుల్లో స్థిరనివాసం ఏర్పరచుకునే రోజుల నుంచి తనను తాను సంఘజీవిగా మలుచుకుంటూ పరిణతి చెందే క్రమంలో మనిషి పెట్టుకున్న నియమావళే చెట్టును నరికి గోడ కట్టకూడదనేది. మైదానంలో ఇల్లు కట్టుకోవాలి తప్ప, ఇంటి నిర్మాణం కోసం చెట్టును నరికేయవద్దని చెప్పడం లోనే... మనిషి జీవిక చెట్టుతో ముడిపడి ఉందని పూర్వీకులు గ్రహించినట్లు తెలుస్తోంది. అయితే ఈ మాటను ఒట్టి నానుడిగా విని వదిలేసి, వేలకు వేల ఎకరాల్లో వందల ఏళ్ల కిందట పుట్టి, ఆకాశాన్నంటే ఎత్తుకు ఎదిగిన చెట్లను సైతం మొదలు నరికేసి... అదే నేలలో ఆకాశాన్నంటే భవనాలను కట్టి 'ఇదిగో ఇదే అభివృద్ధి' అని మోడరన్ మేన్ అంటున్నాడు.

నాగ్వార్ సునందమ్మది
ఇందూరు గ్రామం. రాళ్లు రప్పలతో నిండి ఉన్న తొంభై ఎకరాల భూమిని చదును చేసి వేలాది మొక్కలను నాటింది. ఆమె కృషి... సామాజిక అడవులు విస్తరించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు దోహదం చేసింది.

రాళ్లూరప్పలకు జీవం
ఇప్పుడా మోడరన్ మేన్‌కి కర్తవ్యాన్ని, మానవ ధర్మాన్ని గుర్తు చేస్తూ.. 'మీరు కాంక్రీట్ జంగిల్ కడితే, మేము నేచురల్ జంగిల్‌ని నిర్మిస్తాం' అని మట్టిని తవ్వి మొక్కను నాటారు ఓ ఆరుగురు గ్రామీణ మహిళలు. వందలు, వేలు కాదు.. లక్షల మొక్కలు నాటారు! రాళ్లు రప్ప

ఎర్రోళ్ల కనకమ్మది మచ్నూర్ గ్రామం. ఆమె పాతికేళ్లుగా బీడు భూములను సాగులోకి తీసుకువచ్చి, ఔషధ వనాన్ని పెంచారు. వనాన్ని పెంచడంతోపాటు ఏ చెట్టులో ఏ ఔషధ లక్షణం ఉందో తెలుసుకుని, గ్రామంలోని మహిళలను సంఘటిత పరిచి వారికి తెలియచేసింది. ఆధునిక వైద్యం అందుబాటులో లేని తమ గ్రామాల్లో ప్రత్యామ్నాయ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చారామె.

మైసనగారి రత్నమ్మ ఆల్గోల్ గ్రామంలో మహిళా సంఘం నాయకురాలు. ఆమె 72 గ్రామాలు తిరిగి ప్రతి గ్రామంలో మహిళాసంఘాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కో గ్రామంలో యాభై ఎకరాలు, వంద ఎకరాలు, రెండు వందల ఎకరాల గుబ్బడి (మెట్ట నేల) ఉండేది. ఆ నేలల్లో వేప, మామిడి, చింత, రామచింత మొక్కలను నాటించారామె. ఫారెస్టు అధికారులు పర్యటనకు వస్తే చాలు... బీడు భూములను చూపించి మొక్కలిస్తే ఈ నేలలో కూడా నాటుతానని అడిగేదని, మొక్కలు ఏర్పాటు చేసే వరకు అధికారులను వెంటాడేదని చెబుతారు తోటి మహిళలు. ఆమె ఆ రకంగా చెట్లను నాటి సామాజిక అడవిని నాటి పరిరక్షించారు. అందుకు గాను భారత ప్రభుత్వం 1993లో ఆమెను 'వృక్షమిత్ర' పురస్కారంతో గౌరవించింది. రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సంగతులను గుర్తు చేసుకున్నారామె.

నడిమిదొడ్డి అంజమ్మది గంగ్వార్ గ్రామం. ఆమె పాతికేళ్లుగా మనదేశీయ సంప్రదాయ విత్తనాలను కాపాడుతోంది. ఈ విత్తనాలతో సాగు చేసిన పంటలకు చీడ పీడలు ఆశించవు. ఆమె పర్యావరణ పరిరక్షణ పట్ల చైతన్యం కలిగిన మహిళ కూడా. ఈ రంగంలో అంజమ్మ సేవలకుగాను గతంలో అనేక ప్రాంతీయ, జాతీయ అవార్డులు కూడా అందుకున్నారు. సిరిధాన్యాల సాగుతో జీవితాలను నిలబెట్టుకోవచ్చని, సిరిధాన్యాలతో తినడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చని పాతికేళ్ల కిందటే జాతీయ వేదికల మీద చెప్పిన మహిళ కూడా.

బేగరి తుల్జమ్మది పస్తాపూర్. ముప్పైకి పైగా మహిళా సంఘాల రూపకల్పనతోపాటు విత్తన సాగులో ఆమె విశేషంగా కృషి చేశారు. సిరిధాన్యాలను సాగు చేసే మహిళా రైతులకు అవసరమైన విత్తనాలను సరఫరా (32 గ్రామాలకు) చేస్తూ ప్రత్యామ్నాయ ప్రజాపంపిణీ వ్యవస్థను సమర్థంగా నిర్వహించారామె. ఆమె చొరవతో బీడుపడిపోయి ఉన్న ఐదువేల మూడు వందల ఎకరాల భూమి సాగులోకి వచ్చింది. ఆ నేలలో వాళ్లు చిరుధాన్యాలను పండిస్తున్నారు.

చిల్కపల్లి అనుసూయమ్మ మారుమూల గ్రామాల మహిళలను నడిపించిన మార్గదర్శి. పడావు నేలలకు పచ్చటి దుప్పటి కప్పడానికి ఆమె తన జీవితాన్ని అంకితం చేసింది. వేలాది మంది మహిళలను చైతన్యవంతం చేయడంలో ఆమె దిట్ట. వారందరినీ కలుపుకుంటూ నిరుపయోగమైన భూమిలో లక్షలాది మొక్కలు నాటి అడవిని సృష్టించిన మహిళ.

నారూనీరు డీడీఎస్
ఈ ప్రైజ్‌కు ఎంపికైన మహిళలకు మార్గదర్శనం చేసిన స్వచ్ఛంద సంస్థ 'డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ' వాళ్లకు సన్మానం చేసింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ ఐదవ తేదీన మెదక్‌జిల్లా జహీరాబాద్ మండలంలోని పస్తాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మహిళలను శాలువాతో సత్కరించారు. కార్యక్రమానికి పుణెకి చెందిన పర్యావరణ వేత్త ఆశిశ్ కొఠారి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా క్లైమేట్ చేంజ్ ఎక్స్‌పర్ట్, ఎన్ఐఆర్‌డి విజిటింగ్ ఫ్యాకల్టీ ఉత్కర్ష్ ఘాటే, ఐఏఎస్ అధికారి ఉషారాణి పాల్గొన్నారు. ఉత్కర్ష్ ఘాటే సిరిధాన్యాల సాగులో ఉన్న ప్రయోజనాలను వివరించారు. ''పత్తి వంటి వాణిజ్య పంటలు వేసిన రైతుల ఆత్మహత్యలను చూస్తున్నాం. కానీ మిల్లెట్స్ (కొర్రలు, జొన్న, సజ్జ, అరికెల వంటి చిరుధాన్యాలు) రైతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఒక్కటీ లేదు. చిరుధాన్యాలు.. వాటిని తిన్న మనిషి ఆరోగ్యాన్ని కాపాడడంతోపాటు రైతును కూడా కాపాడతాయి'' అని అన్నారు.

మహిళలే వెన్నుదన్ను
భూమి పుట్టి నాలుగన్నర కోట్ల ఏళ్లయిందని అంచనా. కాంస్య యుగం, లోహయుగం, మధ్యయుగం, ఆదిమ మానవ జాతి దశ నుంచి ఇప్పటి మోడరన్ పీరియడ్ వరకు ఎలా లెక్కేసుకున్నా సరే మనిషి ఒకచోట స్థిరంగా నివసించడం మొదలు పెట్టింది.. ఈ చివరి పదివేల నుంచి పదిహేను వేల ఏళ్ల మధ్యలోనే ఉంటుంది. అయితే కోట్ల ఏళ్ల భూమి మనుగడను ఆందోళనలో పడేయడానికి మనిషికి నిండా రెండువేల ఏళ్లు కూడా పట్టనే లేదు! ఆధునిక మానవుడు ప్రకృతి సమతుల్యతను దెబ్బతీశాడు. చివరికి అతడి మనుగడే దెబ్బతినే పరిస్థితులు ఏర్పడడంతో 'దిద్దుబాటు'కోసం డి.డి.ఎస్. వంటి సంస్థలు మహిళల సహాయంతో నడుం బిగిస్తున్నాయి.

– వాకా మంజులారెడ్డి

యూఎన్‌డీపీ ఈక్వేటర్ అవార్డు

ఐక్యరాజ్యసమితికి అనుబంధ సంస్థ యూఎన్‌డీపీ (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్). ఈ సంస్థ ఏటా పేదరిక నిర్మూలన, జీవవైవిధ్య నిరంతరత కోసం సమిష్టిగా కృషి చేస్తున్న సంఘాలకు ఈక్వేటర్ అవార్డులను ప్రదానం చేస్తుంది. ఈ ఏడాది 127 దేశాల నుంచి 847 నామినేషన్లు వచ్చాయి. ఎంపికైన 20 అవార్డుల్లో ఒకటి మన తెలుగు వాళ్లది. తెలుగు వాళ్లు ఈ అవార్డు అందుకోవడం ఇదే మొదటిసారి. మెదక్ జిల్లా జహీరాబాద్ మండలానికి చెందిన గ్రామీణ మహిళల సంయుక్త కృషే ఈ అవార్డును తెచ్చి పెట్టింది. ఐక్యరాజ్య సమితి గడచిన 17 ఏళ్లుగా ఈ అవార్డులిస్తోంది. మనదేశం ఇంతకుముందు తొమ్మిది ఈక్వేటర్ అవార్డులు అందుకున్నది. ఇది పదవ అవార్డు. దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సమష్టిగా కృషి చేసిన స్వయం సహాయక బృందాల మహిళలు 2019 అవార్డుకు ఎంపికయ్యారు. వారికి ఈ ఏడాది సెప్టెంబర్‌లో న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో బహుమతి ప్రదానం చేస్తారు. పురస్కారంలో జ్ఞాపికతోపాటు పదివేల డాలర్ల (సుమారుగా ఏడు లక్షల రూపాయలు) నగదు బహుమతి అందచేస్తారు.

Equator Prize 2019

బతకాలంటే నీళ్లు పోసేదెవరు? దగ్గరలో నది లేదు, కాలువ లేదు. నీటి ప్రాజెక్టుల నీవి ఉంటాయని కూడా వాళ్లకు తెలియదు. కుండలతో నీళ్లు మోసుకొచ్చి మొక్కలకు పోశారు. కడవ భుజాన పెట్టుకుని కిలోమీటర్ల దూరం నీటిని మోసి మొక్కలను బతికించారు. ఆ మొక్కలు పెరిగి పెద్దయ్యాయి, దశాబ్దాల వాళ్ల కష్టం పచ్చటి అడవిగా కళ్ల ముందు నిలిచింది. ఇంతటి శ్రమకోర్చిన వాళ్లందరూ గ్రామీణ దళిత మహిళలే. చిరుధాన్యాలు సాగుచేసే మహిళా రైతులు కూడా. వారి శ్రమను గుర్తించిన ఐక్యరాజ్య సమితి ఆ ఆరుగురు మహిళలను గౌరవిస్తూ ఈ ఏడాది 'ఈక్వేటర్ ప్రైజ్'ను ప్రకటించింది!

ఐయాన్ రాండ్

సెల్ఫిష్ పిల్ల!

'నీ కోసం నువ్వు బతుకు, ఎవరికోసమూ బతక్కు. ఎవరినీ నీకోసం బతకమని అడక్కు. నీ సంతోషానికి నువ్వే కారణం కావాలి. దానికోసం నువ్వే పోరాడాలి' అంటారు అయాన్ రాండ్.

లిసా దగ్గాన్ అనే ఒక న్యూయార్క్ యూనివర్సిటీకి చెందిన రచయిత్రి అయాన్ రాండ్‌ని ఒక 'మీన్ గర్ల్' గా అభివర్ణిస్తూ, అదే పేరుతో ఒక పుస్తకాన్ని మే నెలలో ప్రచురించారు. అందులో లిసా.. అయాన్ రాండ్‌ని దూకుడు స్వభావం కలిగి, ఏ విషయాన్నైనా ధైర్యంగా మాట్లాడగలిగే, సొంత అభిప్రాయాలు, ఆశయాలు ఉన్న వ్యక్తిగా చూపించారు. అంటే.. ఉన్నది ఉన్నట్లుగా చూపించారని. ఈ మీన్ గర్ల్ అనే పదానికి అయాన్ రాండ్ కంటే వేరే ఎవరూ ఉదాహరణకి కూడా సరిపోరు అంటారామె. ఐయన్ స్వార్థపరురాలు అనే గూఢార్థం కూడా ఆ మాటలో ఉంది.

ఆ మాట నిజమే. ఫ్రెంచి కవి, నవలాకారుడు విక్టర్ హ్యూగో రచనలతో స్ఫూర్తి పొందిన అయాన్ రాండ్ తనని తాను చాలా నికార్సయిన వ్యక్తిగా చూసుకోడానికి ఇష్టపడ్డారు. కానీ ఆమె నిజ జీవితం మాత్రం కమ్యూనిజం కారణంగా చాలా ఆందోళనలతో నిండి ఉండేది. దాంతో ఆవిడ చిన్న వయసులోనే తన జన్మభూమి అయిన రష్యా నుంచి అమెరికా వచ్చేశారు. అయాన్ రాండ్ ఫిలాసఫీ పేరు ఆబ్జెక్టివిజం. ఈ ఆబ్జెక్టివిజం అనే భావనను మానవ పరిజ్ఞానం, విలువలు, రియాలిటీ.. వీటిని ఆధారంగా చేసుకుని ఆమె వృద్ధి చేశారు. రాండ్ అన్ని రచనలు కూడా ఈ ఆబ్జెక్టివిజం ఆధారంగానే ఊపిరిపోసుకున్నాయి. ఆ రచనల్లో ఆవిడ.. స్వేచ్ఛ అంటే ఏంటి? స్వతంత్రం అంటే ఏంటి? ఈ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలతో జీవితాన్ని ఎలా మలుచుకోవచ్చు? అసలు మనం జీవిస్తున్న దానికి, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలతో జీవించడానికి మధ్య ఉన్న వ్యత్యాసం ఏంటి?.. ఇలా అనేకఅంశాలను స్ఫూర్తిదాయకంగా రాసి.. ఎంతో మందికి జీవితంపై ఆశ, ఆసక్తి కలిగించారు. అది ఒక్క అయాన్ రాండ్ కి మాత్రమే సాధ్యపడిందని చెప్పాలి. నేడు ఆవిడ భౌతికంగా లేనప్పటికీ (1982 మార్చి 6న చనిపోయారు) ఆవిడ రచనలు మాత్రం ఆమె రూపంలో సజీవంగా ఎంతోమందికి ప్రేరణాత్మకంగా ఉన్నాయి.

అయాన్ మొదట రాసిన పుస్తకం 'వియ్ ది లివింగ్'. రాండ్ ఈ పుస్తకాన్ని తన జీవిత ఘటనలు ఆధారంగా రాసారు. 1905 ఫిబ్రవరి 2న రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో ఒక మధ్యతరగతి యూదు కుటుంబంలో జన్మించిన రాండ్ ఎలా కమ్యూనిజం ధాటికి గురయ్యారో తెలుసుకోవడం ఆసక్తికరంగా ఉంటుంది. ఆ సమయంలో వాళ్లకున్న ఒకే ఒక ఆధారం ఫార్మసీ షాప్. దాన్ని కమ్యూనిస్ట్‌లు ఎలా జాతీయం చేసారు, ఉన్న ఒక్క ఆధారాన్ని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం పడిన కష్టాలేంటి, ఎలాంటి పరిస్థితుల్లో తన ఇరవయ్యవ ఏట రాండ్ రష్యా వదిలి అమెరికాకు వెళ్లారు, వెళ్లి, అక్కడి భాష



(ఇంగ్లీష్) రానందువల్ల ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొందీ, అక్కడనుంచి పట్టుదలతో ఇంగ్లీష్ నేర్చుకుని ఎలా హాలీవుడ్ కి వెళ్లి సినిమాలకి తన రచనలను అందించగలిగిందీ.. ఇవన్నీ 'వియ్ ద లివింగ్'లో ఉన్నాయి. ఈ పుస్తకాన్ని ఇటలీలో 1942లో ఒక సినిమాగా తీశారు. దాని తర్వాత రాండ్ 1943 లో 'ది ఫౌంటెన్ హెడ్', 1957 లో 'అట్లాస్ ష్రగ్డ్' పుస్తకాలను తన ఆబ్జెక్టివ్ ఫిలాసఫీతో రాసి, ప్రపంచంలో బైబిల్ తర్వాత వచ్చిన పుస్తకాల్లో బెస్ట్ సెల్లర్స్‌కి రైటర్‌గా ముద్రపడ్డారు. ఆవిడ చివరగా రాసిన పుస్తకం ఫిలాసఫీ: హూ నీడ్స్ ఇట్'. ఈ క్వశ్చన్‌కి అయాన్ రాండ్ 'ఎవ్రీ వన్' అని ఆన్సర్ చెప్పారు.

– రేఖ పర్వతాల

హెల్దీ ఫుడ్

ఆరోగ్యానికి వెన్నదన్ను

వెన్న తింటే గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. వెన్న తింటే కొవ్వు పెరుగుతుందనీ, బరువు పెరుగుతారని చాలామంది అంటారు. పెద్ద వాళ్ల విషయంలో అదీ హృద్రోగం, కొలెస్ట్రాల్ ఉన్న వారి విషయంలో అది నిజమే కావచ్చు కానీ వెన్నలో ఉండే విటమిన్ ఎ గుండెను ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుందని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారు. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్స్ గుండెను దృఢంగా ఉంచుతాయి. ● చిన్నతనం నుంచి పిల్లలకు తగు మోతాదులో వెన్నను తినడం అలవాటు చేస్తే మంచి ఫలితాలను పొందవచ్చును. పెద్దలు మాత్రం రోజుకో స్పూన్ వెన్నను ఆహారంలో చేర్చుకుంటే హృద్రోగాలు దూరమవుతాయని నిపుణులు సూచిస్తున్నారు. ● చిన్నపిల్లలకు రోజూ రెండు స్పూన్ల వెన్న ఇవ్వడం వారి మెదడు, నాడీ వ్యవస్థ ఎదుగుదల చాలా మంచిది. ● వెన్నను ఆహారం ద్వారా తీసుకోవడం వలన త్వరగా కడుపు నిండినట్లు ఉండడంతో పాటు ఎక్కువసేపు ఆకలి వేయకుండా ఉంటుంది. దీని వలన అధిక బరువు సమస్యలు తలెత్తవు. వెన్నలో మంచి కొలెస్ట్రాల్ ఉండడం వలన చిన్నపిల్లలకు ఇది చాలా ఉపయోగపడుతుంది.

బ్యూటిప్స్

ముఖమా! ముత్యమా!



మార్చి, ఏప్రిల్, మే.. మూడు నెలలు ఎండలు దంచి కొట్టాయి. రోట్లో స్వయానా మనమే ఎండు మిరపకాయలు దంచి కొట్టినా ఇంతగా మంటెత్తిపోదేమో. ప్రచండుడు ప్రతాపం చూపించాడు. రెండు మూడు రోజుల్లో రుతు ఎవనాలు అంటున్నారు. వానలే వానలు. సంతోషమే కదా. భూమి చల్లబడుతుంది. మన ఇళ్లూ, ఒళ్లూ చల్లబడతాయి. అయితే ఇన్నాళ్లూ ఎండలకు ఛాయ తగ్గిన మోము మాటేమిటి? మెల్లిగా మునుపటి మెరుపులోకి తెచ్చుకోవలసిందే. అయితే అందుకోసం గొడుగు వేసుకుని సూపర్ బజార్‌కి పరుగెత్తే పని లేదు. ఇంట్లో ఉండి, ఇంట్లో ఉండేవాటితో ముఖ కాంతిని చల్లని చంద్రకాంతిలా వెలిగించుకోవచ్చు. 'ఒట్టిమాటలు కట్టిపెట్టోయ్.. గట్టిమేల్ తలపెట్టవోయ్' అంటున్నారా.. ఇంటి క్రీమ్‌లు అనగానే! క్రీమ్‌లు కావివి. కీర దోసకాయలు, బేసన్ ఫ్లోర్.. (సెనగపిండి), పసుపు, పెరుగు, తేనె, నిమ్మ, పాలు. అంతే! అన్నిటినీ కలిపి ముఖానికి టచింగ్ ఇవ్వమనడం లేదు. కాంబినేషన్‌లతో మూడు రకాలుగా ప్రయోగిస్తే చాలు. వా..డా..య్.. అంటూ మీ ముఖంలోకి కాటుక లేని అందమైన చంద్రముఖి వచ్చేస్తుంది.

దోస్కాయ్ తీస్కోండి

దోసంటే కీర దోస. రౌండ్‌గా చక్రాల్లా కొయ్యండి. రౌండ్‌గా ఎలా కొయ్యాల్రా దేవుడా అని కంగారు పడకండి. కళ్లు మూసుకుని కోసినా.. కీర చక్రాలు చక్రాలుగానే వస్తుంది. ఆ చక్రాలను కళ్ల మీద పెట్టుకోనవసరం లేదు. మెల్లిగా ముఖమంతా రుద్దండి. ఒకే చక్రాన్ని కాదు. ముఖానికంతటికీ చాలినన్ని చక్రాలు.

ఇప్పుడు ముఖమంతా కీరా అయింది కదా. అదే.. కీరా రుద్దడంతో తడితడిగా అయింది కదా. ఆ తడిని పది నిముషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రంగా కడిగేయండి. వెంటనే మెరిసిపోతుందా ముఖం?! మెరుపు కనిపిస్తుంది.. మంచి మెరుపు కోసం వారానికి రెండుసార్లైనా కీరాను కొయ్యాల్సిందే.

సెనగ ప్యాక్ వేస్కోండి

కీరాతో రుద్ది కడిగాక సెనగ ప్యాక్ వెయ్యమని కాదు. అది వేరు. ఇది వేరు. ఇదింకో టైప్ ఆఫ్ ట్రీట్‌మెంట్. ట్రీట్‌మెంట్ అనే మాట బాగోలేదా! అయితే సౌందర్యసాధనం అందాం. రెండు టేబుల్‌స్పూన్‌ల సెనగ పిండి తీసుకోండి. బజ్జీలు వేసే సెనగ పిండే. ఇక రెండు టేబుల్ స్పూన్లంటే రెండు రెండు చిన్న కూరగరిటెలంత.

టీస్పూన్ లెక్క వేరు. కాఫీని, టీని కలపడానికి ఉపయోగించే స్పూన్ టీస్పూన్. సరే, ఇవి మీకు తెలియనివా కానీ, ఇప్పుడేం చేస్తారంటే సెనగపిండిలో టీ స్పూను పసుప్పొడి కలపండి. అందులోనే ఒక టేబుల్ స్పూన్ పెరుగు వెయ్యండి. మూడింటినీ మిక్స్ చెయ్యండి. బాగా పేస్ట్‌లా వచ్చేయాలి. ఆ పేస్ట్‌ని బ్రష్‌తో ముఖానికికంతటికీ అద్దండి. మళ్లీ ఈ బ్రెష్ ఎక్కడి నుంచి తేవాలి! ఫేస్‌ప్యాక్ బ్రెష్ అని బయట అమ్ముతారు కానీ.. అక్కర్లేదు, వేళ్లతో మృదువుగా ముఖానికి పామేయండి. అదంతా ఆరిపోయేవరకు ఆగి, ఆ తర్వాత శుభ్రంగా కడిగేయండి. చల్లని నీళ్లతోనే. ముఖం తళతళ. మార్పు ఇమ్మీడియెట్‌గా కనిపిస్తుంది.

తేనె, నిమ్మ రాస్కోండి

రెండు చిన్నగరిటెల తేనె, ఒక టీస్పూన్ నిమ్మరసం కలపండి. మంచి వాసనొస్తుంది. తిన బుద్ధవుతుంది. తినకండి. మనం పెట్టుకున్న పని వేరే కదా. ఆ సెషన్ (తినే సెషన్) మరోసారెప్పుడైనా పెట్టుకుందాం. ఇప్పుడైతే ముఖానికి పూసుకోండి. పావు గంట తర్వాత చల్లటి నీటితో కడిగేయండి.

ఈ మూడు ట్రిక్‌లలో (మీ ముఖం ఎలా ఇంతగా మెరిసిపోతుంది అని అడిగినవారికి చెప్పకపోతే అది ట్రిక్కే కదా).. 'చల్లటి నీరు' అనే మాట కనిపించింది కదా. చల్లటి నీరు అంటే ఫ్రిజ్‌లోని వాటర్ కాదు. ముఖానికి హాయినిచ్చేంత చల్లగా ఉండే నీరు. ఎటూ వర్షాలు మొదలై వాతావరణ చల్లబడబోతోంది కాబట్టి ట్యాంకులోని నీళ్లు, తొట్లలోని నీళ్లు, బిందెల్లోని నీళ్లు చల్లగానే ఉంటాయి. అవి చాలు. ఓ మగ్గు నీటితో మెరిసేయొచ్చు.. ఒకవేళ వర్షాలొచ్చినా.. మీ కాలనీలో నీళ్లు రాకపోతుంటే.

గుర్తుంచుకోండి.. ఈ మూడు ఒకే సారి, ఒకే రోజు చేయవలసినవి కాదు. మీ మూడ్‌ని బట్టి, మీ టైమ్‌ని బట్టి, కిచెన్‌లో మీకు అందుబాటులో ఉన్నవాటిని బట్టి ఏదో ఒకటి ఎంచుకుని చెయ్యండి. ఇంకో రోజు ఇంకోటి.. తర్వాత ఇంకోటి.. ఇలా!

వెలిగిపోతున్న మీ ముఖాన్ని చేసి, అంత కాంతిని భరించలేక సూర్యుడే తన కళ్లకు చెయ్యడ్డు పెట్టకోవాలి. దెబ్బకు దెబ్బ తియ్యకుండా ఊరుకుంటామా మరి.

సాయిపల్లవి

సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ ॥ శుక్రవారం
7-6-2019

లవ్ డాక్టర్ — నన్నడగొద్దు ప్లీజ్


ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ సార్.. నేను ఓ అమ్మాయికి ప్రపోజ్ చేసాను. తను ఆల్‌రెడీ లవ్‌లో ఉందట. ఫ్రెండ్‌గా అయితే ఓకే అంది. అప్పటి నుంచి మేము బెస్ట్ ఫ్రెండ్స్ అయిపోయాం. అయితే తన బాయ్ ఫ్రెండ్ మమ్మల్ని అనుమానిస్తున్నాడు. ఏం చెయ్యాలి సార్???

– వేణుగోపాల్

బాయ్ ఫ్రెండ్‌కి విషయం చెప్పాలి.

నువ్వు ఫ్రెండ్ మాత్రమేనని కన్ఫర్మ్ చెయ్యాలి.

వేరే ఏ ఫీలింగ్స్ లేవని నొక్కి వక్కాణించి చెప్పాలి.

అమ్మాయి ఫ్రెండ్‌షిప్ కన్ఫర్మ్ చేసింది కాబట్టి ఫ్రెండ్‌ని.. లేకపోతే ఇప్పటికల్లా నిన్ను తొక్కి అమ్మాయికి తాళి కట్టేవాడిని అని చెప్పాలి.

'సార్! తన్నులు తినిపిస్తారా సార్??'

చూడు నీలూ! అమ్మాయికి నచ్చిన అబ్బాయికి అనుమానం వచ్చే సిట్యుయేషన్‌లో ఉండకూడదు కదా! బాయ్‌ఫ్రెండ్ దూరమైతే ఛాన్స్ కొడదామని ట్రై చేస్తున్నాడు..

'అవును సార్!! అమ్మాయిని గౌరవించి.. అమ్మాయి ప్రేమను గెలిపించడానికి.. దూరంగా వెళ్లాలి వేణు!! అదే కరెక్ట్!!'

lovedoctorram@sakshi.com

ఈ పాటకు ట్యూన్ తెలుసా?

పల్లవి:
ప్రియతమా... నా హృదయమా (2)
ప్రేమకే ప్రతిరూపమా (2)
నా గుండెలో నిండిన గానమా..
నను మనిషిగా చేసిన త్యాగమా !
ప్రియతమా.. నా హృదయమా
ప్రేమకే ప్రతిరూపమా !

చరణం:1
శిలలాంటి నాకు జీవాన్ని పోసి..
కలలాంటి బ్రతుకు కళతోటి నింపి
వలపన్న తీపి తొలిసారి చూపి..
ఎదలోని సెగలు అడుగంట మాపి
నులివెచ్చనైన ఓదార్పు నీవై..
శృతిలయలాగ జతచేరినావు
నువు లేని నన్ను ఊహించలేనూ..
నావేదనంతా నివేదించలేను
అమరం అఖిలం మన ప్రేమా !
॥ప్రియతమా॥

చరణం:2
నీ పెదవి పైనా వెలుగారనీకు..
నీ కనులలోన తడి చేరనీకు
నీ కన్నీటి చుక్కే మున్నీరు నాకు..
అది వెల్లువల్లే నను ముంచనీకు
ఏ కారుమబ్బు ఎటు కమ్ముకున్నా..
మహాసాగరాలే నిను మింగుతున్నా
ఈ జన్మలోనా ఎడబాటు లేదు..
పదిజన్మలైనా ముడేవీడిపోదు
అమరం అఖిలం మన ప్రేమా !
॥ప్రియతమా॥

చిత్రం : ప్రేమ (1989)
రచన : ఆచార్య ఆత్రేయ
సంగీతం : ఇళయరాజా
గానం : ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం

కాసుకో సుడోకు

	7		3		4	8	2	
2			5	8				7
		8	2	9				
		4	6		2	9	3	5
			4		1			
5	2	6	9		8	7		
				2	3	5		
8				4	9			3
	3	1	7		5		8	

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

6	4	8	5	3	9	7	1	2
1	7	3	6	2	4	9	5	8
2	5	9	1	8	7	6	4	3
3	2	7	8	9	1	4	6	5
4	9	5	3	6	2	8	7	1
8	1	6	7	4	5	2	3	9
7	6	1	9	5	8	3	2	4
9	3	4	2	1	6	5	8	7
5	8	2	4	7	3	1	9	6

ఎన్టీఆర్, రామ్‌చరణ్

ఇంటర్వెల్‌కు 40 కోట్లు?

రాజమౌళి ఆలోచనలు గ్రాండ్‌గా ఉంటాయి. ఆ ఆలోచనల్ని స్క్రీన్ మీద చూపించడానికి అదే రేంజ్‌లో ఖర్చు చేస్తుంటారు. తాజాగా 'ఆర్ఆర్ఆర్'లో ఇంటర్వెల్ ఎపిసోడ్ కోసం సుమారు 40 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిసింది. ఎన్టీఆర్, రామ్‌చరణ్ హీరోలుగా రాజమౌళి తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్ చిత్రం 'ఆర్ఆర్ఆర్'. డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. కొమరమ్ భీమ్ పాత్రలో ఎన్టీఆర్, అల్లూరి సీతారామరాజు పాత్రలో చరణ్ కనిపిస్తారు. రామ్‌చరణ్ సరసన ఆలియాభట్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా ఇంటర్వెల్ సీన్‌ను హైదరాబాద్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ సీన్‌లో సుమారు 1000 మందికిపైనే జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటున్నారు. వీళ్లందర్నీ ఎన్టీఆర్ ఎదుర్కొంటున్నారు. మరో రెండు మూడు రోజుల్లో చరణ్ కూడా ఈ షూటింగ్‌లో జాయిన్ అవుతారు. ఈ ఇంటర్వెల్ సీక్వెన్స్ చిత్రీకరణ నుసుమారు నెలరోజుల పాటు ప్లాన్ చేసిందట చిత్రబృందం. ఈ ఎపిసోడ్ ఖర్చు 40 కోట్లు అని తెలిసింది. ఎన్టీఆర్ సరసన హీరోయిన్‌గా ఎవరు నటిస్తారు? అనే విషయం ఇంకా కన్ఫర్మ్ కాలేదు. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సెంథిల్ కుమార్.

సుధీర్‌బాబు

ఫిట్టే హిట్టు

టాలీవుడ్ యంగ్ హీరోల్లో ఫిజిక్ గురించి టాపిక్ వస్తే సుధీర్‌బాబు పేరు కూడా ప్రస్తావించాల్సిందే. కండలు తిరిగిన శరీరంతో సుధీర్ తన సిక్స్ ప్యాక్ బాడీని కొన్ని సినిమాల్లో చూపించారు. లేటెస్ట్‌గా తన ఫిజిక్ మీద వర్కౌట్ చేస్తున్నారు. సుధీర్ ప్రస్తుతం 'వీ, పుల్లెల గోపీచంద్ బయోపిక్'లో నటిస్తున్నారు. పాత్రకు తగ్గ వేరియేషన్ చూపించడం కోసం ఉదయం 4 గంటలు, సాయంత్రం 4 గంటలు జిమ్‌లో శ్రమిస్తున్నారు. రోజుకు 8 గంటలు వర్క్ చేయడం ఆయనకున్న డెడికేషన్‌కు ఓ ఎగ్జాంపుల్.

రామానాయుడు విగ్రహావిష్కరణ

మూవీ మొఘల్, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత రామానాయుడు జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని ఫిల్మ్ చాంబర్ ఆవరణలో గురువారం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ప్రముఖ నిర్మాత, రామానాయుడు కుమారుడు దగ్గుబాటి సురేశ్‌బాబు ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సినీ, రాజకీయ రంగాలకు రామానాయుడు అందించిన సేవలను అతిథులు కొనియాడారు. దర్శకుడు కె.రాఘవేంద్రరావు, నిర్మాత అల్లు అరవింద్, ఫిల్మ్‌నగర్ సొసైటీ అధ్యక్షులు జి. ఆదిశేషగిరిరావు, రచయితలు పరుచూరి వెంకటేశ్వరరావు, పరుచూరి గోపాలకృష్ణ, నటులు కైకాల సత్యనారాయణ, గిరిబాబు, కోట శ్రీనివాసరావు, ఆర్.నారాయణమూర్తి, విజయ్‌చందర్, శివకృష్ణ, కేఎల్ నారాయణ, ఎంపీ రఘురామ కృష్ణంరాజు, దర్శకుడు బి.గోపాల్, నిర్మాతలు సి.కల్యాణ్, అశోక్ కుమార్, బోయిన సుబ్బారావు, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ పాల్గొన్నారు.

అభిరామ్, ఆదిశేషగిరిరావు, సురేష్‌బాబు, రాఘవేంద్రరావు, అల్లు అరవింద్

మంచి సినిమాలే చేయాలనుకున్నా

నందినీరెడ్డి, సమంత

''సురేశ్ ప్రొడక్షన్స్ స్థాపించిన 55ఏళ్లలో తొలిసారి ఓ మహిళా డైరెక్టర్‌తో సినిమా చేశాం. నందినీతో ఎప్పుడో సినిమా చేయాల్సింది కానీ చేయలేకపోయాం. ఇప్పుడు కూడా నలుగురు నిర్మాతలు యూనిట్ అయ్యి 'ఓ బేబీ' సినిమా తీశాం'' అని డి.సురేశ్‌బాబు అన్నారు. సమంత అక్కినేని, లక్ష్మి, నాగశౌర్య, రాజేంద్రప్రసాద్, రావు రమేష్ ముఖ్య తారలుగా బి.వి.నందినీ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఓ బేబీ'. సురేశ్ బాబు, సునీత తాటి, టి.జి.విశ్వప్రసాద్, హ్యూన్ హు, థామస్ కిమ్ నిర్మించిన ఈ సినిమా జూలై 5న విడుదల కానుంది. ఈ సందర్భంగా **సురేశ్‌బాబు మాట్లాడుతూ–** ''ఓ బేబీ' సినిమాకి ఎక్కువగా లేడీ యూనిట్ పని చేశారు. ఫస్ట్ టైమ్ నా బంధువు, నా ఫ్యామిలీ మెంబర్‌తో(సమంత) ఈ సినిమా చేశా. ఇంతకు ముందు మా ఇంట్లో అబ్బాయిలు మాత్రమే సినిమాలు చేసేవారు ఇప్పుడు అమ్మాయి కూడా చేసేసింది. వెంకటేశ్, చైతన్య, రానా.. ఇప్పుడు సమంత. ఈ సినిమాని కొరియా హక్కులు కొని రీమేశాం. మన సినిమాలు కూడా తొందర్లో కొని ఫారిన్‌లో రీమేక్ చేస్తారు. ఇది మంచి ట్రెండ్'' అన్నారు. **నందినీ రెడ్డి మాట్లాడుతూ–** ''డైరెక్టర్‌గా నాకు ఫస్ట్ చెక్ ఇచ్చింది సురేశ్‌సారే.. సురేశ్ ప్రొడక్షన్‌లో నా తొలి సినిమా రావాల్సింది కానీ జరగలేదు. నా నాలుగో సినిమా ఈ ప్రొడక్షన్‌లో చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఇది యూనివర్శల్ స్టోరీ. ఇప్పటి వరకూ సమంత చేసిన పాత్రలకంటే 'ఓ బేబీ' లో ఎక్కువ షేడ్స్ కనిపిస్తాయి'' అన్నారు.

సమంత మాట్లాడుతూ– ''అదృష్టం అనేది ఉండొచ్చు. అయితే 'మంచి సినిమాలు చేయాలి.. లేకపోతే ఇంట్లో కూర్చోవాలి' అని నేను ఓ నిర్ణయం తీసుకున్నాను. దాని తర్వాత వచ్చిన సినిమాలే 'రంగస్థలం, మహానటి, సూపర్ డీలక్స్, మజిలీ'. నాకు ఓ చిన్న బాధ ఉండేది. నేను రిటైర్ అయ్యేలోపు ఓ పూర్తిస్థాయి వినోదాత్మక సినిమా చేయాలని. 'ఓ బేబీ' ద్వారా నాకు ఆ ఆశ తీరింది. ఈ సినిమా సురేశ్ ప్రొడక్షన్‌లో చేయడం సంతోషంగా ఉంది. సురేశ్‌గారు ఫోన్ చేసి సీన్స్ ఎలా వచ్చాయి అని అడిగేవారు. దీంతో నాకు ఓ బాధ్యత అనిపించి ఎడిటింగ్ రూమ్‌కి వెళ్లి రషెస్ చూసుకునే వాణ్ణి. ఈ సినిమా నాకు ఓ పాఠం నేర్పింది. ఈ సినిమా నా కెరీర్‌లో ఓ స్పెషల్ అవుతుందని నమ్ముతున్నా'' అన్నారు. ఈ కార్యక్రమంలో సునీత, నటుడు తేజ పాల్గొన్నారు.

ధనుష్

చూపు లేని పాత్రపై కన్ను

2018లో బాలీవుడ్‌లో సూపర్ హిట్‌గా నిలిచిన చిత్రాల్లో శ్రీరామ్ రాఘవన్ తెరకెక్కించిన 'అంధాధూన్' చిత్రం ఒకటి. ఆయుష్మాన్ ఖురానా అంధ పియానో ప్లేయర్ పాత్రలో కనిపించారు. ఇక్కడే కాదు, చైనాలోనూ ఈ సినిమా రికార్డ్ కలెక్షన్స్ నమోదు చేసింది. ఈ సినిమాను తమిళంలో రీమేక్ చేసే ఆలోచన ఉందని ధనుష్ పేర్కొన్నారు. ''2009 నుంచి రీమేక్ సినిమాల్లో నటించడం తగ్గించాను. కానీ 'అంధాదూన్' చాలా అద్భుతమైన సినిమా. ఆల్రెడీ ఈ రీమేక్ రైట్స్ తీసుకునే ప్రయత్నాల్లో మా టీమ్ ఉంది. ఇలాంటి అద్భుతమైన థ్రిల్లర్స్‌ను తమిళ ప్రేక్షకులకు తప్పకుండా చూపించాలనే ఉద్దేశంతోనే రీమేక్ చేయాలనుకున్నాను'' అని పేర్కొన్నారు. హిందీ సినిమా చూసినవాళ్లకు ఇందులో హీరో చూపు లేనివాడు అనే విషయం తెలిసే ఉంటుంది. ధనుశ్‌లో మంచి నటుడు ఉన్నాడు. ఈ పాత్రను అద్భుతంగా చేయగలరని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు.

షాలు షాము

రాజీ పడాలన్నాడు

'మీటూ' అంటూ ఇండస్ట్రీలోని క్యాస్టింగ్ కౌచ్ సంఘటనలను హీరోయిన్లు బయటకు చెబుతూనే ఉన్నారు. తాజాగా మరో హీరోయిన్ తన చేదు అనుభవాలను పంచుకున్నారు. తమిళంలో 'వరుత్తపడాద వాలిబర్ సంఘం, తిరుట్టుపయలే 2, మిస్టర్ లోకల్' వంటి సినిమాల్లో కీలక పాత్రల్లో కనిపించారు హీరోయిన్ షాలు షాము. తాజాగా సోషల్ మీడియాలో అభిమానులతో చాట్ చేస్తూ తనకు ఎదురైన చేదు అనుభవాన్ని పంచుకున్నారు – ''నేనూ క్యాస్టింగ్ కౌచ్‌ను ఎదుర్కొన్నాను. కానీ దాని గురించి కంప్లయింట్ చేయదలచుకోలేదు. అలాంటి పరిస్థితుల నుంచి నన్ను నేను ఎలా కాపాడుకోవాలో నాకు తెలుసు. ఒకవేళ ఫిర్యాదు చేస్తే మనం ఆరోపించిన వారు తమ తప్పును అంగీకరిస్తారా? చాన్సే లేదు. 'నాతో కాంప్రమైజ్ అయితే నీకు విజయ్ దేవరకొండ సినిమాలో హీరోయిన్‌గా అవకాశం ఇప్పిస్తా' అని ఓ దర్శకుడు ప్రపోజల్ పెట్టాడు'' అని పేర్కొన్నారు షాలు. ఇంతకీ ఆ దర్శకుడు ఎవరు? మీ ఊహలకే వదిలేస్తున్నాం.

చిన్న సినిమాలు హిట్ అవ్వాలి

– రాజేంద్రప్రసాద్

''ఎర్రచీర' సినిమా పోస్టర్ చూస్తుంటే సాయి తేజస్విని లుక్ పవర్‌ఫుల్‌గా ఉందనిపిస్తోంది. ఇలాంటి ఫీలింగ్ కొన్ని సినిమాలకే కలుగుతుంది. చిన్న సినిమాలు మంచి విజయాలు సాధించాలి. అప్పుడే మాలాంటివాళ్లకు అవకాశాలు వస్తాయి'' అని నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. 'మహానటి' ఫేం బేబి సాయి తేజస్విని, కారుణ్య చౌదరి ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం 'ఎర్రచీర'. బేబీ ఢమరి వయసు తక్కువని మిస్సయ్యాను.. ఇప్పుడు ఫీలవుతున్నా. రాజేంద్రప్రసాద్‌గారిని డాడీ అని పిలుస్తా. నా అన్ని సినిమాల్లో ఆయన ఉంటారు. ఇప్పుడు 'సరిలేరు నీకెవ్వరు' లోనూ ముఖ్య పాత్ర పోషిస్తున్నారు'' అన్నారు. ''పోస్టర్ చూసి మా సినిమా హారర్ థ్రిల్లర్ అనుకుంటున్నారు. కానీ, ఇది ఫ్యామిలీ, మదర్ సెంటిమెంట్ ఉన్న కథ. హారర్‌ని టచ్ చేశామంతే. సినిమా బాగా వస్తోంది. విజయంపై ధీమాగా ఉన్నాం'' అని సుమన్‌బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు కమల్ కామరాజు, సంగీత దర్శకుడు ప్రమోద్ పులిగిల్ల, డైలాగ్ రైటర్ గోపి విమలపుత్ర, ఎగ్జిక్యూటివ్ నిర్మాత తోట సతీష్, నటి గీతాసింగ్ పాల్గొన్నారు.

సుమన్‌బాబు, అనిల్ రావిపూడి, సాయి తేజస్విని, రాజేంద్రప్రసాద్, తోట సతీష్, కమల్ కామరాజు

సమర్పణలో శ్రీ సుమన్ వెంకటాద్రి ప్రొడక్షన్స్ పతాకంపై చెరువుపల్లి సుమన్‌బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ని రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్ అనిల్ రావిపూడి విడుదల చేశారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ– ''ఫస్ట్ లుక్‌లో హారర్ కోణం కనిపిస్తోంది. సాయి తేజస్విని చిన్నదైనా చక్కగా నటించింది. 'రాజా ది గ్రేట్' సినిమాలో తనతో ఓ పాత్ర చేయించాలనుకున్నా. కానీ, కుదరలేదు. ఇప్పుడు ఫీలవుతున్నా. రాజేంద్రప్రసాద్‌గారి ఫ్యాన్‌ని. ఆయన్ని ఇలా చూడటం బాగుంది. ఈ సినిమా ఆడితే చిన్న సినిమాలు ఆడతాయి. ఇలాంటి సినిమాలు ఆడితే పెద్ద సినిమాలు ఆడతాయి. ఇలాంటి సినిమాలు ఆడితే ఇండస్ట్రీ బాగుపడుతుంది. ఈ సినిమా ఆడాలి. ఆడుతుంది. ఆడాలి. ఆడుతుంది. ఆడాలి. ఆడుతుంది.

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
శుక్రవారం
7-6-2019

నూలు విధాలు

ఫ్యాషన్

నిన్నామొన్నటి వరకు కాటన్ చీరలు అంటే అమ్మాయిలు వాటిని ఆమడదూరం పెట్టేసేవారు. అవి పెద్దవారి జాబితా అంటూ పెదవి విరిచేవారు. ఇప్పుడు నయా స్టైల్ వచ్చింది. కంచి, ఖాదీ, లినెన్, మల్.. హ్యాండ్లూమ్ కాటన్ చీర ఏదైనా అమ్మాయిలు, అమ్మలు ఇలా కాటన్ కట్టులో కొత్త దనం తీసుకు వస్తున్నారు. ధరించే బ్లౌజ్‌తో అట్రాక్టివ్ లుక్ తీసుకువస్తున్నారు. ఈ ఇండోవెస్టర్న్ లుక్ క్యాజువల్ వేర్‌గానే కాదు, సీజన్‌కి తగ్గట్టు పార్టీ వేర్‌గానూ హంగామా క్రియేట్ చేస్తుంది.

దారాలెన్నింటినో ఒద్దికగా పేర్చితే...
ఆ అల్లిక ఒక నేత చీరగా రూపుకడుతుంది.
స్టైల్స్ ఎన్నింటినో పొందికగా కూర్చితే
ఆ కొత్తదనం చీరంత అందమై కొలువుదీరుతుంది.
నూలు దారాలన్నీ వినూత్నమై
ఇలా నూలు విధాలుగా వెలుగొందుతాయి.

నిర్వహణ:
నిర్మలారెడ్డి

పరి పరిశోధన

సూక్ష్మజీవులను నింపుకుంటే వ్యాధులు దూరం!



మన జీర్ణవ్యవస్థలో ఉండే సూక్ష్మజీవులకు, ఆరోగ్యానికి మధ్య ఉన్న సంబంధాన్ని శాస్త్రవేత్తలు ఇప్పుడిప్పుడే గుర్తిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన బ్రాబ్రహమ్ ఇన్‌స్టిట్యూట్ శాస్త్రవేత్తలు తాజాగా ఓ ప్రయోగం చేపట్టారు. దీని ప్రకారం.. జీర్ణవ్యవస్థకు సంబంధించిన బ్యాక్టీరియాను కృత్రిమ పద్ధతుల ద్వారా చేర్చడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ పునరుజ్జీవం పొందుతుందని.. తద్వారా వ్యాధులను మరింత సమర్థంగా ఎదుర్కోవడం వీలవుతుందని ఈ పరిశోధన చెబుతోంది. తక్కువ వయసున్న ఎలుకల వ్యర్థాల నుంచి సేకరించిన బ్యాక్టీరియాను వయసు మీదపడిన ఎలుకల్లోకి జొప్పించినప్పుడు వాటి రోగ నిరోధక వ్యవస్థ పనితీరులో గణనీయమైన మార్పు కనిపించిందని ఈ పరిశోధనలకు నేతత్వం వహించిన శాస్త్రవేత్త మరిసా స్టెబెగ్ తెలిపారు. పేవుల్లోని బ్యాక్టీరియాకు రోగనిరోధక వ్యవస్థకు మధ్య నిత్యం సమాచార వినిమయం జరుగుతూంటుందని వయసు పెరిగే కొద్దీ రోగ నిరోధక వ్యవస్థ బలహీనపడుతుందని మరిసా తెలిపారు. ఎలుకల్లో బాగా పనిచేసిన ఈ పద్ధతి మనుషుల్లోనూ పనిచేస్తుందా? లేదా? అన్నది ఇంకా నిర్ధారించుకోవాల్సి ఉందని చెప్పారు. అయితే ఇప్పటికే జరిగిన కొన్ని పరిశోధనలు పేవుల్లోని బ్యాక్టీరియాకు, వయసుతోపాటు వచ్చే సమస్యలకు మధ్య సంబంధం ఉన్నట్లు స్పష్టం చేసిన నేపథ్యంలో ఈ తాజా పరిశోధనకు ప్రాముఖ్యత ఏర్పడింది. పరిశోధన వివరాలు నేచర్ కమ్యూనికేషన్స్ తాజా సంచికలో ప్రచురితమయ్యాయి.

2050కల్లా మనిషికి నూకలు చెల్లినట్లే!

ఈ మాట వింటేనే భయం అనిపిస్తుందిగానీ.. శాస్త్రవేత్తల తాజా అంచనా ఇదే. పెట్రోలు, డీజిల్ల వంటి శిలాజ ఇంధనాల విచ్చలవిడి వాడకం, అడవుల నరికివేత ఇప్పుడున్నట్టుగానే కొనసాగితే 2050 కల్లా భూమ్మీద మానవ నాగరకత మొత్తం అంతమైపోవచ్చునని అంటున్నారు శాస్త్రవేత్తలు. వాతావరణ మార్పులను అడ్డుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టకపోతే 2050 కల్లా భూమి సగటు ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీ సెల్సియస్ కంటే ఎక్కువ పెరుగుతుందని ఫలితంగా భూవాతావరణం సరిదిద్దలేని స్థితికి చేరుకుంటుందని శాస్త్రవేత్తలు తాజాగా అంచనాకట్టారు. భూమ్మీద కనీసం 35 శాతం భూభాగంలో.. మొత్తం జనాభాలో 55 శాతం మందిపై విపరీతమైన వేడి వాతావరణం ప్రభావం పడుతుందని.. మనిషి బతికేందుకు వీలుకాని పరిస్థితుల్లో ఏటా 20 రోజుల వరకూ ఉండాల్సి వస్తుందని అంటున్నారు. అమెజాన్ అడవులు మొదలుకొని సముద్రపు పగడపు దిబ్బల వరకూ చాలా జీవజాతుల ఆవాస ప్రాంతాలు నాశనమైపోతాయని వడగాడ్పులు పెచ్చరిల్లడంతోపాటు కార్చిచ్చులు, కరవులు సాధారణమైపోతాయని వివరించారు. ఆసియాలోని జీవనదుల్లో నీటి లభ్యత గణనీయంగా తగ్గిపోవడం వల్ల 200 కోట్ల మంది ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుందని అన్నారు. మెక్సికో, సెంట్రల్ అమెరికాలలో వర్షపాతం సగానికిపైగా తగ్గిపోతుందని ఉష్ణమండల ప్రాంతాల్లో వ్యవసాయం అస్సలు సాధ్యం కాని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ప్రస్తుతం నాలుగైదు ఏళ్లకు ఒక సారి వచ్చే ఎల్ నినో ఏటా వచ్చినా ఆశ్చర్యం లేదని అన్నారు. ఈ సమస్యలన్నింటినీ అధిగమించాలంటే.. తక్షణం ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు ప్రారంభం కావాలని, పెద్ద ఎత్తున నిధులు సమకూర్చుకుని అన్ని భేదాభిప్రాయాలను పక్కనపెట్టి కృషి చేస్తేనే ఇది సాధ్యమని అన్నారు.

హెయిర్ కౌన్సెలింగ్

ఫ్యామిలీ డాక్టర్

హెయిర్-డై వాడుతున్నారా?

నా వయసు 34 ఏళ్లు. నా జుట్టు ఇప్పుడిప్పుడే తెల్లబడుతోంది. అయితే ఇప్పటివరకు నేను జుట్టుకు రంగు వేయలేదు. ఇకపై హెయిర్-డై వాడదామని అనుకుంటున్నాను. దాని విషయంలో నా ఎంపిక ఎలా ఉండాలి? హెయిర్-డైతో ఏమైనా ప్రమాదాలు ఉంటాయా? దయచేసి నాకు హెయిర్-డై వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విపులంగా చెప్పండి.

- ఒక సోదరి, హైదరాబాద్

చాలామంది హెయిర్-డైలను చాలా రకాల ప్రయోజనాల కోసం వాడుతుంటారు. హెయిర్-డై విషయంలో మీ ఎంపిక అన్నది అసలు మీరు హెయిర్ డైని ఎందుకు ఉపయోగిస్తున్నారన్న విషయంపై ఆధారపడి ఉంటుంది. అంటే... కొందరు జుట్టు తెల్లబడ్డందున దాన్ని నల్లగా కనిపించేలా చేసుకోవడం కోసం రంగే సుకుంటారు. అయితే మరికొందరు జుట్టు నల్లగా ఉన్నప్పటికీ దాన్ని ఫ్యాషనబుల్‌గా గ్రూమ్ చేసుకోవడం కోసం రంగు వేసుకుంటుంటారు. ఉదాహరణకు కొందరు జుట్టు చివర్లు ఎర్రగా మార్చుకునేందుకు, మరికొందరు కొన్ని పాయలు ఎట్రాక్టివ్‌గా కనిపించేందుకు రకరకాల షేడ్స్‌లో హెయిర్-డైని వాడుతుంటారు. మీరు ఏ ప్రయోజనం కోసం హెయిర్-డై వాడుతున్నప్పటికీ మీ బడ్జెట్‌లోనే కాస్తంత నాణ్యమైనది ఎంచుకోవడం మంచిది.



డాక్టర్ స్వప్నప్రియ, డర్మటాలజిస్ట్,
కేర్ హాస్పిటల్స్, బంజారాహిల్స్, హైదరాబాద్

హెయిర్ డైతో వచ్చే సాధారణ ప్రమాదాలివే...

● హెయిర్ డైలో ఉండే రసాయనాలలో కొన్ని కెమికల్స్ మీకు, మీ చర్మానికి, మీ జుట్టుకు సరిపడకపోవచ్చు. దాని వల్ల కొందరిలో అలర్జీ రావచ్చు. ఫలితంగా చర్మం ఎర్రబారడం, దురదపెట్టడం, ఎర్రటి దద్దుర్లు (ర్యాష్), డై తగిలిన చోట కొద్దిగా వాపు వంటివి కనిపించవచ్చు. కొన్ని సందర్భాల్లో తలకు రంగు పెట్టినా కళ్లు, పెదవులు లేదా మొత్తం శరీరం మీద వాపు రావడం వంటి దుష్ప్రభావాలూ కనిపించవచ్చు. ఇలా జరిగితే వీలైనంత త్వరగా హాస్పిటల్‌కు వెళ్లి డాక్టర్/డర్మటాలజిస్ట్‌ను సంప్రదించండి ● కొన్ని సందర్భాల్లో హెయిర్‌డైలో ఉండే రసాయనాలు కళ్లను మండించడం, కళ్ల నుంచి నీరుకారేలా చేయడం, గొంతులో ఇబ్బంది కలిగించడం, తుమ్ములు వచ్చేలా చేయడం వంటి ఇబ్బందులు కలగజేస్తాయి. ఇవి కొందరిలో శ్వాస తీసుకోవడంలోనూ తీవ్రమైన అవరోధాలకు దారితీస్తాయి. ఒక్కోసారి ఆస్తమాకూ దారితీయవచ్చు. చాలాసార్లు సురక్షితంగా వాడిన రసాయనాలే, చాలా ఏళ్లు గడిచాక కూడా మీకు ప్రమాదకరంగా, అలర్జిక్‌గా పరిణమించవచ్చు. అందుకే రంగు వేసుకునే ప్రతిసారీ అదే మొదటిసారి అయినట్లుగా జాగ్రత్తగా ఉండాలి ● అయితే మొదటిసారి హెయిర్-డై వాడేవారు అది మనకు సరిపడుతుందా లేదా అన్నది పరీక్షించుకొని, ఒకవేళ నిర్దిష్టంగా ఆ బ్రాండ్ హెయిర్-డైతో మీకు ఏవైనా అలర్జిక్ లక్షణాలు కనిపిస్తుంటే దానికి దూరంగా ఉండటం మేలు.

రంగు వేసుకునే సమయంలో మీ గోళ్లు జాగ్రత్త...

● జుట్టుకు రంగు వేసుకునే సమయంలో మీరు సరైన జాగ్రత్త తీసుకోకపోతే... హెయిర్ డై గోళ్లకు అంటుకునే ప్రమాదం ఉంది. అది ఏ మాత్రం గోరుకు అంటుకున్నా పర్మనెంట్‌గా ఉండిపోతుంది. అయితే ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. గోరు పెరుగుతున్న కొద్దీ, పెరిగిన గోరును మనం కట్ చేసుకున్న కొద్దీ మూడు నెలల్లో గోరు రంగు పూర్తిగా తొలగిపోతుంది. మన గోరూ, జుట్టూ ఈ రెండూ కూడా కెరొటిన్ అనే పదార్థంతో తయారవుతాయి. కాబట్టి జుట్టుకు అంటుకున్న రంగు ఎప్పటికీ ఉన్నట్లే గోరుకూ ఉంటుంది. కింది నుంచి పెరుగుతున్న కొద్దీ ఆ ఫ్రెష్ గోరుగానీ, జుట్టుగానీ తెల్లగా వస్తుంది.

హెయిర్-డై వేసుకునే పద్ధతి ఇలా...

● ఒక గిన్నెలో మీరు వేసుకోబోయే హెయిర్-డైని కలుపుకుని సిద్ధం చేసుకోండి. దాన్ని మీకు అనువైన బ్రష్‌తో హెయిర్ డైలో ముంచుతూ... కొద్ది కొద్ది మోతాదుల్లో తీసుకుంటూ తీసుకుంటూ జుట్టుకు రాయండి. బ్రష్ మీద పెద్దమొత్తంలో తీసుకోకండి. ఎందుకంటే పెద్దమొత్తంలో బ్రష్ మీదకు రంగును తీసుకుంటే అది కంటిలోకి కారే ప్రమాదం ఉంది. హెయిర్ డై లోని రసాయనాలు కంటికి హాని చేస్తాయి. హెయిర్‌డై కళ్లలోకి స్రవిస్తే... కళ్లు మండటం, కళ్లకు ఇన్ఫెక్షన్ రావడం కూడా జరగవచ్చు. ఆ రసాయనాలు ఒక్కోసారి అంధత్వానికీ దారితీసే ప్రమాదం ఉంటుంది. కాబట్టి హెయిర్-డై వేసుకునే సమయంలో కంటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి ● హెయిర్ డైలో ఉండే రసాయనాలు వెంట్రుకలోకి ఇంకిపోతాయి. ఒక రసాయన చర్య జరిపి జుట్టును నల్లబారుస్తాయి. ఆ రసాయనాలు వెంట్రుకను బిరుసెక్కేలా చేస్తాయి. ఫలితంగా చాలాకాలం రంగువేసుకుంటూ ఉన్నవారిలో వెంట్రుక కాస్త రఫ్‌గానూ, తేలిగ్గా విరిగిపోయేలా (బ్రిటిల్‌గా) మారుతుంది. ఇక మహిళల్లో హెయిర్ స్ట్రెయిటెనింగ్ చేసుకుంటూ రంగు వేసుకునేవారిలో ఈ పరిణామం మరింత స్పష్టంగా కనిపిస్తుంటుంది ● కృత్రిమంగా తయారు చేసే ప్రతి హెయిర్ డైలోనూ, కాలీ మెహందీలోనూ పీపీడీ (పారాఫినైలీన్ డై అమైన్- ఇదే రంగును కల్పించే ప్రధాన రసాయనం) వంటి రసాయనాలు ఉంటాయి. బ్లాక్ హెన్నా కూడా అంత సురక్షితం కాదు. వీటిలో ఉండే రసాయనాల వల్లనే రియాక్షన్స్ వస్తాయి. అయితే ఇప్పుడు ఒకింత సురక్షితమైన మెడికేటెడ్ హెయిర్ డైస్ దొరుకుతున్నాయి. మీ డెర్మటాలజిస్ట్‌ను సంప్రదించి వాటిని మీరు సురక్షితంగా వాడుకోవచ్చు ● కొంతమంది హెయిర్ డై ప్యాక్‌మీద అమోనియా ఫ్రీ అనే మాట చూసి అది సురక్షితమని వాడుకుంటుంటారు. కానీ అందులో కూడా పీపీడీ అనే రసాయనం లేనిదే వాడాలి. ఎందుకంటే అమోనియా ఫ్రీ అని ఉన్నప్పటికీ ఈ పీపీడీ కూడా అమోనియా నుంచి వచ్చే రసాయనమే కాబట్టి అమోనియా ఫ్రీ అనే విషయంలోనూ జాగ్రత్తగా ఉండాలి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలివే...

● మీరు తొలిసారిగా తలకు రంగు వేసుకుంటున్నారా? అయితే మొదటిసారి మీరే ఇంటి దగ్గర వేసుకోకండి. ఒకటి రెండుసార్లు మంచి పార్లర్‌లో ప్రొఫెషనల్స్ సహాయంతో రంగు వేసుకోండి. వారెలా వేస్తున్నారో గమనించి, ఆ తర్వాత మీరు ఆ టెక్నిక్స్‌ను అనుసరించండి ● తొలిసారి రంగు వేసుకునే వారు నేరుగా దాన్ని తలకు పట్టించుకోవడానికి బదులు ముందుగా చెవి వెనక ఉండే ఒక పాయకు రంగు వేసి, కాసేపు ఉంచి, దాన్ని కడుక్కోవాలి. ఆ తర్వాత 48 గంటల పాటు పరిశీలించి చూసుకోవాలి. ఆ సమయంలో ఎలాంటి దుష్ప్రభావాలూ (సైడ్ ఎఫెక్ట్స్) కనిపించపోతే... ఇక ఆ రంగును నిరభ్యంతరంగా వాడవచ్చు. ఒకవేళ ఏదైనా సైడ్‌ఎఫెక్ట్ కనిపిస్తే ఆ బ్రాండ్‌ను వదిలేసి, మరో బ్రాండ్ ఎంచుకోండి ● మీకు సురక్షితమని తేలిన బ్రాండ్‌నే ఎప్పుడూ కొనసాగించండి. కొత్త బ్రాండ్ వాడదలచుకున్నప్పుడు మళ్లీ చెవి వెనక ఉన్న వెంట్రుకలలో ఒక పాయకు రంగు వేసి మళ్లీ మరో 48 గంటలు వేచిచూసి, సురక్షితమని తేలాకే బ్రాండ్ మార్చండి ● మీరు రంగు అంటకూడదని అనుకుంటున్న శరీర భాగాల చర్మంపైన ముందుగా పెట్రోలియం జెల్లీని పూయండి ● రంగు అంటకూడదని భావించే మెడ వెనక భాగంపై పాత టవల్‌ను చుట్టండి ● రంగును ఒకే తరహాలో (యూనీఫామ్‌గా) అంటేలా బ్రష్‌ను ఉపయోగించండి. అంతే తప్ప ఒక్కచోట ఎక్కువ, మరోచోట తక్కువ పూయకండి. దీంతో తెరపలు తెరపలుగా రంగు కనిపించే ఆస్కారం ఉంది ● రంగు పూసే సమయంలో చేతులకు గ్లౌవ్స్ తప్పక ధరించండి ● వెంట్రుక పెరుగుతున్న కొద్దీ కుదుళ్ల వద్ద తెల్లగా కనిపించే చోట మాత్రమే రంగు పూయదలచినప్పుడు, మిగతా నల్లగా ఉన్న వెంట్రుకల వరకు కండిషనర్ పూసి, తెల్లని చోట టచప్ చేయండి ● మీరు ఎంపిక చేసుకున్న షేడ్ ఏదో అదే వేసుకోండి. అంతేగానీ... రెండు షేడ్‌ల రంగులు తీసుకొని ఈ రెండింటినీ కలపకండి ● రంగు వేసే సమయంలో దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కళ్ల మీదికి జారనివ్వకండి. ఈ జాగ్రత్తను తప్పక పాటించండి ● రంగు వాసన వల్ల శ్వాస సరిగా తీసుకోలేకపోవడం లేదా ఆయాసం రావడం జరుగుతుంటే వాసన తగలకుండా ముక్కుపై శుభ్రమైన గుడ్డతో కవర్ చేసుకోండి ● హెయిర్‌డై కేవలం తలకు మాత్రమే వాడండి. కనుబొమలకూ, కనురెప్పలకూ ఎట్టిపరిస్థితుల్లోనూ హెయిర్‌డై వాడకూడదు ● మీరు కొన్ని బ్రాండ్‌లోని జాగ్రత్తలను, అందులో ఉపయోగించిన పదార్థాలను ఒకసారి చదవండి. అందులో కోల్‌తార్, లెడ్ ఎసిటేట్, రెసార్సినాల్ వంటి రసాయనాలు ఉన్నట్లు రాసి ఉంటే దాన్ని వాడకండి ● ఒకవేళ మహిళలు గర్భం ధరించి ఉంటే... తాము గర్భవతిగా ఉన్న సమయంలో హెయిర్‌డై ఉపయోగించకపోవడమే మంచిది ● హెయిర్‌డై వల్ల యౌవనంగా కనిపిస్తాం. అలా కనిపించడం మనందరం కోరుకునేదే. అయితే ఆ చర్య వల్ల మనకు హాని జరగకుండా చూసుకోవడం కూడా మన బాధ్యతే.

ఇటీవలే సూపర్ స్టార్ కృష్ణ 76వ పుట్టిన రోజు జరుపుకున్నారు. 365 సినిమాల్లో నటించారు కృష్ణ. 1944లో జన్మించిన ఆయన గుంటూరు జిల్లా తెనాలి దగ్గరలోని బుర్రిపాలెంలో జన్మించారు. కృష్ణను చాలా మంది బుర్రిపాలెం బుల్లోడు అని కూడా అంటారు. 1965లో కృష్ణ హీరోగా నటించిన మొదటి చిత్రం 'తేనె మనసులు' విడుదలైంది. కృష్ణపై స్పెషల్ క్విజ్ ఈ వారం.



19 కృష్ణ డేట్స్ బిజీగా ఉండటంతో ఆయనతో సినిమా తీయాలనుకున్న కె.రాఘవేంద్రరావు అదే సినిమా ద్వారా అప్పట్లో ఓ కొత్త హీరోను తెలుగు తెరకు పరిచయం చేశారు. ఆ హీరో ఎవరో తెలుసా?
ఎ) నాగార్జున బి) చిరంజీవి సి) వెంకటేశ్ డి) బాలకృష్ణ

1 కృష్ణ హీరో కావటానికి మొదటి చాన్స్ ఇచ్చిన దర్శకుడెవరో తెలుసా?
ఎ) కె. విశ్వనాథ్ బి) కె. రాఘవేంద్రరావు
సి) ఆదుర్తి సుబ్బారావు డి) దాసరి నారాయణరావు

3 మహేశ్‌బాబు బాలనటునిగా నటించిన ఐదు సినిమాలకు కృష్ణ దర్శకత్వం వహించి, నటించారు. కానీ ఒక్క సినిమాలో మాత్రం ఆయన నటించలేదు. అది ఏ సినిమా?
ఎ) పోరాటం బి) శంఖారావం
సి) బాలచంద్రుడు డి) ముగ్గురు కొడుకులు

2 కృష్ణ ఏ హీరోతో అయినా చాలా కంఫర్ట్‌గా ఉంటారు. ఆయన అందరి హీరోలతో మల్టీస్టారర్ మూవీల్లో నటించారు. ఆయన మొత్తం ఎన్ని మల్టీ స్టారర్ చిత్రాల్లో నటించారో తెలుసా?
ఎ) 24 బి) 32 సి) 18 డి) 28

4 కృష్ణ నటించిన 100వ చిత్రం 'అల్లూరి సీతారామరాజు'. ఆయన నటించిన 200వ సినిమా ఏంటో చెప్పకోండి చూద్దాం?
ఎ) ఊరికి మొనగాడు
బి) పండంటి కాపురం
సి) సింహాసనం డి) ఈనాడు

5 కృష్ణ దర్శకునిగా మొత్తం 14 సినిమాలు చేశారు. ఆయన దర్శకత్వం వహించిన 7 చిత్రాలకు మాటల రచయితగా పనిచేసిన రచయిత ఎవరో కనుక్కోండి?
ఎ) మహారథి
బి) సముద్రాల
సి) పరుచూరి బ్రదర్స్
డి) చింతపల్లి రమణ

6 'ఇద్దరూ అసాధ్యులే' చిత్రంలో కృష్ణ ఏ హీరోతో స్క్రీన్ షేర్ చేసుకున్నారో తెలుసా?
ఎ) కమల్‌హాసన్
బి) మోహన్‌బాబు
సి) రజనీకాంత్
డి) కాంతారావు

7 తెలుగు హీరోలందరిలో ఎక్కువ సినిమాలు రీమేక్ చేసింది హీరో కృష్ణగారే. ఆయన ఎన్ని రీమేక్ సినిమాల్లో నటించారో తెలుసా?
ఎ) 54 బి) 42
సి) 36 డి) 44

8 యన్టీఆర్-కృష్ణ కాంబినేషన్‌లో చాలా మల్టీస్టారర్ సినిమాలు వచ్చాయి. వారిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మొదటి సినిమా ఏంటో కనుక్కోండి?
ఎ) స్త్రీ జన్మ బి) దేవుడు చేసిన మనుషులు
సి) వయ్యారి భామలు వగలమారి భర్తలు
డి) విచిత్ర కుటుంబం

9 కృష్ణతో ఎంతో మంది హీరోయిన్లు పలు సినిమాల్లో నటించారు. ఆయనతో 45 సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన నటి ఎవరో కనుక్కోండి?
ఎ) విజయశాంతి బి) రాధ సి) జయప్రద డి) జయసుధ

10 కృష్ణ దర్శకత్వంలో వచ్చిన మొదటి సినిమా ఏంటో తెలుసా?
ఎ) సింహాసనం బి) అన్నాతమ్ముళ్లు
సి) నాగాస్త్రం డి) ఇంద్ర భవనం

11 కృష్ణ కెరీర్‌లో మొదటిసారి కోటి రూపాయలు బిజినెస్ చేసిన చిత్రం పేరేంటి?
ఎ) దేవదాసు బి) అల్లూరి సీతారామరాజు
సి) గూఢచారి 116 డి) మహా సంగ్రామం

12 కృష్ణ హీరోగా మహేశ్‌బాబు బాలనటునిగా నటించిన చిత్రం 'పోరాటం'. ఆ చిత్రాన్ని సురేశ్ ప్రొడక్షన్స్ పతాకంపై డి. రామానాయుడు నిర్మించారు. ఆ చిత్రదర్శకుడెవరో తెలుసా?
ఎ) కోడి రామకృష్ణ బి) కె.యస్.ఆర్. దాస్
సి) రామచంద్రరావు డి) కె. బాపయ్య

13 కృష్ణ హీరోగా నటించిన 'కృష్ణావతారం' చిత్రంలో కృష్ణ చెల్లెలిగా నటించిన నటి ఎవరో తెలుసా?
ఎ) అంజలీ దేవి బి) శారద
సి) విజయ నిర్మల డి) సావిత్రి

14 కృష్ణ టెక్నికల్‌గా చాలా ముందుండేవారు. మొదటిసారి తెలుగులో ఈస్ట్‌మన్ కలర్ మూవీ, 70యం.యం మూవీ, సినిమా స్కోప్ మూవీ, డిటియస్ సౌండ్ ఫిల్మ్‌లో నటించారు. ఆయన ఏ సినిమా ద్వారా సినిమా స్కోప్‌ను పరిచయం చేశారో తెలుసా?
ఎ) ఈనాడు బి) సింహాసనం
సి) అల్లూరి సీతారామరాజు డి) తెలుగు వీర లేవరా

15 కృష్ణ ఇప్పటివరకు నటించిన సినిమాల్లోని చివరి సినిమా పేరేంటి?
ఎ) శ్రీశ్రీ బి) సుకుమారుడు
సి) మల్లన్న డి) బలాదూర్

16 విజయనిర్మలతో కలిసి కృష్ణ 48 సినిమాల్లో నటించారు. వారిద్దరూ కలిసి నటించిన మొదటి సినిమా ఏది?
ఎ) బొమ్మలు చెప్పిన కథ బి) మీనా
సి) మోసగాళ్లకు మోసగాడు డి) సాక్షి

17 కృష్ణకు కూతురుగా నటించారు శ్రీదేవి. ఈ విషయం చాలా తక్కువ మందికి తెలుసు. ఆయనతో శ్రీదేవి హీరోయిన్‌గా ఎన్ని సినిమాల్లో నటించారో తెలుసా?
ఎ) 25 బి) 28 సి) 31 డి) 35

18 ఆయనో పెద్ద హీరో. కృష్ణతో ఏ సినిమా లోనూ నటించలేదు. కానీ, ఆయన కృష్ణ నటించిన 'మాస్టర్ కిలాడీ' చిత్రానికి డాన్స్ అసిస్టెంట్‌గా చేశారు. డాన్స్ అసిస్టెంట్‌గా చేసిన ఆ నటుడెవరో కనుక్కోండి?
ఎ) కమల్‌హాసన్ బి) రజనీకాంత్
సి) హరినాథ్ డి) రామ్మోహన్

20 కృష్ణ 25 సినిమాల్లో ద్విపాత్రాభినయం చేశారు. ఆయన ఎన్ని సినిమాల్లో త్రిపాత్రాభినయం చేశారో తెలుసా?
ఎ) 3 బి) 5 సి) 4 డి) 7

నిర్వహణ: శివ మల్లాల

మీరు 6 సమాధానాల కంటే తక్కువ చెబితే... మీకు సినిమా అంటే ఇష్టం
10 సమాధానాల వరకూ చెప్పగలిగితే... మీకు సినిమా అంటే ఇంట్రెస్ట్
15 సమాధానాల వరకూ చెప్పగలిగితే... మీకు సినిమా అంటే పిచ్చి
20 సమాధానాలూ చెప్పగలిగితే... ఇంకోసారి ఈ క్విజ్ చదవకండి!

సమాధానాలు
1) 2) 3) 4) 5) 6) 7) 8) 9) 10) 11) 12) 13) 14) 15) 16) 17) 18) 19) 20)

ఐకమత్యం ముఖ్యం

శ్రుతీహాసన్

''నాకు తెలిసినంత వరకూ చాలామంది ఆడవాళ్లు ఎదుర్కొంటున్న సమస్యలకు కారణం ఒక స్త్రీ మరో స్త్రీతో కలసి ఐకమత్యంగా ఉండకపోవడమే అనిపిస్తోంది. దీన్ని అధిగమించడానికి నా టీమ్‌లో అందరూ కలిసుండే వాతావరణాన్ని సృష్టిస్తున్నాం'' అని శ్రుతీహాసన్ అన్నారు. ఇటీవల ఓ సందర్భంలో ఫెమినిజమ్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ గురించి శ్రుతీహాసన్ మాట్లాడుతూ – ''నా చిన్నప్పటి నుంచే మా అమ్మానాన్న నన్ను స్వాతంత్ర్యంగా, స్ట్రాంగ్ ఉమెన్‌గా పెంచారు. నన్ను పెంచింది ఓ స్ట్రాంగ్ మ్యాన్ (తండ్రి కమల్‌హాసన్). అందుకే నేను మగాళ్లను ద్వేషించే కేటగిరీలో లేను. నాతో పాటు మా ఇంట్లో మరో ఇద్దరు శక్తిమంతమైన మహిళలు ఉన్నారు (తల్లి సారిక, చెల్లెలు అక్షరని ఉద్దేశించి). ప్రస్తుత కాలంలో స్త్రీవాదం అనేది వివిధ రూపాల్లో రూపాంతరం చెందింది. లండన్‌లో నా మ్యూజిక్ బ్యాండ్‌లో టీమ్‌లో అందరూ ఉమెనే ఉన్నారు. ఉమెన్ అని వాళ్లకు జాబ్ ఇవ్వలేదు. వాళ్ల ప్రతిభను చూసే ఇచ్చాను. ఒకరిని ఒకరు సపోర్ట్ చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం'' అని శ్రుతీహాసన్.

కాకినాడలో ఉప్పెన!

వైష్ణో తేజ్

హోర్డింగ్ చదివి కంగారు పడకండి. ఇక్కడ మేం చెబుతున్నది వెండితెర 'ఉప్పెన' గురించి. నటుడు చిరంజీవి మేనల్లుడు, హీరో సాయిధరమ్ తేజ్ తమ్ముడు వైష్ణవ్ తేజ్ హీరోగా రూపొందుతున్న సినిమా 'ఉప్పెన'. ఈ చిత్రంలో కృతీ శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. దర్శకుడు సుకుమార్ వద్ద అసిస్టెంట్‌గా వర్క్ చేసిన బుచ్చిబాబు సన ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ కాకినాడలో జరుగుతోంది. ఇటీవల మొదలైన ఈ షెడ్యూల్ మరో 30 రోజులు అక్కడే కొనసాగుతుంది. ఆ నెక్స్ట్ గ్యాంగ్‌టాక్, సిక్కిం ప్రాంతాల్లో 20 రోజుల పాటు ఈ సినిమా చిత్రీకరణ జరుగుతుంది. అక్కడి నుంచి తిరిగొచ్చిన తర్వాత హైదరాబాద్‌లో షూటింగ్ స్టార్ట్ చేస్తారు.
ఇక్కడ ఓ 20 రోజులు షూటింగ్ చేయనున్నారు. దాంతో ఈ సినిమా షూటింగ్ ఆల్మోస్ట్ కంప్లీట్ అవుతుందని తెలిసింది. శ్యామ్ దత్ సైనుద్దీన్ కెమెరామేన్‌గా ఉన్న ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

దొరసాని గుర్తుండిపోయే ప్రేమకథ

- డి. సురేష్‌బాబు


'మధుర' శ్రీధర్, మహేంద్ర, సురేష్‌బాబు

టాలీవుడ్ సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన చిత్రం 'దొరసాని'. ఇంకో విశేషం రాజశేఖర్–జీవితా దంపతుల కుమార్తె శివాత్మిక ఇందులో కథానాయికగా నటించడం. కె.వి.ఆర్. మహేంద్ర దర్శకత్వంలో డి. సురేష్‌బాబు సమర్పణలో మధుర శ్రీధర్‌రెడ్డి, యశ్ రంగినేని ఈ చిత్రాన్ని నిర్మించారు. ధీరజ్ మొగిలినేని ఈ సినిమాకు సహ–నిర్మాత. ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేసిన డి. సురేష్‌బాబు మాట్లాడుతూ– ''టీజర్‌లో విజువల్స్ చాలా ఇంప్రెసివ్‌గా ఉన్నాయి. ఈ సినిమా కథ రెడీ అవుతున్నప్పటి నుంచి నాకు తెలుసు. ఒక అందమైన ప్రేమ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి టీమ్ అందరూ బాగా శ్రమించారు. హీరో హీరోయిన్ల పాత్రలు హృదయానికి హత్తుకునేలా ఉంటాయి. దొరసాని గుర్తుండిపోయే కథ అవుతుందని నా నమ్మకం'' అన్నారు. ''నాలుగేళ్ల క్రితం మొదలైన 'దొరసాని'తో నా జర్నీ ఇంతవరకు రావడానికి కారణం సురేష్‌బాబు, 'మధుర' శ్రీధర్‌గార్లు. పదికాలాలు గుర్తుండిపోయే ప్రేమకథగా దొరసాని నిలిచిపోతుంది'' అన్నారు మహేంద్ర. ప్రముఖ దర్శకులు, మార్గదర్శకులు డి. రామానాయుడు జయంతి రోజున దొరసాని టీజర్ విడుదల కావడం సంతోషంగా ఉంది. మహేంద్ర క్లారిటీ ఉన్న దర్శకుడు'' అన్నారు 'మధుర' శ్రీధర్.